



ESTD: 1999

www.voodayam.com

# వుదయం

ఖమ్మం | 18-07-2026 శనివారం | సంపుటి : 13 | సంచిక : 360 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 1.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously published from Khammam, Hyderabad, Adilabad, Karimnagar, Guntur & Warangal

Follow us on







## ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న

# ప్రజా ప్రభుత్వం

### నగదు రహిత వైద్యంతో ఉద్యోగులకు భరోసా

### 9.5 లక్షల మంది ఉద్యోగులకు నూతన హెల్త్ స్కీమ్

**హైదరాబాద్, జూలై 17 (వుదయం) :**

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నగదు రహిత చికిత్స (క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్) కల సాకారమైందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకం (EHS) పోర్టల్‌ను వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మరియు వివిధ ఉద్యోగ సంఘాల నేతలతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఘనంగా ప్రారంభించారు.

ఉద్యోగుల ఆరోగ్యంపై ఇచ్చిన హామీ నెరవేర్చాం:

"రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రభుత్వ ఉద్యోగులు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నారు. వారందరినీ ప్రభుత్వం తన బిడ్డలుగా భావిస్తోంది. గతంలో ఉద్యోగులు వైద్య ఖర్చులు భరించలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు మా ప్రభుత్వం నిరంతరం సమన్వయంతో పనిచేసింది. ఇచ్చిన మాట ప్రకారం, నగదు రహిత వైద్య సేవల కోసం నూతన ఈహెచ్ఎస్‌ను తీసుకువచ్చి.. సుమారు 9.5 లక్షల మంది ఉద్యోగుల ఆరోగ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాం."

పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నిర్లక్ష్యం:

"ఉద్యోగులు ఎన్నో ఏళ్లుగా క్యాష్‌లెస్ వైద్యం కావాలని కోరుతున్నా.. పదేళ్లపాటు అధికారంలో ఉన్న గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారి డిమాండ్‌ను పూర్తిగా పట్టించుకోలేదు. అంతేకాకుండా, ఉద్యోగులకు సంబంధించిన ఎన్నో వైద్య బిల్లులను కూడా పెండింగ్‌లో పెట్టి వేధించింది. అయితే, మా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏకంగా రూ.2 వేల కోట్ల విలువైన ఉద్యోగుల పెండింగ్ బిల్లులను క్లియర్ చేసి వారికి అండగా నిలిచింది."

విద్య, వైద్యానికి అత్యున్నత ప్రాధాన్యత:

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా, వైద్య రంగాలకు బడ్జెట్‌లో సింహభాగం కేటాయిస్తోందని భట్టి గుర్తుచేశారు. ఇందులో భాగంగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు




పెంచామని, తద్వారా రాష్ట్రంలోని 1.06 కోట్ల మంది పేద ప్రజలకు ఉచితంగా కార్పొరేట్ వైద్య సేవలు అందుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. నూతన పోర్టల్ అందుబాటులోకి రావడంతో ఇకపై ఉద్యోగులు వైద్యం కోసం ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ధీమా వ్యక్తంచేశారు.

## అమెరికా స్థావరంపై ఇరాన్ క్షిపణి దాడి

# ముదురుతున్న రణరంగం



**టెహ్రాన్ :**

పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు మరింతగా కమ్ముకున్నాయి. వ్యూహాత్మక హర్మూజ్ జలసంధిపై నియంత్రణ సాధించేందుకు అమెరికా జరుపుతున్న దాడులను తాము సమర్థంగా తిప్పికొడుతున్నట్లు ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. తమ దేశ భూభాగంపై అమెరికా దళాలు చేస్తున్న దాడులకు ప్రతీకారంగా.. జోర్డాన్‌లోని యూఎస్ సైనిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని క్షిపణులతో విరుచుకుపడినట్లు వెల్లడించింది. ఈ దాడుల్లో అమెరికాకు చెందిన అనేక యుద్ధవిమానాలు, రీఫ్యూయెలింగ్ విమానాలను పూర్తిగా ధ్వంసం చేసినట్లు ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) క్లెయిమ్ చేసింది. మరికొన్ని ఫైటర్ జెట్లను కూడా తీవ్రంగా దెబ్బతీసినట్లు పేర్కొంది. అయితే, అంతకుముందు తాము మూడు ఇరాన్ క్షిపణులను విజయవంతంగా నేలకూల్చామని జోర్డాన్ మిలిటరీ ప్రకటించిన గంటల వ్యవధిలోనే ఇరాన్ ఈ భారీ దాడులకు తెగబడటం అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది.

మరోవైపు, ఇరాన్‌షహర్‌లో తమ సైనికులను హతమార్చినందుకు ప్రతిచర్యగా సిరియాలోని అమెరికా స్పెషల్ ఆపరేషన్స్ కమాండ్ సెంటర్‌పైనా దాడులు నిర్వహించినట్లు ఇరాన్ ప్రకటించింది. అయితే, ఈ స్థావరం నుంచి తమ దళాలు పూర్తిగా వైదొలిగినట్లు గత ఫిబ్రవరిలోనే అమెరికా మిలిటరీ ప్రకటించిన నేపథ్యంలో.. ఇరాన్ చేసిన ఈ దాడిపై ప్రస్తుతం సందిగ్ధత నెలకొంది. ఇదిలా ఉండగా, అమెరికా దళాలు సైతం ఇరాన్‌పై దాడులను మరింత ఉధృతం చేశాయి. ఇరాన్‌లోని అహ్వాజ్, క్వెషం, బుషెహర్, దస్తీ, బోట్సన్, సిరిక్, బందర్ అబ్బాస్ తదితర నగరాల్లోని కీలక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా బాంబుల వర్షం కురిపిస్తోంది.ఈ వైమానిక దాడుల కారణంగా బందర్‌ఇ ఖమీర్ ప్రాంతంలో మూడు ప్రధాన వంతెనలు పూర్తిగా కూలిపోయాయి. హర్మూజ్ ప్రావిన్స్‌లో రోడ్డు, రైల్వే నెట్‌వర్క్‌ను అమెరికా సైన్యం పూర్తిగా టార్గెట్ చేసింది. ఇరాన్‌షహర్‌లోని విమానాశ్రయంపై జరిగిన దాడితో ఆ నగరంలో విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అలాగే, కిష్ ద్వీపంలో జరిగిన దాడుల వల్ల అక్కడ కూడా కరెంట్ సరఫరా నిలిచిపోయింది. కాగా, చాబహార్‌లోని మారిటైమ్ కంట్రోల్ టవర్‌పై అమెరికా ఏకంగా మూడోసారి దాడికి పాల్పడటం గమనార్హం.

# గల్ఫ్ సంక్షోభాన్ని సమర్థంగా ఎదుర్కొంటున్నాం

### గల్ఫ్‌లో ఉద్రిక్తతలు ఉన్నా భారత్ దూకుడు

**జింద్ :**



పశ్చిమాసియాలో ముదురుతున్న ఉద్రిక్తతలు, అంతర్జాతీయ మార్కెట్‌లో భగ్గుమంటున్న చమురు ధరల నేపథ్యంలో గల్ఫ్ సంక్షోభాన్ని భారత్ అత్యంత సమర్థవంతంగా ఎదుర్కొంటోందని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. హరియాణాలోని జింద్ స్టే ష దేశంలోనే ట్ట మొ టి సా రి 'హైడ్రోజన్ ఇం నడిచే సరికొత్త రైలును ప్రారంభించిన అనంతరం ఆయన దేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు.

గత పాలకుల నిర్లక్ష్యంపై విమర్శలు.. మారిన శకం

**2014కు ముందే ఈ సంక్షోభం వస్తే రైల్వే కుప్పకూలేది:**

"ప్రస్తుతం పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, ముడిచమురు సంక్షోభం వంటి పరిస్థితులు గనుక 2014 కంటే ముందు దేశంలో వచ్చి ఉంటే.. మన రైల్వే వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయేది. ఎందుకంటే అప్పట్లో చాలా వరకు రైళ్లు కేవలం డీజిల్ ఇంధనంపైనే ఆధారపడి నడిచేవి." అని ప్రధాని పేర్కొన్నారు.

**21వ శతాబ్దపు రైల్వే.. హైడ్రోజన్ శక్తి:**

రైల్వే పరిణామ క్రమాన్ని వివరిస్తూ.. "19వ శతాబ్దంలో రైళ్లు ఆవిరి యంత్రాల ఆధారంగా నడిస్తే, 20వ శతాబ్దంలో డీజిల్, విద్యుత్ శక్తి ఇంధనంగా మారాయి. కానీ, నేటి 21వ శతాబ్దపు ఆధునిక రైల్వే 'హైడ్రోజన్' ఇంధన శక్తితో నడుస్తోంది. నేడు మనం ప్రారంభించుకున్న ఈ చారిత్రాత్మక రైలును పూర్తి స్వదేశీ సాంకేతికతతో, దేశీయంగానే అద్భుతంగా తీర్చిదిద్దడం మన గర్వకారణం" అని మోదీ వెల్లడించారు.

**అంతర్జాతీయ చమురు సంక్షోభం - భారత్‌కు మేలు**

ప్రస్తుతం అమెరికాఇరాన్ దేశాల మధ్య నడుస్తున్న ఘర్షణల వల్ల హర్మూజ్ జలసంధిలో చమురు నౌకల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో, ఎక్కువగా దిగుమతుల పైనే ఆధారపడే భారత్‌పై ఆ ప్రభావం పడకుండా ఉండేందుకు ఈ హైడ్రోజన్ రైలు సాంకేతికత దేశానికి వ్యూహాత్మకంగా ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది.

భారత్‌లో ఒలింపిక్స్ నిర్వహణే లక్ష్యం

ఇదే వేదికగా క్రీడారంగంపై కూడా ప్రధాని మోదీ కీలక ప్రకటన చేశారు. భారతదేశంలో ప్రతిష్టాత్మక ఒలింపిక్ క్రీడలను నిర్వహించేందుకు తమ ప్రభుత్వం సర్వసన్నద్ధమవుతోందని ఆకాంక్ష వ్యక్తంచేశారు.

**2030లో కామన్‌వెల్త్.. 2036లో ఒలింపిక్స్:**

రాబోయే 2030వ సంవత్సరంలో కామన్‌వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు దేశం సిద్ధమవుతోందని, ఆ తర్వాత 2036లో భారత్‌లోనే ఒలింపిక్స్ క్రీడలను నిర్వహించాలనే గట్టి పట్టుదలతో ప్రభుత్వం ఉందని మోదీ స్పష్టం చేశారు. ఈ మెగా ఈవెంట్ల కోసం దేశంలోని క్రీడాకారులందరికీ అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు, శిక్షణ కల్పిస్తామని ప్రధాని హామీ ఇచ్చారు.

## బీఆర్ఎస్ 'యువ సంగ్రామ సదస్సు'కు

# హైకోర్టు గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్, జూలై 17 (వుదయం) :**

భారత రాష్ట్ర సమితి ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన 'యువ సంగ్రామ సదస్సు'కు తెలంగాణ ఉన్నత న్యాయస్థానం ఎట్టకేలకు అనుమతి మంజూరు చేసింది. అయితే, ఈ సదస్సును పూర్తిగా శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలంటూ న్యాయస్థానం కొన్ని కీలక షరతులను విధించింది. సదస్సు పేరుతో రహదారుల దిగ్బంధం చేయడం గానీ, ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం గానీ చేయవద్దని బీఆర్ఎస్ శ్రేణులను గట్టిగా ఆదేశించింది. హైదరాబాద్ పరిధిలోని సరూర్‌నగర్ మైదానంలో శనివారం (రేపు) భారీ ఎత్తున 'యువ సంగ్రామ సదస్సు' నిర్వహించేందుకు బీఆర్ఎస్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకుంది. అయితే, చివరి నిమిషంలో శాంతిభద్రతల కారణాలను చూపుతూ పోలీసులు ఈ సదస్సుకు అనుమతి నిరాకరించారు. దీంతో షాక్‌కు గురైన బీఆర్ఎస్ నాయకత్వం.. తక్షణ విచారణ కోరుతూ హైకోర్టులో అత్యవసరంగా లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసింది.ఈ పిటిషన్‌పై హైకోర్టు ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా హోంశాఖ తరఫున ప్రభుత్వ న్యాయవాది మహేశ్ రాజే వాదనలు వినిపిస్తూ.. సదస్సు నిర్వహిస్తే నగరంలో శాంతి భద్రతల సమస్య తలెత్తే ప్రమాదం ఉందంటూ ఇంటెలిజెన్స్ వర్గాల నుంచి నివేదిక

## 34 లక్షల దరఖాస్తులు పెండింగ్!



**న్యూఢిల్లీ, జూలై 17 (ఎంఎస్) :**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియకు సంబంధించి దేశ సర్వోన్నత న్యాయస్థానం గురువారం అత్యంత కీలక వ్యాఖ్యలు చేసింది. ఓటరు జాబితాలో ఒక వ్యక్తి పేరు తొలగించినంత మాత్రాన.. వారు తమ దేశ పౌరసత్వాన్ని కోల్పోయినట్లు భావించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అంతేకాకుండా, ఓటరు జాబితా నుంచి తొలగించబడిన వ్యక్తులకు ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలను నిరాకరించవచ్చా? లేదా? అనే చట్టపరమైన అంశాన్ని తాము లోతుగా పరిశీలిస్తామని ధర్మాసనం వెల్లడించింది. పశ్చిమ బెంగాల్‌లో సాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియపై వచ్చిన అభ్యంతరాల నేపథ్యంలో దాఖలైన ఓ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు.. కేంద్ర ఎన్నికల సంఘంతో పాటు, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. రాష్ట్రంలో ఓటరు జాబితాకు సంబంధించి దాదాపు 34 లక్షల మంది భక్తుల/బాధితుల అప్పీళ్లు ఇప్పటికీ ట్రైబ్యునళ్ల ముందు పెండింగు దశలోనే మూలపడి ఉన్నాయని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు. ఇంతవరకు కేవలం 38 వేల అప్పీళ్లను మాత్రమే అధికారులు పరిష్కరించారని, మిగిలిన లక్షలాది మంది సంక్షేమ పథకాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ధర్మాసనానికి వివరించడంతో సుప్రీంకోర్టు ఈ కేసును సీరియస్‌గా తీసుకుంది.






# రాజనెల్లి గ్రామంలో బీఆర్ఎస్ ప్రత్యేక (SIR)

- ఓటరు జాబితా అవగాహన సదస్సు
- 'నూతన గ్రామ కార్యదర్శికి సన్మానం'

**కోహీర్, జూలై 17 (వుదయం ప్రతినిధి):**

కోహీర్ మండలం రాజనెల్లి గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కాపాడుకో వాలని బీఆర్ఎస్ నేత మ్యాతరి ఆనంద్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వ ర్యంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) అవగాహన కార్యక్రమం. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మ్యాతరి ఆనంద్ నేతృత్వంలో ఈ ప్ర త్యేక అవగాహన సదస్సును ఏర్పాటు జరిగింది ఈ సందర్భంగా నాయకులు ప్రజలకు ఓటు హక్కు ప్రాధాన్యతను, నమోదు ప్రక్రియను వివరిస్తూ, ప్రతి ఒక్కరూ ఫారం పూర్తి చేసి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని పిలుపుని చ్చారు. ఇందులో భాగంగా మ్యాతరి ఆనంద్ స్వయంగా తన కుటుంబ సభ్యుల స్వీయ ధృవీకరణ పత్రాలను పూర్తి చేసి, అక్కడికక్కడే బీఎల్ఓ (BLO)కు అందజేశారు. అనంతరం, ఇటీవల బదిలీపై రాజ నెల్లి గ్రామ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ఆనంద్‌ను గ్రామస్తులు, నాయకులు శాలువా కప్పి, పూలమా లలతో ఘనంగా సన్మానించి అభినం దనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమృతప్ప పాటిల్, ఉప సర్పంచ్ భాగ్యమ్మ, స్థానిక బీఆర్ఎ స్ పార్టీ ప్రెసిడెంట్, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రైతు చేనుకు, ఉపాధి హామీ అనుసంధానం చేయాలి

**నారాయణఖేడ్, జూలై 17(వుదయం):** భారతదేశ గ్రామీణ ప్రాంతానికి రైతు వెన్నెముక్క అయితే, కూలీ రైతు శ్రమకు జీవం. ఇద్దరు బలంగా ఉంటేనే గ్రామం బలంగా ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర లో ఎక్కువ మంది చిన్న రైతులు వారికి వ్యవసాయం లాభం ఇవ్వాలంటే కేవలం ఎరువులు, విత్తనాలు సరిపోవు. అత్యంత ముఖ్యం కూలీలు కూడా కావాలి రైతుకు పెరుగుతున్న కులికర్చు తో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.నారాయణఖేడ్ ప్రాంతం లో ఈకాలంలో పత్తి పంట సాగు చేస్తున్న సంగతి తెలిసిందే, పత్తి సాగు నుండి మొదలు కొని పత్తి పంట తీసేవరకు కావలసింది కూలీలే, ఇక్కడ కూలీల కొరతతో పాటు కూలి కి ఇచ్చే అధిక వ్యయంరైతుకు భారంగా మారింది. ఇది కేవలం రైతు సమస్య మాత్రమే కాదు, భావిస్తూ లో ఆహార భద్రతకు సంబంధించిన అంశం కూడా. నిటిసంరక్షణ, సేంద్రియ ఎరువుల తయారీ, పశువుల గ్రాసం, భూమి సమతలీకరణ, వంటి పనులకు ఉపాధి హామీ నీ అనుసంధానం చేస్తే రైతుకు కూలీల కొరత సమస్య తగ్గుతుంది. రైతు వైవిధ్య పంటల వైపు తిరిగి అడుగులు వే యడానికి ఇదో మార్గం. కూలీలకు కూడా తమ గ్రామంలోనే స్థిర మైన ఉపాధి లభి స్తుంది. పట్టణాలకు ఇతర రాష్ట్ర లకు వలసలు వెళ్లడం తగ్గించవచ్చు. వెనక



బడిన వర్గాల ప్రజలకు మరింత జీవన భద్రత లభిస్తుంది.ఇందిరమ్మ ఇళ్ల, ఎన్ ఆర్ జి ఎస్ కింద చేసే పని సీసీ రోడ్లు, మహిళా సమైక్య భవనాలు, అంగన్వా డి భవనాలు, స్మశాన వాటికలు, డంప్ యాడుళ్ళు నిర్మాణం లో కొంతమేరకు ఉపాధి హామీ పథకం వర్తింపజేశారు. లేబర్ సిమెంట్ అంటూ సుమారు 90 రోజుల పని దినాలు కల్పించారు. అదే మాదిరిలో రైతు పొలానికి ఉపాధి హామీ కూలీలకు అనుసంధానం చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.



# రవీంద్ర ప్రైవేట్ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

- మండల వైద్యాధికారి రాములు దయాల్

**అయిజ, జూలై 17 (వుదయం ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం లో అయిజ మండలం సింధనూర్ గ్రామంలోని రవీంద్ర ప్రైవేట్ పాఠశాలను ఎంఈఓ రాములు దయాల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్ట ర్లు, ఉపాధ్యాయుల విద్యార్హత ధ్రువప త్రాలను పరిశీలించారు. అలాగే తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, పరిశుభ్రతను తనిఖీ చేసి వి ద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యా ప్రమాణాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ అధికారి ఉదయ్, సీఆర్పీ సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే లక్ష్యంగా నక్క శ్రీనివాస్ రెడ్డి రాజకీయ ప్రస్థానం

**కోహెడ, జూలై 17 (వుదయం ప్రతినిధి ):**

రైతు కుటుంబంలో జన్మించి, కార్పొరేట్ రంగంలో విశేష అనుభవం సంపాదించి, న్యాయవాద వృత్తిలో ప్రజలకు అండగా నిలిచిన నక్క శ్రీనివాస్ రెడ్డి తాజాగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. ఉద్యమ స్ఫూర్తి, సామాజిక చైతన్యం, వృత్తి నైపుణ్యాన్ని సమన్వయం చేసుకుంటూ ప్రజా సేవే ధ్యేయంగా తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. పోరాటాల వారసత్వం నుంచి ప్రజా నా యకత్వం వరకుఉమ్మడి కరీంనగర్ జిల్లా సోమారం పల్లి గ్రామానికి చెందిన నక్క శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి పోరాటాల చరిత్ర ఉంది. ఆయన తాతగారు పటేల్-పట్వారీ వ్యవస్థలో జరిగిన అన్యాయాల ను ధైర్యంగా ప్రశ్నించి, న్యాయపోరాటం ద్వారా అణగారిన వర్గాలకు అండగా నిలిచిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. రజా కార్ల కాలంలోనూ అన్యాయాలకు ఎదురొ డ్డి నిలిచిన ఆ కుటుంబ వారసత్వం శ్రీని వాస్ రెడ్డి వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేసింది.



విద్యార్థి దశ నుంచే సామాజిక చైతన్యం విద్యార్థి దశలో కరీంనగర్ వివేకానంద కళాశాలలో చదువుతున్న సమయంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కార్యకర్తగా పనిచేసి విద్యార్థి సమస్యలపై ఉద్యమించారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బీ అభ్యసిస్తూ తెలంగాణ రాష్ట్ర ఉద్య మంలో చురుకైన పాత్ర పోషించారు. ప్రజా గాయకుడు గద్దర్, బీసీ ఉద్యమ నాయకుడు ఆర్. కృష్ణయ్య సాన్నిహి త్యం ఆయనలో సామాజిక బాధ్యతను మరింత బలపరిచింది. నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా యువత సమ స్యల పరిష్కారానికి పలు ఉద్యమాలకు నాయకత్వం వహించారు.కార్పొరేట్ నుంచి న్యాయవాద వృత్తి వరకుజేఎన్‌టీ యూలో ఎంబీఏ పూర్తి చేసిన శ్రీనివాస్ రెడ్డి, జెన్‌ప్యాక్ట్, బ్రాడ్రిడ్జ్, కాగ్నిజెంట్ వంటి ప్రముఖ అంతర్జాతీయ సంస్థల్లో దశాబ్దకాలం పాటు కీలక బాధ్యతలు ని ర్వహించారు. అనంతరం న్యాయవాద వృత్తిని ఎంచుకుని, ప్రముఖ న్యాయవా దులు రాజు నునావత్, మధుసూదన్ రావు వద్ద శిక్షణ పొందారు. స్వంత లా ఫర్మ్‌ను స్థాపించి, బాధితులకు న్యాయం అందించేందుకు కృషి చేస్తు న్నారు.

**బీజేపీలో చేరిక**

ప్రజా సేవను మరింత విస్తృత స్థాయిలో కొనసాగించాలనే లక్ష్యంతో నక్క శ్రీ నివాస్ రెడ్డి ఇటీవల భారతీయ జనతా పార్టీలో చేరారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు సమక్షంలో, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆశీస్సులతో పార్టీ కండువా కప్పుకున్నారు. తన ఉద్యమ అనుభవం, ప్రజా సమస్యలపై అవగా హన బీజేపీ ద్వారా ప్రజలకు మరింత ఉపయోగపడుతుందని ఆయన అభి ప్రాయపడుతున్నారు.

**ఎస్ఎల్ఎన్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు**

ప్రస్తుతం కోహెడ కేంద్రంగా ఎస్ఎ ల్ఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా రు. విద్య, ఆరోగ్యం, సామాజిక సేవ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ సమాజానికి సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యమని నక్క శ్రీనివాస్ రెడ్డి పేర్కొంటున్నారు.ప్రజా ఉద్యమా లు, కార్పొరేట్ అనుభవం, న్యాయ వాద వృత్తి, సామాజిక సేవ—ఈ నాలుగు అంశాలను సమన్వయం చేసుకుంటూ నక్క శ్రీనివాస్ రెడ్డి రాజ కీయాల్లో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారని ఆయన అనుచరులు అభిప్రాయపడుతున్నారు.



# దుబ్బాకలో 'డ్రై డే–ఫ్రైడే' కార్యక్రమం

- డెంగ్యూ, మలేరియా నివారణపై అవగాహన

**వుదయం, దుబ్బాక :**

దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో శుక్రవారం 'డ్రై డే-ఫ్రైడే' కార్యక్రమాన్ని నిర్వహించారు. సీజనల్ వ్యాధుల నివారణే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజలకు పరిశు భ్రత, దోమల నియంత్రణ, వర్షపు నీటి సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉం చుకోవాలని, కుండీలు, పూల తొట్లు, పాత టైర్లు తదితర నీరు నిల్వ ఉండే ప్రదేశాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. నీరు నిల్వ ఉండడం వల్ల దోమల లార్వా పెరిగి మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని తెలిపారు. దోమల నివారణ కోసం యాంటీ లార్వా ద్రావణాన్ని పిచికారీ చేశారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే-ఫ్రైడే' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్ల డించారు.అనంతరం 13వ వార్డులోని ప్రాథమిక ఉన్నత పాఠశాలను సంద ర్శించిన అధికారులు విద్యార్థులకు నా ణ్యమైన మధ్యాహ్న భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయు లకు సూచించారు.అలాగే 'నీటి బొట్టు - ఒడిచి పట్టు (Catch the Rain)' కార్యక్రమంలో భాగంగా కొత్తగా ఇళ్లు నిర్మించుకునే వారు తమ ఇంటి ఆవర ణలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూ చించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌ప ర్సన్ ఆస సులోచన-స్వామి, పాఠశాల ఉపాధ్యాయులు, హెల్త్ అసిస్టెంట్ గణేష్, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# MEF సీనియర్ నాయకుడు గజ్జల దయానంద్ మాదిగకు నివాళి

- కుటుంబాన్ని పరామర్శించిన MRPS వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ
- "దయానంద్ మాదిగ లేని లోటు ఉద్యమానికి తీరనిది.. కుటుంబానికి MRPS అండగా ఉంటుంది"

**ముషీరాబాద్, జూలై 17 (వుదయం):**

ఇటీవల కన్నుమూసిన హైదరాబాద్ జిల్లా MEF సీనియర్ నాయకుడు కీర్తిశేషులు గజ్జల దయానంద్ మాదిగ గారి కుటుంబ సభ్యులను MRPS వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పరామర్శించారు. అనంతరం గజ్జల దయానంద్ మాదిగ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా దయానంద్ మాదిగ కుటుంబ సభ్యు లను ఓదార్చిన మంద కృష్ణ మాదిగ, "గజ్జల దయానంద్ మాదిగ కుటుంబా నికి MRPS ఎల్లప్పుడూ అండగా నిలు స్తుంది. ధైర్యంగా ఉండాలని" భరోసా కల్పించారు.ఆయన సేవలు, ఉద్యమ స్ఫూర్తి చిరస్మరణీయమైనవి. ఈ పరా మర్శ కార్యక్రమంలో గజ్జల ఈశ్వర్ మాదిగ, చిలక ఎల్లయ్య మాదిగ, గజ్జల సూర్యనారాయణ మాదిగ, గండి కృష్ణ మాదిగ, టీవీ నరసింహ మాదిగ (MSP-MRPS హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు), డప్పు మల్లికార్జున్ మాదిగ (MSP-MRPS హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి), ఇటీకె శ్రీ కిషన్ మాదిగ (హైదరాబాద్ జిల్లా ఉపాధ్య క్షులు), మిట్టపల్లి రవీందర్ మాదిగ, జిన్నారపు శ్యామ్‌రావు మాదిగ, సిద్దంగి ప్రసాద్ మాదిగ, కుమ్మరి శ్రీనివాస్ మాదిగ, ఇనుముల అనిల్ మాదిగ (MRPS మీడియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు), ఇల్లెందులు ఎల్లయ్య మాదిగ, మేకల రాజు మాదిగ, తాండ్ర మురళి మాదిగ, గంగాధరి మహేష్ మాదిగ, మీసాల శంకర్ మాదిగ, గడ్డం రమేష్ మాదిగ, రోషన్ వినాయకరావు మాదిగ, యాదయ్య మాదిగ (డక్కలి), ముచ్చనపల్లి రాములు మాదిగ, గడ్డం శ్రీకాంత్ మాదిగ, జేరిపోతుల వాసుదేవ్ మాదిగ, కత్తుల శ్రీకాంత్ మాదిగ, నరాల సాయికుమార్ మాదిగతో పాటు

# వర్షా భావ పరిస్థితుల్లో కూరగాయల సాగుపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల, జూలై 17 (వుదయం బ్యూరో):**

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థి తులు నెలకొన్నందున రైతులు బోరు బావుల నీటి సామర్థ్యాన్ని బట్టి 60-70 రోజుల్లో దిగుబడినిచ్చే కూరగాయల పంటలను సాగు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి నెల నుంచి ఇప్పటి వరకు జిల్లాలో కేవలం 64.9 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైనందున, భూగర్భ జలాలపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉందన్నారు. అందువల్ల రైతులు తమ బోరు బావుల్లో అందుబాటులో ఉన్న నీటి సామర్థ్యాన్ని అంచనా వేసుకుని,అధిక నీరు అవసర మయ్యే పంటల విస్తీర్ణాన్ని తగ్గించి,60 నుంచి 70 రోజుల్లో కోతకు వచ్చే స్వల్ప కాలిక కూరగాయల పంటలను సాగు చేయడం ఉత్తమమని సూచించారు. రైతులకు ప్రోత్సాహంగా జిల్లాలోని 252 గ్రామ పంచాయతీలకు ఐదు రకాల కూరగాయల విత్తనాలను పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ అవకా శాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని



కుటుంబ అవసరాలతో పాటు అదనపు ఆదాయం పొందే విధంగా కూరగా యల సాగును చేపట్టాలని కోరారు. రుతుపవనాలు ఆలస్యంగా ప్రారంభమ య్యే పరిస్థితుల్లో టమాటా, వంకాయ, మిరప, బెండ, మునగ, చిక్కుడు, గోరుచిక్కుడు, పాలకూర, సొరకాయ, కాకరకాయ, బీరకాయ, దోసకాయ వంటి పంటలకు అనువైన స్వల్పకా లిక, కరువును తట్టుకునే రకాలను సాగు చేయాలని తెలిపారు. ముఖ్యంగా టమాటా, వంకాయ పంటల్లో అంటుక ట్టిన నారుమొక్కలను వినియోగించడం, విడతల వారీగా నర్సరీలను ఏర్పాటు చేయడం ద్వారా తేమ ఒత్తిడిని తగ్గించి మెరుగైన దిగుబడులు సాధించవచ్చన్నా రు. కరువు పరిస్థితుల్లో నేలలో తేమను కాపాడేందుకు వరి గడ్డి, పంట అవశే షాలు వంటి సేంద్రియ మల్చింగ్‌ను వినియోగించాలని, పశువుల ఎరువు, వర్మీకంపోస్ట్ వంటి సేంద్రియ ఎరువు లను ఉపయోగించాలని సూచించారు. అలాగే గట్లు-కాలువల పద్ధతి, ఎత్తైన మడులపై సాగు, బిందు సేద్యం, మైక్రో స్ప్రింక్లర్ విధానాలను అవలంబించడం ద్వారా నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచుకోవచ్చన్నారు. పంటల కీలక దశలలో మాత్రమే ప్రాణరక్షక నీటిపా రుదల అందించడం, కలుపు నివారణ చర్యలు చేపట్టడం, నీటిలో కరిగే ఎరు వులను ఆకులపై పిచికారీ చేయడం ద్వారా పంటల ఎదుగుదల మెరుగుప డుతుందని తెలిపారు.కరువు పరిస్థితు ల్లో త్రిప్స్, తెల్లదోమలు, పేనుబంకలు, నల్లి వంటి రసం పీల్చే కీటకాల ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున రైతులు తమ పంటలను నిరంతరం పరిశీలిం చాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచించే సమీకృత తెగుళ్ల నివారణ పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని, అవసరమైన చోట జీవ నియంత్రణ పద్ధతులు,వేప ఆధారిత పు రుగుమందులు, శాస్త్రీయంగా సిఫార్సు చేసిన మందులను మాత్రమే వినియో గించాలని తెలిపారు. ఉల్లిపాయ సాగు చేసే రైతులు ఖరీఫ్ సీజన్‌కు అనువైన రకాలను ఎంపిక చేసుకోవడంతో పాటు నర్సరీ నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బిందు సేద్యం, మైక్రో స్ప్రింక్లర్ విధానాలను వినియోగించడం, వర్షపు నీటిని నిల్వ చేసుకొని అవసరమైన సమయంలో పంటలకు అందించడం ద్వారా కరువు ప్రభావాన్ని గణనీయంగా తగ్గించవ చ్చని తెలిపారు. సూక్ష్మ పోషకాలు, నీటిలో కరిగే ఎరువులను శాస్త్రీయ సూచనల మేరకు వినియోగించడం ద్వారా పంటల దిగుబడి, నాణ్యత మె రుగుపడుతుందని వివరించారు. వా తావరణ మార్పుల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు సంప్రదాయ సాగు విధానాలకు బదులుగా శాస్త్రీయ వ్య వసాయ పద్ధతులను అవలంబించా లని, నీటిని ప్రతి చుక్కను పొదుపుగా వినియోగిస్తూ తక్కువ వ్యవధిలో అధిక ఆదాయం అందించే కూరగాయల సాగుపై దృష్టి సారించాలని పిలుపు నిచ్చారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులతో నిరంతరం సంప్రదిం పులు జరుపుతూ శాస్త్రీయ సలహాలను పాటిస్తే వర్షాభావ పరిస్థితుల్లో కూడా మెరుగైన దిగుబడులు సాధించి ఆర్థికం గా లాభపడే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# ఉడిపి పీఠాధిపతుల పూజలు

**మల్దకల్, జూలై 17 (వుదయం కరస్పాండెంట్):**

పవిత్ర కృష్ణానది సమీపాన వెలసిన బీచుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవా లయంలో ఉడిపి వలిమారు మఠం పీ ఠాధిపతులు శ్రీ విద్యాధీశ తీర్థ స్వామి, శ్రీ విద్యా రాజేశ్వర తీర్థ స్వామీజీలు సందర్శించి ప్రత్యేక పూజలు అభిషే కాలు నిర్వహించారు. దక్షిణాయన పుణ్యకాలం సందర్భంగా స్వామీజీలు పవిత్ర కృష్ణానది స్నానాలు ఆచరించి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. అనంతరం శ్రీ మూలరాముల సంస్థాన పూజ నిర్వహించి దశవిదహారతులు సమ ర్పించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు పాల్గొని స్వామీజీ ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా



స్వామీజీ మాట్లాడుతూ వ్యాస మహర్షి చేతుల మీదుగా ప్రతిష్ఠింపబడిన బీచు పల్లి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం సందర్శించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.



# మూడ్ మాల్ మెగాలితిక్ మెన్ వీర్ సైట్ అభివృద్ధికి చర్యలు

- జిల్లా కలెక్టర్ తో దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ భేటీ

**నారాయణపేట, జూలై 17 (వుదయం ప్రతినిధి):**

నారాయణ పేట జిల్లా కృష్ణా మండ లంలోని మూడ్ మల్ బృహత్ శిలా ఫలకాల (మెగాలిథిక్ మెన్హిర్) ప్రదే శానికి సంబంధించిన సర్వే నంబర్ల పరిధిలో ఉన్న మొత్తం ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని జిల్లా కలె క్టర్ సీ హెచ్ ప్రియాంక తహసీల్దార్‌ను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్ట రేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ వేద కుమార్, హెరిటేజ్ తెలంగా ణ కార్యా లయ విభాగ అసిస్టెంట్ డైరెక్టర్ నాగల క్ష్మి బృందం కలెక్టర్ ప్రియాంక తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా దక్కన్ హెరి టేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ వేద కుమార్ ముడుమల్ నిలువు రాళ్లకు యునెస్కో గుర్తింపు కోసం ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చోటు దక్కడం తెలంగాణకు గర్వకారణం అని,యూనె స్కో శాశ్వత గుర్తింపు కోసం ప్రభుత్వం కృషి చేస్తోందనీ, నిలువురాళ్ల ప్రాం తాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ కు వివరించారు. ఇది వరకు ఇక్కడ ఉన్న కలెక్టర్లు నిలువు రాళ్ళ పరిరక్షణ కోసం అవసరమైన చర్యలు చేపట్టారని తెలిపారు. నిలువు రాళ్ళ ప్రదేశం గుండా వెళ్తున్న విద్యుత్ గ్రిడ్ లైన్‌ను తరలించే అంశంపై వారు కలెక్టర్ తో చర్చించారు.ఈ విషయమై సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు చేపట్టి సమస్యను పరిష్క రించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా రెవెన్యూ అద నపు కలెక్టర్ శ్రీను, డిప్యూ టీ కలెక్టర్ ఫణి కుమార్, విద్యుత్ శాఖ ఎస్ ఈ నవీన్, డీ ఈ ఓ గోవింద రాజులు, ఆర్ అండ్ బీ ఈ ఈ వెంకట రమణ, సర్వే ల్యాండ్ ఏ డీ వేణు గోపాల్, పీ ఆర్ ఈ ఈ అశోక్, డీ పీ ఆర్ వో రషీద్, హెరిటేజ్ విభాగ ఏ ఈ నరేష్, మూడ్ మల్ సర్పంచి బాల్ రాజ్ పాల్గొన్నారు.

# 'వారానికి ఒకసారి తీసుకునే' బేసల్ ఇన్సులిన్‌ను విడుదల చేసిన నోవో నార్డిస్క్ ఇండియా

- ప్రతిరోజూ ఇచ్చే ఇంజెక్షన్ నుండి వారానికి ఒక్కసారికి మార్చడం ద్వారా, మధుమేహ సంరక్షణలో
- నోవో నార్డిస్క్ సౌలభ్యం విషయంలో ఒక కొత్త ప్రమాణాన్ని నెలకొల్పింది.

- మధుమేహ చికిత్సలో1 ప్రపంచ స్థాయి ఆవిష్కరణ — మొట్టమొదటి మరియు ఏకైక వారానికి ఒకసారి తీసుకునే బేసల్ ఇన్సులిన్
- ఇంజెక్షన్ల భారాన్ని గణనీయంగా తగ్గి స్తుంది, వారానికి 7 ఇంజెక్షన్ల నుండి కేవలం 1కి తగ్గిస్తుంది; ముఖ్యంగా ఇన్సులిన్ తీసుకోవడంలో సుమారు 79 సంవత్సరాలు ఆలస్యం అయ్యే భా రతదేశంలో, ఇది ఇంజెక్షన్ అడ్డంకిని సులభతరం చేస్తుందని భావిస్తున్నారు.
- భారతీయ జనాభాతో సహా నిర్వహిం చిన ఒక పటిష్టమైన క్లినికల్ ట్రయల్ ప్రో గ్రామ్ మద్దతుతో, భద్రత విషయంలో రాజీ పడకుండా, ప్రస్తుతం అందు బాటులో ఉన్న ఇన్సులిన్‌లతో పోలిస్తే ఇది మెరుగైన HbA1c తగ్గింపును, మెరుగైన టైమ్ ఇన్ రేంజ్‌ను ప్రదర్శిం చింది.భారతదేశంలో మధుమేహ పరి స్థితి: పరిష్కారాల కోసం తక్షణ పిలుపు
- ప్రపంచవ్యాప్త మధుమేహ మహమ్మా రికి భారతదేశం కేంద్ర బిందువుగా ఉంది. ఈ సమస్య యొక్క తీవ్రత, మరియు దానిని నిర్వహించడంలో ఉన్న అడ్డంకుల కారణంగా, అవిక్లి® రాక సకాలంలో జరిగింది.
- భారతదేశంలో 101 మిలియన్లకు పైగా ప్రజలు మధుమేహంతో జీవిస్తు న్నారు ఇది ప్రపంచవ్యాప్తంగా అత్యధిక భారాలలో ఒకటి.3
- అదనంగా 136 మిలియన్ల మందికి ప్రీడయాబెటిస్ ఉంది ఇది ప్రమాదంలో




ఉన్న భారీ జనాభాను సూచిస్తుంది.3
- NFHS6 (202324) సర్వే, భార తదేశంలోని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలు రెండింటిలోనూ రక్తంలో చక్కెర స్థాయిలు గణనీయంగా పెరిగిన ట్లు ధృవీకరిస్తోంది.5:

-15ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పురుషులలో 20.9% మంది అధిక రక్త చక్కెర స్థాయిలను కలిగి ఉన్నారు లేదా మధుమేహానికి మందులు వాడు తున్నారు - NFHS5 (201921) సమయంలో ఇది 15.6%గా ఉండేది.-15 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న మహిళల్లో 17.8% మంది అధిక రక్త చక్కెర స్థాయిలను కలిగి ఉన్నారు లేదా మందులు వాడుతున్నారు - NFHS5 (201921) సమయంలో ఇది 13.5%గా ఉండేది.

- భారతదేశంలో ఇన్సులిన్ చికిత్సను ప్రారంభించడంలో సగటున 7-9 ఏళ్ల జాప్యం జరుగుతోంది; దీనికి ఇంజెక్షన్ల పట్ల భయం, నొప్పి కలుగుతుందనే ఆందోళన మరియు ఖర్చుకు సంబంధిం చిన సందేహాలు ప్రధాన కారణాలు.□ భారతదేశంలో ఇన్సులిన్ చికిత్సకు ఉన్న అడ్డంకులు రోగి మరియు వైద్యుడు ఇద్దరి దృక్కోణాలలోనూ విస్తరించి ఉన్నాయి:
- రోగి వైపు: ఇంజెక్షన్ల పట్ల భయం, ఊహించిన నొప్పి, ఖర్చు పట్ల సున్నిత త్వం, చికిత్స సంక్లిష్టత
- వైద్యుని వైపు: దుష్ప్రభావాల (హైపోగ్లై సీమియా, బరువు పెరగడం) ప్రమాదం, సంక్లిష్టమైన మోతాదుల క్రమపద్ధతులు, మరియు రోగి చికిత్సను సరిగ్గా పాటించ డంపై ఆందోళనలు.టైప్ 2 డయాబెటిస్ ముదిరే కొద్దీ, ఇన్సులిన్ థెరపీ వైద్యపరం గా తప్పనిసరి అవుతుంది — అయినప్ప టికీ, ప్రతిరోజూ ఇంజెక్షన్లు తీసుకోవాలనే భారం ఒక రకమైన వ్యతిరేకతను సృష్టి స్తుంది. అవిక్లి ® ఈ వ్యతిరేకతను నేరుగా పరిష్కరిస్తుంది. వారానికి ఒకసారి డోసింగ్, దృఢమైన వైద్య ఆధారాలు, నోవో నార్డిస్క్ ఫ్లెక్స్‌టచ్® డివైస్ సౌలభ్యంతో, ఇన్సులిన్ పట్ల ఉన్న చర్చను — దానిని తప్పించుకోవడం నుండి దానిపై నమ్మకం పెంచుకోవడం వైపు — మార్చే సామ ర్థ్యం అవిక్లి ®కి ఉంది.

# ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన బీఎల్ఏ కోఆర్డినేటర్ సోలిపేట ప్రసాద్ రెడ్డి

**వుదయం, దుబ్బాక:**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐ ఆర్) కార్యక్రమాన్ని దుబ్బాక నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు దుబ్బాక నియోజకవర్గ బీఎల్ఏ కోఆర్డినేటర్ సోలిపేట ప్రసాద్ రెడ్డి శుక్రవారం పలు గ్రామాల్లో పరిశీలించారు.ఈ సంద ర్భంగా దుబ్బాక మండల అధ్యక్షుడు కదుదూరి నరేందర్ రెడ్డితో కలిసి పెద్ద చీకోడ్ గ్రామంలోని 10, 11వ పోలింగ్ బూత్‌లలో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించి, బీఎల్‌వోల నుంచి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం దుబ్బాక పట్టణంలోని 35, 39వ బూత్‌లను సందర్శించి ఓటరు నమోదు, సవరణ ప్రక్రియపై సమీక్ష ని ర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లుగారి రామచం ద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోమటి రెడ్డి పద్మా రెడ్డి, కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొంగరం బాల్ రెడ్డి, శ్రీరామ్ నరేందర్, ఐరేని సాయి తేజ గౌడ్, పెద్ద చీకోడ్ సర్పంచ్ కొమిరె నరేష్, ఆరెపల్లి సర్పంచ్ చెట్టి శ్రీ నివాస్, వెంకటగిరి తండా సర్పంచ్ రాంజ్య నాయక్, దుంపలపల్లి వార్డు ఇన్‌చార్జి కొండే గోపాల్ రెడ్డి, పోతారం మాజీ సర్పంచ్ గడిల జనార్దన్ రెడ్డి, కొత్త మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 100 శాతం ఎస్ఐఆర్ పూర్తి

- బీఎల్‌వో శైలజకు శాలువాతో సత్కారం
- అభినందించిన దుబ్బాక నియోజకవర్గ బీఎల్ఏ కో-ఆర్డినేటర్ సోలిపేట ప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు

**వుదయం, దుబ్బాక :**

దుబ్బాక మండలంలోని నర్లంగడ్డ గ్రామం 53వ పోలింగ్ బూత్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేసిన బీఎల్‌వో శైలజను శుక్రవారం ఘనంగా సన్మానించారు. 53వ బూత్ కోఆర్డినే టర్ కొండే గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో శైలజకు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ బీఎల్ఏ కోఆర్డినేటర్ సోలిపేట ప్రసాద్ రెడ్డి, 53వ బూత్ బీఎల్ఏ బబుల్ రెడ్డి, దుబ్బాక మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కదుదురి నరేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మల్లుగారి రామచంద్ర రెడ్డి, అనంతుల శ్రీనివాస్, కోమటిరెడ్డి పద్మారెడ్డి, ఆరేపల్లి గ్రామ సర్పంచ్ చెట్టి శ్రీనివాస్, వెంకటగి రి తండా సర్పంచ్ రంజ్యా నాయక్, లక్ష్మ ణ్, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# అత్యాచారం కేసులో నిందితుడికి జీవిత ఖైదు

- రూ. 37,000 జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు
- బెజ్జంకి పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసులో చారిత్రాత్మక తీర్పు

**సిద్దిపేట, జూలై 17 (వుదయం బ్యూరో)**

బెజ్జంకి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఒక మహిళపై అత్యాచారం కేసులో నిందితుడికి న్యాయస్థానం జీవిత ఖైదు శిక్ష విధించింది. నిందితుడు జంగపల్లి సంతోష్ (33)ను దోషిగా నిర్ధారిస్తూ గౌరవ న్యాయమూర్తి వై. జయప్రసాద్ శుక్రవారం సంచలన తీర్పు వెల్లడిం చారు. జీవిత ఖైదుతో పాటు నిందితు డికి రూ. 37,000 జరిమానా కూడా విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది. నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతం గా పనిచేసిన దర్యాప్తు అధికారులు, న్యాయ విభాగం ప్రతినిధులు, పోలీసు సిబ్బందిని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ప్రత్యేకంగా అభినం దించారు. సమాజంలో మహిళల భద్రతకు తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని, నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా చేయడంలో ఎలాంటి రాజీ పడ బోమని సీపీ స్పష్టం చేశారు.



# గ్రేటర్ హైదరాబాద్



## విజయానికి మార్గం పోటీ పరీక్షలే



**చేవెళ్ల, జూలై17(వుదయం)**

విద్యార్థులు డిగ్రీతోనే ఆగిపోకుండా పోటీ పరీక్షలకు సిద్ధమై ఉన్నత ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చేవెళ్ల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా.చి. కాంచనలత పిలుపునిచ్చారు. కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ... ఉపన్యాసాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు.వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా. ఎం. రమేష్ బాబు మాట్లాడుతూ... పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాలు, క్రమశిక్షణ అవసరమని తెలిపారు.ప్రత్యేక వక్త ప్రొఫెసర్ ఎం.ఏ. మాలిక్ విద్యార్థులకు UPSC, TGPSC, బ్యాంకింగ్, SSC, RRB, RBI వంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.పోటీ పరీక్షల్లో విజయానికి ఆంగ్ల భాషా ప్రావీణ్యం, కంప్యూటర్ నైపుణ్యాలు, నిరంతర సాధన, ఆత్మవిశ్వాసం కీలకమని వివరించారు.కార్యక్రమంలో వక్తలు విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలతో కృషి చేసి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునివ్వగా,పోటీ పరీక్షలపై అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల బృందం అధ్యాపకులు పాల్గొన్నారు.

## వర్షా భావంలో స్వల్పకాలిక పంటలే మేలు
## రైతులకు వ్యవసాయ శాఖ సూచనలు

**చేవెళ్ల, జూలై17(వుదయం)**

వర్షాభావ పరిస్థితుల్లో రైతులు తక్కువ నీటితో సాగయ్యే స్వల్పకాలిక పంటలు, కూరగాయల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని చేవెళ్ల మండల వ్యవసాయ అధికారి (ఏఓ) శంకర్ లాల్ సూచించారు.తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ మార్గదర్శకాల మేరకు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ వివరాలు వెల్లడించారు. రైతులు పెసర, మినుములు, నువ్వులు, సజ్జలు, జొన్న, స్వల్పకాలిక మొక్కజొన్న వంటి పంటలను సాగు చేస్తే తక్కువ వర్షపాతం పరిస్థితుల్లోనూ మెరుగైన దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. పరిమిత నీటి వనరులు ఉన్న రైతులు డ్రిప్ నీటిపారుదల ద్వారా బెండకాయ, టమాట, వంకాయ, మిరప, దొండకాయ, బీరకాయ, కాకరకాయ, సొరకాయ, చిక్కుడు, గుమ్మడికాయ వంటి కూరగాయల సాగుతో మంచి ఆదాయం పొందవచ్చన్నారు.అలాగే కంది-పెసర, కంది-మినుములు, పత్తి-పెసర, మొక్కజొన్న-కంది వంటి అంతర పంటల



సాగు చేపట్టడం ద్వారా ఒక పంట దెబ్బతిన్నా మరో పంట ద్వారా ఆదాయం పొందే అవకాశం ఉంటుందని వివరించారు.డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ నీటి పారుదల పద్ధతులు, వర్షపు నీటి నిల్వ, మల్చింగ్, పొలాల్లో గట్లు బలోపేతం వంటి నీటి సంరక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.రైతులు వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ, సమీప వ్యవసాయ అధికారుల సలహాలతో తమ ప్రాంతానికి అనువైన పంటలను ఎంపిక చేసుకోవాలని, పంట బీమా పథకాలను వినియోగించుకోవాలని ఏఓ శంకర్ లాల్ కోరారు ."నీటిని ఆదా చేద్దాం.. పంటలను వైవిధ్యపరచుకుందాం.. రైతు ఆదాయాన్ని పెంచుకుందాం" అని వ్యవసాయ శాఖ రైతులకు పిలుపునిచ్చింది.

## 15 ఏళ్ల నిరీక్షణకు ముగింపు..

**- చిక్కడపల్లిలో రూ.26 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం వేగం**
**- పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ ఎ. పావని**
**– స్థానికుల హర్షం**

**ముషీరాబాద్, జూలై 17(వుదయం)**



గాంధీనగర్ డివిజన్ పరిధిలోని చిక్కడపల్లిలో మౌలిక వసతుల అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. పీపుల్స్ పార్క్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీతో పాటు సుధా దర్శిని హోటల్ పక్కనున్న ప్రధాన వీధిలో రూ.26 లక్షల వ్యయంతో చేపట్టిన నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ. పావని వినయ్ కుమార్ శుక్రవారం స్థానికులు, బీజేపీ నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత 15 ఏళ్లుగా దెబ్బతిన్న రహదారుల కారణంగా స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి, అప్పటి కార్పొరేటర్ బడ్జెట్‌లోని రూ.2 కోట్ల నిధుల నుంచి రూ.26 లక్షలు కేటాయించి ఈ సీసీ రోడ్డు పనులకు ఆమోదం తీసుకొచ్చామని తెలిపారు. ప్రస్తుతం పనులు వేగంగా కొనసాగుతున్నాయని, నాణ్యతకు ఎలాంటి రాజీ లేకుండా పూర్తి చేయాలని అధికారులకు సూచించినట్లు పేర్కొన్నారు.రోడ్డు నిర్మాణంతో కాలనీవాసులకు ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తోందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల కోసం నిరంతరం కృషి చేసిన మాజీ కార్పొరేటర్ ఎ. పావనికి కాలనీవాసులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు వి. నవీన్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీకాంత్, పీ. నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, సాయి కుమార్, జ్ఞానేశ్వర్, నీరజ్, శేషికాంత్‌తో పాటు స్థానికులు గణేష్, ప్రేమ్, రజనీకాంత్, ఆంజనేయులు, రామకృష్ణ, సుబ్బారావు, సతీష్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌సీ పురం, కొల్లూరు పోలీస్ స్టేషన్లకు కొత్త ఎస్‌హెచ్‌వోలు..

**- సైబరాబాద్ కమిషనరేట్‌లో ఇన్‌స్పెక్టర్ల బదిలీలు..**

**రామచంద్రాపురం, జులై 17( ఉదయం)**

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పరిపాలనా కారణాలతో పలువురు సివిల్ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గతంలో ఆర్‌సీ పురం పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా విధులు నిర్వహించిన జగన్నాథ్ బదిలీపై వెళ్లగా, ఆయన స్థానంలో జి. లాలు నాయక్ నూతన ఎస్‌హెచ్‌వోగా నియమించారు. అలాగే , సైది రెడ్డిని కొల్లూరు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా నియామకమయ్యారు,ఈ బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. శుక్రవారం కొత్తగా బాధ్యతలు స్వీకరించిన అధికారులు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలు అందించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపాయి.



## అదుపుతప్పి చెట్టును ఢీకొన్న కారు

*** డ్రైవర్‌కు స్వల్ప గాయాలు..**
**గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

**దౌల్తాబాద్, జూలై 17 (వుదయం):**

అదుపుతప్పిన కారు రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొన్న ఘటనలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఈ ఘటన శుక్రవారం రాయపోల్ మండలం చిన్న మాసాన్‌పల్లి గ్రామ బస్టాండ్ సమీపంలో చోటుచేసుకుంది.రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం.. సిద్ధిపేట జిల్లా అక్బర్‌పేట భూంపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన జనార్ధన్ తన భార్యతో కలిసి శుక్రవారం హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లి నుంచి స్వగ్రామానికి కారులో బయలుదేరారు. ఈ క్రమంలో రాయపోల్ మండలం చిన్నమాసాన్‌పల్లి సమీపానికి చేరుకోగానే కారు ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న జనార్ధన్‌కు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న రాయపోల్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రుడిని 108 అంబులెన్స్ ద్వారా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.



ప్రమాద సమయంలో పోలీసులు సకాలంలో స్పందించి సహాయక చర్యలు చేపట్టడంపై స్థానికులు అభినందించారు. ఘటనపై పూర్తి వివరాలు సేకరించి విచారణ చేపట్టినట్లు రాయపోల్ ఎస్ఐ కె. మానస తెలిపారు.

## జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్వో లలితాదేవి

**జిన్నారం జులై 17(వుదయం ప్రతినిధి)**

జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లలితాదేవి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నూతన ఆసుపత్రి భవనం, వైద్య సేవలు, మౌలిక వసతులను పరిశీలించి రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. కేంద్రంలోని గదులను, అవుట్



పేషంట్ సేవలను పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ కోమల్, హెచ్ ఓ శివతేజ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఐడిఏ బొల్లారం నూతన సిఐగా సుధీర్ కుమార్

**జిన్నారం జులై 17(వుదయం ప్రతినిధి)**

బొల్లారం డివిజన్ నూతన సిఐగా సుధీర్ కుమార్ శుక్రవారం మధ్యాహ్నం పారిశ్రామికవాడలోని పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన రవీందర్ రెడ్డి బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో సుధీర్ కుమార్ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ నుంచి రావడం జరిగింది. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది నూతన సిఐకు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. లా అండ్ ఆర్డర్ రక్షణకు అన్ని విధాల కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై కృష్ణారెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వ్యవస్థలో జాగిలాల పాత్ర కీలకం

**- పోలీస్ జాగిలాల నూతన భవనాన్ని ప్రారంభించిన ఎస్పీ సంగ్రామ్ సింగ్**

**నాగర్ కర్నూల్ జూలై 17 (వుదయం బ్యూరో)**



నేరాల అన్వేషణలో, నిందితులను పట్టుకోవడంలో, పేలుడు పదార్థాల గుర్తింపు, వీఐపీల బందోబస్తు తదితర క్లిష్టమైన రక్షణ విభాగాల్లో పోలీస్ జాగిలాల పాత్ర కీలకమైనదని జిల్లా ఎస్పీ డాక్టర్. సంగ్రామ్ సింగ్ జి. పాటిల్ తెలిపారు. జిల్లా పాత పోలీస్ హెడ్ క్వార్టర్స్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన పోలీస్ జాగిలాల (డాగ్ స్క్వాడ్) భవనాన్ని శుక్రవారం ఎస్పీ ప్రారంభించారు. అన్ని అత్యాధునిక వసతులతో నిర్మించిన ఈ నూతన కేంద్రానికి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం, కార్యాలయ ప్రాంగణాన్ని పరిశీలించారు.జాగిలాలకు అనువైన వాతావరణం, మెరుగైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ నూతన భవనాన్ని అత్యాధునిక సౌకర్యాలతో అందుబాటులోకి తెచ్చినట్లు ఎస్పీ వివరాలు, ప్రస్తుత స్థితిగ పోలీస్ జాగిలాల వివరాలు: 1. బ్రూనో 2. బోల్ట్ 3. ధ్రువ 4. టీనా 5. జాస్మిన్ 6.రాడో 7. రాణా ఈ కార్యక్రమం నాగర్‌కర్నూల్ సిఐ అశోక్ రెడ్డి, కొల్లాపూర్ సిఐ శంకర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు జగన్, రాఘవరావు, ఆర్ఎస్ఐలు ప్రశాంత్, శివాజీ, కళ్యాణ్, గౌస్ పాషా, రామ్ రెడ్డి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు డాగ్ స్క్వాడ్ హ్యాండ్లర్లు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY AT: LB NAGAR**
**O.S. No. 310 OF 2026**

*Between:*
Mrs. LAJWANTI THAKORE .... **Plaintiffs**
**AND**
TAHSILDAR AND ANOTHER .... **Defendants**

**To,**
**ALL CONCERNED**
Please take notice that the above named plaintiff filed the above plaint against the Defendants stating that the Plaintiff is the only legal heir of **LATE Mrs. SAVITRI DEVI MAHENDRA,** and she is praying the Hon'ble Court to declare her as the Legal Heir and pass decree in her favour and the above posted on **11-08-2026 at 10:30 A.M.** before the Hon'ble Court for your appearance, therefore you are hereby informed to file your objection, if any either in person or through your counsel duly instructed otherwise the above matter will decided according to law.

***[BY ORDER OF THE COURT]***
***sd/-***
**ANSHUL AGARWAL, Advocate, #1-2-298, Amarnath Kunj, St No.7, Domalguda, Hyderabad-500029 T.S. # PH No. 8801617471.**



**IN THE COURT OF THE III SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: SECUNDERABAD**
**S.O.P. No. 15 OF 2026**

*Between:*
Ramesh Chhabria & anr .... **Plaintiffs**
**AND**
Reliance Industries Ltd & others .... **Defendants**

To
Respondent No-3 : To Whom so Ever it May Concern The Petitioners filed the above S.O.P. to declare them as the Successors for the estate of Late. Smt. Indira Bai R/o Secunderabad. The SOP is now posted to 18/08/2026 for the appearance of the All concerned for any objections for the same at 10.30.AM Please take Notice that if none appear in the above SOP on the said date, the same will be decided exparte against you.

***[BY ORDER OF THE COURT]***
***sd/-***
***Sanjay Chilakamari Advocate, No: 15, II Floor, Srinath Complex, SD Road, Secunderabad-9848012870***



**IN THE COURT OF THE HON'BLE XXIV CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD.**
**I.A. NO. 241 OF 2026 IN O.S. NO. 179 OF 2026**

*Between:*
Sri. Ronak Gupta .... **Plaintiffs**
**AND**
Crestaurant Foods Private Limited & Anr .... **Defendants**

**NOTICE**
To
CRESTAURANT FOODS PRIVATE LIMITED, Represented by its Authorized Signatory, Mr. Tamasree Ray Chaudhuri Having their office at, #4th Floor, H. No. 13-6-432/22 & 33/A, Netaji Nagar, Langer House, Hyderabad - 500 008.
**...Respondent no. 1**
This is to inform to the above Respondent no. 1, that the above-named Plaintiff has filed the suit for eviction and mense profits against the defendants along with an interlocutory application vide IA No. 241 of 2026 in OS No. 179 of 2026 on the file of the Hon'ble XXIV Additional Chief Judge, City Civil Courts, at Hyderabad, seeking ad interim injunction restraining the respondents from subleasing the petition schedule property, where you are arrayed as Respondent no. 1 and the said case is posted on 28-7-2026 for your appearance. Therefore, you are hereby directed to appear before the Hon'ble Court on 28-7-2026 at 10:30 AM either in person or through your advocate, failing which the matter will be decided as per the law. Hence, this notice.

***[BY ORDER OF THE COURT]***
***sd/-***
**M/s. Deepesh Bahadur Advocates & Associates OFFICE AT: # 509, Taramandal Complex, 5-9-13, Saifabad, Hyderabad - 500 004. Ph. No. 9573227757.**



**IN THE COURT OF THE HON'BLE XXIV CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD.**
**I.A. NO. 243 OF 2026 IN O.S. NO.179 OF 2026**

*Between:*
Sri. Ronak Gupta .... **Plaintiffs**
**AND**
Crestaurant Foods Private Limited & Anr .... **Defendants**

**NOTICE**
To
CRESTAURANT FOODS PRIVATE LIMITED, Represented by its Authorized Signatory, Mr. Tamasree Ray Chaudhuri Having their office at, #4th Floor, H. No. 13-6-432/22 & 33/A, Netaji Nagar, Langer House, Hyderabad - 500 008.
**...Respondent no. 1**
This is to inform to the above Respondent no. 1, that the above-named Plaintiff has filed the suit for eviction and mense profits against the defendants along with an interlocutory application vide IA No. 243 of 2026 in OS No. 179 of 2026 on the file of the Hon'ble XXIV Additional Chief Judge, City Civil Courts, at Hyderabad, seeking ad interim injunction to direct the Respondent no. 1 to deposit arrears of rent from June 2025 to March 2026 amounting to Rs. 20,00,000/- and continue depositing the accruing monthly rents on or before 5th of every month till the disposal of the suit, where you are arrayed as Respondent no. 1 and the said case is posted on 28-7-2026 for your appearance. Therefore, you are hereby directed to appear before the Hon'ble Court on 28-7-2026 at 10:30 AM either in person or through your advocate, failing which the matter will be decided as per the law. Hence, this

***[BY ORDER OF THE COURT]***
***sd/-***
**M/s. Deepesh Bahadur Advocates & Associates OFFICE AT: # 509, Taramandal Complex, 5-9-13, Saifabad, Hyderabad - 500 004. Ph. No. 9573227757.**



**IN THE COURT OF THE HON'BLE XXIV CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD.**
**I.A. NO.244 OF 2026 IN O.S. NO. 179 OF 2026**

*Between:*
Sri. Ronak Gupta .... **Plaintiffs**
**AND**
Crestaurant Foods Private Limited & Anr .... **Defendants**

**NOTICE**
To
CRESTAURANT FOODS PRIVATE LIMITED, Represented by its Authorized Signatory, Mr. Tamasree Ray Chaudhuri Having their office at, #4th Floor, H. No. 13-6-432/22 & 33/A, Netaji Nagar, Langer House, Hyderabad - 500 008.
**...Respondent no. 1**
This is to inform to the above Respondent no. 1, that the above-named Plaintiff has filed the suit for eviction and mense profits against the defendants along with an interlocutory application vide IA No. 244 of 2026 in OS No. 179 of 2026 on the file of the Hon'ble XXIV Additional Chief Judge, City Civil Courts, at Hyderabad, seeking ad interim order for appointment of advocate commissioner, to note down the details of the respondents who are occupying the petition schedule property and what kind of business activities are being carried out in the schedule property, and to take photographs, videography and to submit a detailed report, where you are arrayed as Respondent no. 1 and the said case is posted on 28-7-2026 for your appearance. Therefore, you are hereby directed to appear before the Hon'ble Court on 28-7-2026 at 10:30 AM either in person or through your advocate, failing which the matter will be decided as per the law. Hence, this notice.

***[BY ORDER OF THE COURT]***
***sd/-***
**M/s. Deepesh Bahadur Advocates & Associates OFFICE AT: # 509, Taramandal Complex, 5-9-13, Saifabad, Hyderabad - 500 004. Ph. No. 9573227757.**



**IN THE COURT OF THE HON'BLE XXIV CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD.**
**I.A. NO. 242 OF 2026 IN O.S. NO. 179 OF 2026**

*Between:*
Sri. Ronak Gupta .... **Plaintiffs**
**AND**
Crestaurant Foods Private Limited & Anr .... **Defendants**

**NOTICE**
To
CRESTAURANT FOODS PRIVATE LIMITED, Represented by its Authorized Signatory, Mr. Tamasree Ray Chaudhuri Having their office at, #4th Floor, H. No. 13-6-432/22 & 33/A, Netaji Nagar, Langer House, Hyderabad - 500 008.
**...Respondent no. 1**
This is to inform to the above Respondent no. 1, that the above-named Plaintiff has filed the suit for eviction and mense profits against the defendants along with an interlocutory application vide IA No. 242 of 2026 in OS No. 179 of 2026 on the file of the Hon'ble XXIV Additional Chief Judge, City Civil Courts, at Hyderabad, seeking ad interim injunction restraining the respondent no. 1, his henchmen, agents, persons claiming through him, from collecting rents through respondent no. 2 or any other person over the petition schedule property, where you are arrayed as Respondent no. 1 and the said case is posted on 28-7-2026 for your appearance. Therefore, you are hereby directed to appear before the Hon'ble Court on 28-7-2026 at 10:30 AM either in person or through your advocate, failing which the matter will be decided as per the law. Hence, this notice.

***[BY ORDER OF THE COURT]***
***sd/-***
**M/s. Deepesh Bahadur Advocates & Associates OFFICE AT: # 509, Taramandal Complex, 5-9-13, Saifabad, Hyderabad - 500 004. Ph. No. 9573227757.**



**IN THE COURT OF THE HON'BLE XXIV CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD.**
**O.S. NO.179 OF 2026**

*Between:*
Sri. Ronak Gupta .... **Plaintiffs**
**AND**
Crestaurant Foods Private Limited & Anr .... **Defendants**

**NOTICE**
To
CRESTAURANT FOODS PRIVATE LIMITED, Represented by its Authorized Signatory, Mr. Tamasree Ray Chaudhuri Having their office at, #4th Floor, H. No. 13-6-432/22 & 33/A, Netaji Nagar, Langer House, Hyderabad - 500 008
**. ...Defendant no. 1**
This is to inform to the above Defendant no. 1, that the above-named Plaintiff has filed the suit for eviction and mense profits against the defendants vide OS No. 179 of 2026 on the file of the Hon'ble XXIV Additional Chief Judge, City Civil Courts, at Hyderabad, where you are arrayed as Defendant no. 1 and the said case is posted on 28-7-2026 for your appearance. Therefore, you are hereby directed to appear before the Hon'ble Court on 28-7-2026 at 10:30 AM either in person or through your advocate, failing which the matter will be decided as per the law. Hence, this notice

***[BY ORDER OF THE COURT]***
***sd/-***
**M/s. Deepesh Bahadur Advocates & Associates OFFICE AT: # 509, Taramandal Complex, 5-9-13, Saifabad, Hyderabad - 500 004. Ph. No. 9573227757.**



**IN THE COURT OF THE HON'BLE Ist JUNIOR CIVIL JUDGE,AT: SECUNDERABAD**
**O.S.No. 828 OF 2021**

*Between:*
Union Bank of India .... **Plaintiffs**
**AND**
Manne Rama Krishna .... **Defendants**

**To**
**1. Manne Rama Krishna Father Name Not Known to the plaintiff Age Major Occ:Service, H.No.1-37-1662/C, Anna Nagar, Balamrai, Secunderabad - 03**
.... **Defendants**
Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to 24-08-2026 at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.

***[BY ORDER OF THE COURT]***
***sd/-***
***B. PRAVEEN KUMAR V. SUBHALAKSHIMI, Advocates, Office at 105, Plot No 31, Hanmath Reddy Complex, Chittareddy Colony, Tadbund X. Road, Secderabad. LALDARIWAZA, HYd-53 m-9391350841***



**IN THE COURT OF THE III SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: SECUNDERABAD**
**S.O.P. No. 14 OF 2026**

*Between:*
Ramesh Chhabria & anr .... **Plaintiffs**
**AND**
Reliance Industries Ltd & others .... **Defendants**

To
Respondent No-3 : To Whom so Ever it May Concern The Petitioners filed the above S.O.P. to declare them as the Successors for the estate of Late. Girdharidas Chhabria R/o Secunderabad. The SOP is now posted to 18/08/2026 for the appearance of the All concerned for any objections for the same at 10.30.AM Please take Notice that if none appear in the above SOP on the said date, the same will be decided exparte against you.

***[BY ORDER OF THE COURT]***
***sd/-***
***Sanjay Chilakamarri Advocate, No: 15, I Floor, Srinath Complex, SD Road,Secunderabad-9848012870***




## 20 వరకు ప్రాణాలతోనే ఉంటా

“ఈనెల 20న నిర్వహించనున్న పార్లమెంట్ మార్చ్ వరకూ నేను ప్రాణాలతోనే ఉంటా.. ఒక వేళ అది సాధ్యంకాకపోతే.. ఆత్మగా అయినా తిరిగొస్తా..నేను బయటకు బలహీనంగా కనిపిస్తున్నా.. అంతర్గతంగా బలంగా ఉన్నా. పార్లమెంట్ మార్చ్‌కు పెద్ద మొత్తంలో ప్రజలు హాజరయ్యేలా చూడాలని కాక్రోచ్ జనతా పార్టీ నేతలకు, విద్యార్థులకు పిలుపునిస్తున్నా. ఆ రోజున ప్రజలందరితో కలిసి పార్లమెంట్‌కు మన విన్నపాన్ని సమర్పిద్దాం.. నీట్ పరీక్ష పత్రాల కేసులో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేంతవరకు పోరాటం ఆపేది లేదు”

**-సోనమ్ వాంగ్‌చుక్, ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు**

## వేమన పద్యం

**వాన గురియకున్న వచ్చును క్షామము**
**బువాన గురిసెనేని వరదపారువరద**
**కరవు రెండు వలసతో నెరుగుడీ**
**విశ్వదాభిరామ! వినురవేమ!**



## సంపాదకీయం

తెలంగాణ ఉద్యమ చరిత్రను ఒక్క నినాదంలో చెప్పాలంటే అది “నీళ్లు, నిధులు,నియామకాలు”. నీటి కోసం రైతు పోరాడాడు. నిధుల కోసం ప్రాంతం ఉద్యమించింది. కానీ, అత్యంత ఉద్వేగంతో వీధుల్లోకి వచ్చింది మాత్రం నిరుద్యోగ యువత. లక్షలాది మంది విద్యార్థులు చదువులను పక్కనపెట్టి ఉద్యమంలో పాల్గొన్నారు. ఎందుకంటే, ప్రత్యేక రాష్ట్రమొస్తే ఉద్యోగాలు వెల్లువలా వస్తాయని, ప్రభుత్వ శాఖల్లో పేరుకు పోయిన ఖాళీలు భర్తీ అవుతాయని, నిరుద్యోగం కాలగర్భంలో కలిసి పోతుందని కలలు కన్నారు. కానీ, రాష్ట్రం ఏర్పడి పుష్కర కాలం దాటింది. ప్రభుత్వమూ మారింది. ఉద్యోగాల కోసం యువత రోడ్డెక్కాల్సిన దుస్థితి మాత్రం మారలేదు. రాష్ట్ర రాజధానిలో మంగళవారం ఇందిరాపార్కు వద్ద జరిగిన “నిరుద్యోగుల ధర్నా” అందుకు ప్రత్యక్ష నిదర్శనం. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ముందు “హైదరాబాద్ యూత్ డిక్లరేషన్” పేరుతో ఇచ్చిన హామీలు యువతలో భారీ ఆశలు రేకెత్తించాయి. “యేటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం, రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తాం” అని చెప్పిన మాటలు ప్రకటనలకే పరిమితమయ్యాయి తప్ప, ఆచరణకు నోచుకోలేదు. పైగా “నెలకు రూ.4 వేల నిరుద్యోగ భృతి ఇస్తాం, ఖాళీలన్నింటినీ పారదర్శకంగా భర్తీ చేస్తాం, ప్రతి జిల్లాలో ఉద్యోగ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తాం”

### కొలువులివ్వండి సారూ

ఈ వాగ్దానాలన్నీ బుట్టదాఖల య్యాయి. రాష్ట్రంలో అసలు ఎంతమంది నిరుద్యోగులున్నారు? ఖాళీలెన్నీ? భర్తీ చేసినవెన్నీ? ఇలాంటి అంశాలపై ఇంతవరకు ఓ నిర్ధారణ లేదంటే అతిశయోక్తి కాదేమో! రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు అరవై ఏడు వేల పైచిలుకు నియామకాలు పూర్తయ్యాయని చెబుతోంది.అయితే అందులో పదహారు వేలకు పైగా పోస్టులు మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన నియామకాలుగా తెలుస్తోంది. అందులో పోలీస్ కానిస్టేబుళ్లకు సంబంధించినవే ఎక్కువ. మిగిలిన పోస్టులు గతంలో జారీ చేసిన నోటిఫికేషన్ల ప్రక్రియ పూర్తవడంతో జరిగిన నియామకాలే. మరోవైపు రాష్ట్రంలో ఇంకా ఎనభై ఏడు వేలకు పైగా ప్రభుత్వ ఖాళీలు ఉన్నాయని నిరుద్యోగ సంఘాల వాదన. ముఖ్యంగా టీచర్ పోస్టుల్లో నలభై ఆరు వేలు ఖాళీగా ఉండటం ప్రభుత్వ విద్యా వ్యవస్థకు, లక్షలాది నిరుద్యోగ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం చేసినట్టే! జాబ్ క్యాలెండర్ ప్రకారం భర్తీ చేస్తానన్న ఖాళీలను పట్టించుకోక పోవడం నిరుద్యోగుల ఆగ్రహానికి ప్రధాన కారణం.పైగా నోటిఫికేషన్ కోసం ఏండ్ల తరబడి ఎదురు చూడడం, పరీక్షలు రాయడం, ఫలితాల కోసం మరో ఏడాది వేచి ఉండడం, కోర్టు కేసులతో నియామకాలు నిలిచిపోవడం వారి జీవితంలో భాగమైపో యింది. ఒక ఉద్యోగం కోసం ఐదేళ్లు, ఆరేళ్లు సిద్ధమవుతున్న యువతకు వయోపరిమితి దాటిపోతున్నది. వారి జీవితంలోని బంగారు కాలం పరీక్ష గదుల్లోనే ముగిసిపోతోంది. దీనికి బాధ్యతెవరిది? ఇకపోతే ఉద్యోగం కోసం సిద్ధమవుతున్న యువతను మరోవైపు కోచింగ్ సెంటర్ల వ్యాపారం నిలువునా దోచుకుంటోంది.లక్షల రూపాయల ఫీజులు, హాస్టల్ ఖర్చులు, పుస్తకాలు, పరీక్ష ఫీజులు... ఇవన్నీ భరించేందుకు తల్లిదండ్రులు అప్పులు చేస్తున్నారు, భూములు అమ్ముకుంటున్నారు, బంగారం తాకట్టు పెడుతున్నారు. కానీ, ఉద్యోగం వస్తుందన్న గ్యారంటీ లేదు.ఇప్పుడదే వారిని తీవ్రంగా వేధిస్తోంది. అందుకే ‘కొలువులకై కొట్లాడుదాం’ అంటూ యువత రోడ్డుపైకి వస్తోంది. ఇదిలా ఉంటే, మరోవైపు వేలాది మంది నిరుద్యోగులు బతుకుదెరువు కోసం జొమాటో, స్విగ్గీ డెలివరీ బాయ్స్‌గా, క్యాబ్ డ్రైవర్లుగా, గిగ్ వర్కర్లుగా పనిచేస్తూ మిగిలిన సమయంలో పరీక్షలకు సిద్ధమవుతున్నారు. పగలు శ్రమ, రాత్రి చదువు, ఇదే వారి దినచర్య. ఉద్యోగం కోసం పోరాటం చేస్తున్న యువతను ఈ స్థితికి నెట్టిన ప్రభుత్వాలు వారి బాధకు సమాధానం చెప్పాలి. ఈ సంక్షోభంలో కేంద్రానిదే ప్రధాన బాధ్యత. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నా భర్తీకి నోచుకోవడం లేదు. ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరుస్తూ, ప్రయివేటీకరణను వేగవంతం చేస్తూ స్థిరమైన ఉద్యోగాలను తగ్గించింది.ఆ స్థానంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్‌ను ప్రవేశపెట్టింది. పైగా ‘పకోడీలు అమ్మడం, బజ్జీలు వేయడం’ కూడా ఉద్యోగాలేనని చెపుతూ యువతను హేళన చేస్తోంది. రాష్ట్రం విషయానికొస్తే ప్రత్యేక తెలంగాణ కోసం విద్యార్థులు చేసిన త్యాగాలను ఈ సందర్భంలో మరచి పోవడం చరిత్రను అవమానించినట్టే. “నియామకాలు” అనే పదం ఉద్యమ నినాదంలో ఉండి, పాలనలో కనిపించకపోతే తెలంగాణ ఆత్మనే ప్రశ్నించినట్లవుతుంది. సర్కారు బాధ్యత– ఉద్యోగం కోసం పోరాడుతున్న యువతను చట్టాలు, కేసులు, లాఠీలతో అణచి వేయడం కాదు, ఇచ్చిన హామీలను నెరవేర్చడం. అదే నేటి యువత వీధుల్లో నిలబడి అడుగుతోంది. ఈ ప్రశ్నకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాధానం చెప్పాల్సిందే.

### రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ ’ఉష‘ కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad – 500020

# ఆఫ్రికా నల్లజాతి సూర్యుడు

దక్షిణ ఆఫ్రికా జాతి వివక్ష వ్యతిరేక పోరాట యోధుడు, న్యాయవాది, ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఏఎన్‌సి) నాయకుడు, దాణశీలి, ప్రజా సేవకుడు, ప్రజాస్వామ్యయుతంగా ఏర్పడిన దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వంలో తొలి నల్లజాతి దేశాధ్యక్షుడు (1994–99), 27 ఏండ్ల పాటు జైలు జీవితం అనుభవించిన అవిశ్రాంత నల్లజాతి ప్రతినిధి అయిన నెల్సన్ మండేలా పుట్టిన రోజు (18 జూలై 1918) సందర్భంగా ఐరాస చొరవతో ప్రతి ఏట 18 జూలై రోజున “అంతర్జాతీయ నెల్సన్ మండేలా దినం” లేదా “ఇంటర్నేషనల్ డే ఆఫ్ నెల్సన్ మండేలా”ను పాటించడం 18 జూలై 2010 నుంచి ప్రారంభం అయ్యింది. దక్షిణ ఆఫ్రికాలోని “మ్వెజో” గ్రామంలోని “తెంబూ రాయల్” కుటుంబంలో జన్మించిన మండేలా వంశంలో తొలి విద్యావేత్తగా పోర్ట్‌హేర్, విట్‌వాటర్‌స్రాడ్ యూనివర్సిటీల్లో బిఏ, న్యాయ పట్టాలు పొంది ఉన్నత విద్యావేత్తగా పేరు తెచ్చుకొని, లాయర్‌లా పని చేశారు. పాఠశాల ఉపాధ్యాయుడు తన పేరు ముందు నెల్సన్‌ను చేర్చడంతో నెల్సన్ మండేలా అనే పేరు ఖ్యాతిలోకి వచ్చింది. అంతర్జాతీయ నెల్సన్ మండేలా దినోత్సవం–2026 ఇతివృత్తంగా “పేదరికం, అసమానతల నిర్మూలన ఇప్పటికీ మన చేతుల్లోనే ఉన్నది” అనే అంశాన్ని ఎంపిక చేశారు.

***ఉద్యమాలే ఊపిరిగా సాగిన జీవితం:***

1943లో వర్ణవివక్ష వ్యతిరేక పోరాటాలు ప్రారంభించిన మండేలా ఏఎన్‌సి పార్టీలో చేరి శ్వేతజాతి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు ప్రారంభించారు. వర్ణ వివక్ష పోరాటంలో చురుకుగా పాల్గొనడంతో అరెస్టు కూడా అయ్యారు. ఇదే క్రమంలో మార్క్సిజం వైపు ఆకర్షితులై దక్షిణ ఆఫ్రికా కమ్యూనిస్టు పార్టీలో చేరి రహస్యంగా ఉద్యమాలు చేశారు. శాంతియుతంగా పోరాటం చేస్తూ “ఉమ్కోంటో వీ స్విజ్వే” అనే తీవ్రవాద సంస్థను స్థాపించారు. నాటి శ్వేత జాతి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తూ, 12 జూన్ 1963 రోజున యావజ్జీవ కారాగార శిక్షను విధించడంతో 27 ఏండ్ల పాటు సుదీర్ఘ జైలు జీవితం అనుభవిస్తూ అంతర్జాతీయ మానవాళి దృష్టిని ఆకర్షించారు. జాతీయ, అంతర్జాతీయ ఒత్తిడులకు లొంగిన నాటి ప్రభుత్వం 11 ఫిబ్రవరి 1990న విడుదల చేసింది. జైలులో 466 గదిలో బంధించబడి 63 (1963)లో విడుదల కావడంతో 46663ని మండేలా సంఖ్యగా పిలవబడం జరుగుతోంది.



***తొలి నల్లజాతి దక్షిణ ఆఫ్రికా దేశాధ్యక్షుడు:***

విడుదల అనంతరం నాటి శ్వేతజాతి ప్రభుత్వంతో జరిపిన చర్చల ఫలితంగా 1994లో నిర్వహించిన ఎన్నికల్లో ఏఎన్‌సి పార్టీ నేతృత్వంలో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వంలో నల్లజాతికి చెందిన తొలి అధ్యక్షుడిగా సేవలు అందించారు. వర్ణ వివక్షను రూపుమాపే కొత్త రాజ్యాంగాన్ని రూపొందించారు. భూసంస్కరణలు, పేదరిక నిర్మూలన, స్వపరిపాలనలకు పట్టం కట్టిన మండేలా నల్లజాతి ఉద్ధారకుడిగా చరిత్రలో నిలిచిపోయారు. 1998–99 మధ్య అలీనోద్యమం సెక్రెటరీ జనరల్‌గా విశిష్ట సేవలు అందించారు. రెండవ దఫా అధ్యక్షుడిగా సేవలు అందించడాన్ని ఇష్టపడకుండా తన పేరున ఒక ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి పేదరిక నిర్మూలన, హెచ్ఐవి–ఏయిడ్స్ వ్యతిరేక పోరాటాలు చేశారు.ఏ లాంగ్ వాక్ టు ఫ్రీడం – మండేలా జీవితం:

“అంతర్జాతీయ నెల్సన్ మండేలా దినోత్సవం” సందర్భంగా పేదరిక నిర్మూలన కేంద్రంగా అన్నదాన కార్యక్రమాలు, వృద్ధుల పట్ల ఆదరణ, యువతకు ప్రేరణాత్మక కార్యక్రమాలు, స్వచ్ఛంద సేవలు, పరిసరాల పరిశుభ్రత లాంటి కార్యక్రమాలు నిర్వహించవచ్చు. వర్ణ సమానత్వం, స్వేచ్ఛాయుత పౌర సమాజం, సమానావకాశాల కల్పన, సుహృద్భావ వాతావరణం, ప్రజాస్వామ్య పరిరక్షణ, అందరికీ అందుబాటులో విద్య లాంటి కనీస అంశాలకు అంకిత భావంతో సేవలు అందించిన నల్లజాతి వెలుగుల సూరీడు మండేలా నేటి యువతకు నిత్య ప్రేరణగా నిలుస్తూ, భవిష్యత్తుకు దారులు చూపే దారి దీపం అవుతున్నారు. “ఏ లాంగ్ వాక్ టు ఫ్రీడం” అనబడే పేరుతో ఆత్మకథను రాసిన మండేలాను “దక్షిణ ఆఫ్రికా గాంధీ”గా పిలవడం సముచితంగా వుంది. మండేలా 67 ఏండ్ల జీవితాన్ని ప్రేరణగా తీసుకొని 67 నిమిషాలు ప్రజాహిత సేవలో అందరం గడిపి ఆయనకు అసలైన నివాళి అర్పించాలి.

సామాజిక న్యాయమే ఊపిరిగా జీవించిన ప్రజాస్వామ్య జ్యోతి మండేలాను భారత రత్న, నోబెల్ శాంతి బహుమతి, దక్షిణాఫ్రికా జాతి పిత, జవహర్‌లాల్ నెహ్రూ అంతర్జాతీయ సయోధ్య పురస్కారం లాంటి 250కి పైగా పురస్కారాలు ఆయన్ని వరించి మురిసి పోయాయి. ప్రతిష్టాత్మక ‘మడిబా’ అనే బిరుదును పొందిన మండేలా 05 డిసెంబర్ 2013న తుది శ్వాస విడిచారు. గోదావరి గర్భం నుంచి ఉద్భవించిన ఈ నరసింహస్వామి విగ్రహం కేవలం ఒక రాతి శిల్పమో, నల్లరాతి నిర్మాణమో కాదు; అది తెలుగు నేల యొక్క అద్భుత శిల్పకళా చాతుర్యానికి, తరాల నాటి భక్తి సంస్కృతికి మరియు మన పూర్వీకుల నాగరికతకు అద్దం పట్టే అమూల్యమైన జాతీయ సంపద. ప్రతి శిల్పం వెనుక ఒక సామ్రాజ్యపు కథ ఉంటుంది, ఒక కళాకారుడి శ్వాస ఉంటుంది, ఒక యుగం నాటి సంస్కృతి దాగి ఉంటుంది. ఈ చారిత్రక వారసత్వాన్ని కాపాడుకోవడం, సంరక్షించి రాబోయే తరాలకు అందించడం కేవలం ప్రభుత్వ దేవాదాయ శాఖకో, పురావస్తు శాఖకో పరిమితమైన విధి కాదు; అది ప్రతి ఒక్క

> *దక్షిణ ఆఫ్రికా జాతి వివక్ష వ్యతిరేక పోరాటయోధుడు, న్యాయవాది, ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఏఎన్‌సి) నాయకుడు, దాణశీలి, ప్రజాసేవకుడు, ప్రజాస్వామ్యయుతంగా ఏర్పడిన దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వంలో తొలి నల్లజాతి దేశాధ్యక్షుడు (1994–99), 27 ఏండ్ల పాటు జైలు జీవితం అనుభవించిన అవిశ్రాంత నల్లజాతి ప్రతినిధి అయిన నెల్సన్ మండేలా పుట్టిన రోజు (18 జూలై 1918) సందర్భంగా ఐరాస చొరవతో ప్రతి ఏట 18 జూలై రోజున “అంతర్జాతీయ నెల్సన్ మండేలా దినం” లేదా “ఇంటర్నేషనల్ డే ఆఫ్ నెల్సన్ మండేలా”ను పాటించడం 18 జూలై 2010 నుంచి ప్రారంభం అయ్యింది.*

పౌరుడి, భక్తుడి ఉమ్మడి బాధ్యత. ధర్మపురి గోదావరి మాత తన గర్భంలో ఇంకా ఎన్నెన్నో చారిత్రక రహస్యాలను, నిగూఢ సత్యాలను దాచుకుందనే వాస్తవాన్ని ఈ నూతన ఆవిష్కరణ నిరూపించింది. ఆ రహస్యాలను శాస్త్రీయంగా ఛేదించి, వెలుగులోకి తెచ్చినప్పుడే భారతదేశ ఆధ్యాత్మిక, చారిత్రక పటంలో ధర్మపురి క్షేత్రం అత్యున్నత శిఖరాలపై విరాజిల్లడం ఖాయం.



మధుసూదన్ రెడ్డి
9949700037

# నిరాహారదీక్ష.. గొప్ప సంకల్పం

ప్రజాస్వామ్యంలో ఒక మనిషి ఆమరణ నిరాహార దీక్ష చేయడం అనేది సాధారణ రాజకీయ ఘటన కాదు. అది ఒక సమాజం నైతిక ఆరోగ్యాన్ని పరీక్షించే క్షణం. ఎందుకంటే, ఒక మనిషి తన శరీరాన్ని క్రమంగా మరణానికి అప్పగిస్తూ కూడా ఒక మాటను, ఒక డిమాండ్‌ను, ఒక ఆవేదనను వినిపించడానికి ప్రయత్నిస్తున్నాడంటే సమస్య కేవలం ఒక రాజకీయ వివాదం కాదు. అక్కడ సంభాషణ విఫలమైంది. వినాల్సిన స్వరం వినిపించబడ లేదు. ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రాథమిక బాధ్యత అయిన ‘వినడం’ అనే గుణాన్ని అది కోల్పోయింది. నేడు ప్రముఖ పర్యావరణ విద్యావేత్త సోనం వాంగ్‌చుక్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నప్పుడు నాకు కనిపిస్తున్నది ఆ వ్యక్తి ఆకలి కాదు, ఒక సమాజపు అంతరాత్మ. ప్రజాస్వామ్యంలో మాటకు తలుపులు మూసుకుపోయాయని ఒక పౌరుడు భావించినప్పుడు అతను తన శరీరాన్ని ఒక వాదనగా మార్చుకుంటాడు. ఆమరణ నిరాహార దీక్ష వెనుక ఉన్న విషాదం ఇదే. అది ఆహారాన్ని తిరస్కరించడం కాదు, తన ఆవేదనను నిర్లక్ష్యం చేసిన వ్యవస్థను ఎదుర్కొనే చివరి ప్రయత్నం. ఆకలి శరీరాన్ని బాధిస్తుంది.కానీ నిర్లక్ష్యం మనసుని వేధిస్తుంది. ఒక మనిషి తన సమస్యకు సమాధానం కోసం ఎదురుచూస్తూ తన స్వరం ఎక్కడా ప్రతిధ్వనించకపోతే అతను చేసిన డిమాండ్లకంటే వాటిపై కనిపించే ప్రభుత్వ మౌనమే పెద్దదిగా కనిపిస్తుంది. అక్కడే ప్రజాస్వామ్యం పరీక్షకు నిలబడుతుంది. ఎందుకంటే ప్రజాస్వామ్యం కేవలం ఓటు వేయడంలోనే కాదు. ప్రజల మాటలను వినడంలో కూడా జీవిస్తుంది. నేడు సోనం వాంగ్‌చుక్ ఆకలితో కూర్చున్నాడు. అయితే ఆయన పోరాటం అన్నం కోసం కాదు. అది ఒక సమాజపు భవిష్యత్తు కోసం మనిషి ఎంత దూరం వెళ్లగలడో చూపించే సంకల్పంగా మారింది. ఆయన శరీరం బలహీనపడుతున్న కొద్దీ ఒక ప్రశ్న బలపడుతుంది. ఆయన ఎన్ని రోజులు నిరాహార దీక్ష చేస్తాడన్నది కాదు.ఆయన లేవనెత్తిన డిమాండ్లకు సమాధానం ఎప్పుడు వస్తుందన్నది. ఆ ప్రశ్నకు సమాధానం ఎప్పుడు వస్తుందో కాలమే చెప్పాలి. కానీ, ప్రశ్న ఇంకొకటి ఉంది. ఒక పౌరుడు తన స్వరాన్ని వినిపించడానికి కాదు. వినిపించిన స్వరానికి సమాధానం పొందడానికి ఆమరణ నిరాహార దీక్ష వరకు వెళ్లాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? ఒక సమాధానంతో ముగియాల్సిన విషయం ఇంత తీవ్రమైన రూపాన్ని ఎందుకు దాల్చింది? అన్నదే.అలాంటి పరిస్థితులు ఒక్కసారిగా ఏర్పడవు. ప్రతి అధికారం కాలక్రమేనా తనకంటూ ఒక మానసిక తర్కాన్ని నిర్మించుకుంటుంది. ఆ తర్కం బలపడిన కొద్దీ డిమాండ్ లోని న్యాయం కంటే అందులోని సవాలే ఎక్కువగా కనిపిస్తుంది. అప్పుడు సమస్య న్యాయం వెనక్కి వెళ్లి అధికారపు ప్రతిష్ట ముందుకు వస్తుంది. సమాధానం ఇవ్వడం కంటే ఆలస్యం చేయడం సులభం అవుతుంది. మనిషి కంటే ఫైల్ ముఖ్యమవుతుంది. చివరికి అది ప్రజాస్వామ్యం మీదే ఒక ప్రశ్నగా నిలుస్తుంది. ఇక్కడి నుంచే అధికారం ఒక మౌన గోడను నిర్మించుకుంటుంది. ఆ గోడ రాళ్లతో కాదు. పదాలతో నిర్మితమవుతుంది. ‘పరిశీలనలో ఉంది’, ‘చర్చలు జరుగుతున్నాయి’ వంటి పదాలు కొన్నిసార్లు స్పందనలా వినిపించినా, ప్రజల దృష్టిలో అవే గోడకు ఇటుకలుగా కనిపిస్తాయి. వాంగ్‌చుక్ ఆమరణ నిరాహార దీక్ష విషయంలో కూడా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇలాంటి విమర్శనలనే ఎదుర్కొంటుంది. ఒక మనిషి ఇంత స్థాయిలో నిరసన వ్యక్తం చేస్తున్నప్పుడు అతని ఆందోళనను గుర్తించే కనీస రాజకీయ మర్యాద కూడా కనిపించడం లేదని భావన ప్రజల్లో పెరుగుతుంది. ఇక్కడ ప్రజలను కలవర పెడుతున్నది కేవలం వాంగ్‌చుక్ నిరాహార దీక్ష మాత్రమే కాదు. ఆ దీక్షకు అధికార వర్గం నుంచి కనిపిస్తున్న ప్రతిస్పందన కూడా. ఒకవైపు అతని ఆరోగ్యం క్షీణిస్తుంది అనే వార్తలు వస్తుంటే, మరోవైపు ఈ వివాదానికి కేంద్ర బిందువుగా ఉన్న మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజకీయ కార్యక్రమాలతో పాటు విందులు, వినోద కార్యక్రమాల్లో పాల్గొంటున్న దృశ్యాలు చర్చకు వస్తున్నాయి.రాజకీయంగా ఇందులో వివరణలు ఉండొచ్చు. కానీ ప్రజలు దృశ్యాలను కూడా చదువుతారు. ఒకవైపు ఆకలితో పోరాడుతున్న మనిషి, మరోవైపు కదలిక లేని అధికార ధోరణి ఈ వ్యత్యాసమే ప్రజల మనసుల్లో ఆందోళనతో పాటు అనుమానం కూడా కలిగిస్తుంది. అయితే ఇక్కడ ప్రశ్నించాల్సింది ప్రభుత్వాన్ని మాత్రమే కాదు. సమాజాన్ని కూడా. ఎందుకంటే ప్రతి ఆమరణ నిరాహార దీక్ష ముందు ఒక అధికారం ఉంటుంది.



> *ప్రజాస్వామ్యంలో ఒక మనిషి ఆమరణ నిరాహార దీక్ష చేయడం అనేది సాధారణ రాజకీయ ఘటన కాదు. అది ఒక సమాజం నైతిక ఆరోగ్యాన్ని పరీక్షించే క్షణం. ఎందుకంటే, ఒక మనిషి తన శరీరాన్ని క్రమంగా మరణానికి అప్పగిస్తూ కూడా ఒక మాటను, ఒక డిమాండ్‌ను, ఒక ఆవేదనను వినిపించడానికి ప్రయత్నిస్తున్నాడంటే సమస్య కేవలం ఒక రాజకీయ వివాదం కాదు. అక్కడ సంభాషణ విఫలమైంది.*

# దాతలకు సముచిత గౌరవం దక్కాలి



> *తిరుమల క్షేత్రంలో ఎన్నో దశాబ్దాలుగా వివిధ సేవా కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రత్యేక ట్రస్టులు విజయవంతంగా నడుస్తున్నాయి. సమాజంలో ఆకలితో అలమటించే వారికి అన్నం పెట్టే శ్రీవేంకటేశ్వర నిత్య అన్నప్రసాదం ట్రస్టు, పేద రోగులకు ఉచితంగా అత్యాధునిక వైద్య సేవలు అందించే ప్రాణదాన ట్రస్టు, బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని (బర్డ్) ఆసుపత్రి ట్రస్టు, సనాతన సంస్కృతికి మూలాలైన వేదాలను రక్షించే వేద పరిరక్షణ ట్రస్టు, విద్యాదాన ట్రస్టు మరియు హిందూ ధర్మంలో పవిత్రమైన గోవులను సంరక్షించే గోసంరక్షణ ట్రస్టు వంటివి ఇందులో ప్రధానమైనవి.*


భారతీయ సనాతన ధర్మానికి, ఆధ్యాత్మిక వైభవానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచే తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మరో చారిత్రాత్మక మార్పుకు శ్రీకారం చుట్టింది. కలియుగ వైకుంఠమైన తిరుమల క్షేత్రంలో శ్రీవేంకటేశ్వర స్వామివారి దర్శనం కోసం ప్రతిరోజూ వేలాది మంది, వార్షికంగా కోట్ల మంది భక్తులు తరలివస్తుంటారు.

భక్తులు తమ ఆరాధ్య దైవానికి సమర్పించే కానుకలు, విరాళాల రూపంలో లభించే ఆదాయంతో టీటీడీ ప్రపంచంలోనే అత్యంత సంపన్నమైన, ప్రతిష్ఠాత్మకమైన ధార్మిక సంస్థగా విరాజిల్లుతోంది. అయితే, కాలక్రమేణా దాతల సంఖ్య పెరగడం, విరాళాల వికేంద్రీకరణ సక్రమంగా లేకపోవడం వల్ల సామాన్య భక్తుల దర్శన వేళలపై తీవ్ర ప్రభావం పడుతోందనే ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో, భక్తుల రద్దీని నియంత్రించడంతో పాటు, విరాళాల నిర్వహణలో మరింత పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావాలనే సంకల్పంతో టీటీడీ పాలకమండలి నూతన డొనేషన్ స్కీములను ప్రవేశపెట్టింది. 2026 జూలై 14 అర్ధరాత్రి నుండి అమల్లోకి వచ్చిన ఈ నూతన విధానం, సాధారణ భక్తులకు ప్రాధాన్యం కల్పిస్తూ, వీఐపీ సంస్కృతిని క్రమబద్ధీకరించే ఒక విప్లవాత్మక అడుగుగా నిలుస్తోంది.తిరుమల క్షేత్రంలో ఎన్నో దశాబ్దాలుగా వివిధ సేవా కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రత్యేక ట్రస్టులు విజయవంతంగా నడుస్తున్నాయి. సమాజంలో ఆకలితో అలమటించే వారికి అన్నం పెట్టే శ్రీవేంకటేశ్వర నిత్య అన్నప్రసాదం ట్రస్టు, పేద రోగులకు ఉచితంగా అత్యాధునిక వైద్య సేవలు అందించే ప్రాణదాన ట్రస్టు, బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని (బర్డ్) ఆసుపత్రి ట్రస్టు, సనాతన సంస్కృతికి మూలాలైన వేదాలను రక్షించే వేద పరిరక్షణ ట్రస్టు, విద్యాదాన ట్రస్టు మరియు హిందూ ధర్మంలో పవిత్రమైన గోవులను సంరక్షించే గోసంరక్షణ ట్రస్టు వంటివి ఇందులో ప్రధానమైనవి.

ఈ ట్రస్టులకు లభించే నిధుల ద్వారానే ప్రతిరోజూ లక్షలాది మందికి ఉచిత అన్నప్రసాద వితరణ, వందలాది మంది విద్యార్థులకు ఉచిత విద్య, వేలాది మంది పేద రోగులకు శస్త్రచికిత్సలు అందుతున్నాయి. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ భారత ప్రభుత్వ డిజిటల్ సేవల పోర్టల్ ద్వారా ఈ–హుండీ, ఆన్‌లైన్ విరాళాల సౌకర్యాన్ని టీటీడీ ఇప్పటికే విస్తృతంగా అందుబాటులోకి తెచ్చింది. దీనివల్ల భక్తులు ఎక్కడి నుంచైనా స్వామివారి సేవల్లో భాగస్వాములు కావడానికి వీలు కలిగింది. అయితే, ఈ విరాళాల వెనుక దశాబ్దాలుగా నడుస్తున్న ఒక ప్రత్యేక లబ్ధి విధానం సామాన్య భక్తుల హక్కులకు కొంత మేర గండి కొడుతోందనే విమర్శలు వెల్లువెత్తాయి. గతంలో పెద్ద మొత్తంలో విరాళాలు ఇచ్చే దాతలకు కేటాయించే ప్రత్యేక విరా VIP దర్శనాలు, శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లు, వసతి గదులు, ఇతర విశేష సౌకర్యాలు కాలక్రమేణా విపరీతంగా పెరిగిపోయాయి. ప్రస్తుతం టీటీడీ అధికారిక గణాంకాల ప్రకారం వివిధ ట్రస్టులలో సుమారు 1.9 లక్షల మంది నమోదిత దాతలు ఉన్నారు. వీరిలో లక్ష రూపాయల నుండి కోటి రూపాయల వరకు విరాళాలు ఇచ్చిన వారు అత్యధిక సంఖ్యలో ఉండగా, కోటి రూపాయలకు పైగా సమర్పించిన దాతలు వందల సంఖ్యలో ఉన్నారు. దాతల సంఖ్య ఈ స్థాయిలో పెరిగినప్పుడు, వారికి జీవితకాలం పాటు ప్రతి ఏటా ప్రత్యేక దర్శన వసతులు కల్పించడం వల్ల వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లలో గంటల తరబడి వేచి ఉండే సామాన్య భక్తుల నిరీక్షణ సమయం మరింత ఎక్కువవుతోంది. ఈ అసమతుల్యతను తొలగించడానికి, దాతలందరికీ ఒకే విధమైన కఠినమైన నిబంధనలను వర్తింపజేస్తూ ఏకరీతి విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని పాలకమండలి నిర్ణయించింది.నూతన విధానం ప్రకారం, దాతలకు అందించే విరాళాల శ్రేణులను (Slabs) అత్యంత శాస్త్రీయంగా పునర్విభజించారు. గతంలో కొన్ని నిర్దిష్ట విరాళాలకు జీవితకాలం వర్తించే సౌకర్యాలను రద్దు చేస్తూ, వాటిని ఒక నిర్దిష్ట కాల పరిమితికి (ఉదాహరణకు ఐదేళ్లు లేదా పదేళ్లు) మాత్రమే పరిమితం చేశారు.

అలాగే దాతల కోటా కింద కేటాయించే ప్రత్యేక దర్శనాల సంఖ్యను హేతుబద్ధీకరించారు. దీని ద్వారా వీఐపీ బ్రేక్ దర్శనాలు మరియు ప్రత్యేక ప్రవేశ దర్శనాల సమయం తగ్గి, ఆ సమయాన్ని సర్వదర్శనం క్యూ లైన్లలో ఉండే సామాన్య భక్తులకు మళ్లించడానికి అవకాశం ఏర్పడింది. అయితే ఈ సంస్కరణల వల్ల పాత దాతలకు ఎలాంటి అన్యాయం జరగకుండా, జూలై 14 అర్ధరాత్రి కంటే ముందు విరాళాలు ఇచ్చిన వారికి పాత నిబంధనల ప్రకారమే సౌకర్యాలు కొనసాగుతాయని టీడీ స్పష్టం చేయడం వారి పట్ల ఉన్న గౌరవానికి నిదర్శనం.శ్రీవారిపై భక్తులకు ఉన్న అచంచలమైన విశ్వాసానికి, భక్తి ప్రపత్తులకు తిరుమల ఆదాయ వనరులే ప్రత్యక్ష సాక్ష్యాలు. హుండీ కానుకలు, ట్రస్టుల విరాళాలు, దేశవిదేశాల నుండి భక్తులు సమర్పించే బంగారం, వెండి, నగల రూపంలో స్వామివారి సంపద నిరంతరం పెరుగుతూనే ఉంది. ఇటీవల హైదరాబాద్‌కు చెందిన ఒక ప్రముఖ కార్పొరేట్ సంస్థ బర్డ్ ట్రస్టుకు రూ. 4.41 కోట్ల భారీ విరాళాన్ని అందించగా, మరొక సంస్థ రూ. 4.4 కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. వీటి అన్నింటికంటే మించి, 2026 జూలై 16వ తేదీన ఒక్క రోజులోనే ప్రపంచవ్యాప్తంగా ఉన్న 2,460 మంది దాతల నుండి రికార్డు స్థాయిలో సుమారు రూ. 96.98 కోట్ల విరాళాలు లభించాయి. టీటీడీ చరిత్రలోనే అత్యధిక ఏకదిన విరాళాలుగా ఇది సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ గణాంకాలను పరిశీలిస్తే, విరాళాల నిబంధనలను కఠినతరం చేసినప్పటికీ స్వామివారిపై భక్తులకున్న నిరుపమానమైన భక్తిశ్రద్ధలు ఏమాత్రం తగ్గలేదని, పైగా పారదర్శకత పెరుగుతుందనే నమ్మకంతో దాతలు మరింత ముందుకు వస్తున్నారని స్పష్టమవుతోంది.ఆధునిక సాంకేతిక విప్లవాన్ని ధార్మిక రంగంలో సమర్థవంతంగా వాడుకోవడంలో టీటీడీ ఎప్పుడూ ముందంజలో ఉంటుంది. ఇందులో భాగంగానే నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించడానికి మరియు హుండీ నిర్వహణలో మానవ ప్రమేయాన్ని తగ్గించడానికి "శ్రీవారి ముడుపు పత్రం" అనే వినూత్న డిజిటల్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ పద్ధతి ద్వారా భక్తులు ఆన్‌లైన్ లేదా డిజిటల్ వ్యాలెట్ల ద్వారా తమకు తోచిన మొత్తాన్ని విరాళంగా చెల్లించి, దానికి ప్రతిరూపంగా లభించే ముడుపు పత్రాన్ని సాంప్రదాయబద్ధంగా శ్రీవారి హుండీలో సమర్పించవచ్చు. దీనివల్ల భక్తులకు ముడుపు కట్టే ఆధ్యాత్మిక తృప్తి కలగడంతో పాటు, నాణేలు మరియు నోట్ల లెక్కింపులో జరిగే ఆలస్యం, భద్రతాపరమైన ఇబ్బందులు తొలగిపోతాయి. అలాగే నిత్య అన్నప్రసాదం వంటి మహత్కార్యాల కోసం సామాన్య మధ్యతరగతి భక్తులు సైతం తమ శక్తి కొలది చిన్న మొత్తాలలో (రూ. 10, రూ. 50, రూ. 100) డిజిటల్ రూపంలో విరాళాలు ఇచ్చేలా మొబైల్ యాప్‌లను ఆధునీకరించారు.

ఈ మొత్తం సంస్కరణల వెనుక ఉన్న అంతరార్థం విరాళాల సేకరణను తగ్గించడం కాదు, కేవలం విరాళాల ఆధారంగా దర్శన సౌకర్యాలను వ్యాపారీకరణ చేయకుండా నిరోధించడమే. దాతలు ఇచ్చే ప్రతి రూపాయి అత్యంత పారదర్శకంగా సమాజ సేవకు, ధర్మ ప్రచారానికి వినియోగించబడాలి మరియు దాతలకు సముచిత గౌరవం దక్కాలి. అదే సమయంలో దేవుని ముందు అందరూ సమానులే అనే ఆధ్యాత్మిక సూత్రానికి లోబడి, ఎన్నో ప్రయాసలకోర్చి కాలి నడకన, సుదూర ప్రాంతాల నుండి వచ్చే పేద భక్తులకు త్వరితగతిన దర్శనం భాగ్యం కలగాలి. విరాళాల సంస్కరణల ద్వారా విఐపి మరియు దాతల దర్శనాల సంఖ్య తగ్గినప్పుడు, ప్రతిరోజూ అదనంగా కొన్ని వేల మంది సామాన్య భక్తులకు దర్శన సమయం లభిస్తుంది.తిరుమల వంటి ప్రపంచ ప్రసిద్ధ క్షేత్రంలో తీసుకునే ప్రతి చిన్న నిర్ణయం కోట్లాది మంది భక్తుల సెంటిమెంట్లతో ముడిపడి ఉంటుంది. విరాళాల పథకాలలో తీసుకొచ్చిన ఈ నూతన మార్పులు భవిష్యత్తులో ఎలాంటి ఫలితాలను ఇస్తాయో వేచి చూడాల్సి ఉన్నప్పటికీ, పారదర్శకత, సామాజిక సమానత్వం, సామాన్య భక్తుల హితం అనే త్రివిధ సూత్రాల ఆధారంగా చేసిన ఈ ప్రయత్నం అభినందనీయం. శ్రీవారి సేవలో తరించాలనుకునే దాతల సంకల్పాన్ని గౌరవిస్తూనే, "దర్శనం ప్రతి భక్తుడి ప్రాథమిక హక్కు" అనే సత్యానికి కట్టుబడి టీటీడీ అమలు చేస్తున్న ఈ నూతన డొనేషన్ పాలసీ, రాబోయే రోజుల్లో దేశంలోని ఇతర పెద్ద దేవాలయాలకు, ధార్మిక సంస్థలకు ఒక దిక్సూచిగా, ఆదర్శవంతమైన నమూనాగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.



రామ కిష్టయ్య
సంగనభట్ల



# జాతీయం-అంతర్జాతీయం



## ఇస్రో శాస్త్రవేత్తల మూకుమ్మడి రాజీనామా




- వందమందికి పైగా నిర్ణయం
- దేశవ్యాప్తంగా చర్చనీయాంశం

**న్యూఢిల్లీ, జులై 17 (ఏ.ఎం.ఎస్):** గగన్‌యాన్, చంద్రయాన్4 లాంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులకు సంసిద్ధమవుతున్నవేళ భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)లో సీనియర్ శాస్త్రవేత్తల మూకుమ్మడి స్వచ్ఛంద రాజీనామా, పదవీవిరమణ నిర్ణయం కలకలం రేపుతోంది. ఇలా సీనియర్ల రాజీనామాలు ఇస్రోలో కొత్తేమీ కాకున్నా.. ఒకేసారి వందమందికి పైగా 'ఏ' గ్రూప్ శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు రాజీనామాకు సిద్ధం కావటం చర్చనీయాంశంగా మారింది. ఏడాది కాలంలో తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రం, బెంగళూరులోని యూఆర్ రావు అంతరిక్ష కేంద్రం, సతీశ్‌ధవన్ అంతరిక్ష కేంద్రం, ఇస్రో టెలిమెట్రీ, ఎన్ఆర్ఎస్‌సీతో పాటు దేశంలోని వివిధ ఇస్రో అనుబంధ కేంద్రాల నుంచి 120 మందికిపైగా సీనియర్ శాస్త్రవేత్తలు ఇటీవల స్వచ్ఛందంగా పదవీవిరమణ లేదా రాజీనామాలు చేశారు.

దీనిపై అంతరిక్షశాఖ (డీఓఎస్) సంయుక్త కార్యదర్శి (పర్సనల్) ఎస్.ఆర్.రాజశేఖర్ ఆయా సంస్థలకు అంతర్గతంగా ఆదేశాలు జారీ చేస్తూ గగన్‌యాన్ మిషన్‌తో పాటు చంద్రయాన్4, భారతీయ అంతరిక్ష కేంద్రం లాంటి ప్రాజెక్టుల్లో కీలక విభాగాల్లో పనిచేస్తున్నవారి రాజీనామాలను అనాలోచితంగా ఆమోదించవద్దని సూచించారు. ముఖ్యంగా 'ఏ' గ్రూప్ శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణుల రాజీనామాలపై చర్చించి డీఓఎస్ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. అలాగని రాజీనామాలను బలవంతంగా ఆపే ప్రయత్నం కూడా తగదని సూచించిన డీఓఎస్.. ఎస్‌జీఇంజినీర్లు, శాస్త్రవేత్తల కంటే దిగువ ర్యాంకులున్న వారి రాజీనామాలు కూడా పరిశీలించిన తర్వాతే ఆమోదించాలని ఆయా యూనిట్ల డైరెక్టర్లకు సూచించారు.

సామూహిక రాజీనామాలపై కేంద్ర శాస్త్ర సాంకేతికమంత్రి జితేంద్రసింగ్ స్పందిస్తూ ఇదంతా పాలన వ్యవహారానికి సంబంధించిన విషయమన్నారు. ఎంతోమంది వెళ్తుంటారు.. మరెందరో వస్తుంటారని వ్యాఖ్యానించారు. ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ స్పందిస్తూ ప్రతి సంస్థలోనూ ఇలాంటి సమస్య ఏదో ఒక సందర్భంలో ఎదురవుతుందని వ్యాఖ్యానించారు. కీలకమైన ప్రాజెక్టులపై రాజీనామాల ప్రభావం పడకుండా కొత్తవారికి ఆ బాధ్యతలు అప్పగించి జాగ్రత్తపడతామని హామీనిచ్చారు. అంతరిక్ష రంగంలో ప్రయివేటు సంస్థల భాగస్వామ్యం పెరగడమే ఈ వరుస రాజీనామాలకు కారణమన్న వాదన వినిపిస్తోంది. చంద్రయాన్3, ఆదిత్య ఎల్ 1 లాంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను విజయవంతం చేసిన ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ సోమనాథ్ ఇటీవల చెన్నైకి చెందిన అగ్నికుల్ కాస్మోస్ అంకుర సంస్థలో చేరడం చర్చగా మారింది.




## లీకేజీ కేసులో కీలక పరిణామం

- ప్రశ్నలను పొందేందుకు రూ.5 లక్షలు చెల్లింపు
- లీకైన వాటిలో 132 చేతిరాత ప్రశ్నలు

**న్యూఢిల్లీ, జులై 17 (ఏ.ఎం.ఎస్):** దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన నీట్‌యూజీ 2026 ప్రశ్నాపత్రం లీక్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. మహారాష్ట్రలోని లాతూర్‌కు చెందిన కోచింగ్ సెంటర్ యజమాని శివరాజ్ రఘునాథ్ మోటేగావంకర్ ఎన్‌టీఏ ప్రశ్నల రూపకల్పన కమిటీలో సభ్యుడిగా ఉన్న పి.వి కులకర్ణి నుంచి కెమిస్ట్రీ ప్రశ్నలను ముందుగానే పొందేందుకు రూ.5 లక్షలు చెల్లించినట్టు కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ).. ప్రత్యేక న్యాయస్థానానికి తెలిపింది. మోటేగావంకర్ బెయిల్ పిటిషన్‌కు వ్యతిరేకంగా దాఖలు చేసిన అఫిడవిట్‌లో సీబీఐ ఈ విషయాలను వెల్లడించింది. మోటేగావంకర్ కుమారుడు కులకర్ణి నిర్వహించే కోచింగ్ తరగతులకు హాజరవుతుండగా.. ఆ తరగతుల ద్వారానే ప్రశ్నలు అందినట్టు సీబీఐ ఆరోపించింది.దర్యాప్తులో భాగంగా మోటేగావంకర్ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న సీబీఐ.. అందులో 36 ఫోటోలను గుర్తించింది. వీటిలో ఐదు ఫోటోలు డూప్లికేట్లు కాగా మొత్తం 132 చేతిరాత కెమిస్ట్రీ ప్రశ్నలు ఉన్నాయని తెలిపింది. వీటిలో 111 ప్రశ్నలు ఎన్‌టీఏ రూపొందించిన నీట్‌యూజీ 2026 మాస్టర్ ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలతో సరిపోలినట్టుగా గుర్తించినట్టు వెల్లడించింది.

ఈ ప్రశ్నలను మోటేగావంకర్ స్వయంగా చేతిరాతతో నోట్ చేసుకున్నట్టు అనుమానిస్తున్న సీబీఐ.. ఫోన్ మెటాడేటా విశ్లేషణలో ఆ ఫోటోలు మే 3న జరిగిన పరీక్షకు దాదాపు పది రోజుల ముందే తీసినట్టు తేలిందని పేర్కొంది. అలాగే లీకైన ప్రశ్నలను పొందేందుకు చెల్లించినట్టు ఆరోపిస్తున్న రూ.5 లక్షల నగదును సహనిందితుడు మనోజ్ భగవన్‌రావ్ షిరురే సూచన మేరకు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపింది. నీట్ పశ్రాపత్రం లీక్ కేసులో ఇప్పటి వరకు 13 మందిని సీబీఐ అరెస్టు చేయగా.. వారందరూ ప్రస్తుతం జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు. ఈ ఏడాది మే 3న నిర్వహించిన నీట్‌యూజీ పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ ఆరోపణల నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) అదేనెల 12న పరీక్షను రద్దు చేసిన విషయం విదితమే. అనంతరం జూన్ 21న మళ్లీ పరీక్షను నిర్వహించింది.

## అమెరికా సైనికుల్ని కిడ్నాప్ చేయండి

- ఇరాన్ మాజీ మంత్రి మనుచెహర్ పిలుపు
- సంచలనంగా మారిన వ్యాఖ్యలు



**టెహ్రాన్, జులై 17:** అమెరికా ఇరాన్ తమ మధ్య కుదుర్చుకున్న ఒప్పందాన్ని పక్కకు బెట్టి మరీ భీకరదాడులకు పాల్పడుతున్నాయి. దీనికితోడు ఇరు దేశాల నేతలు సైతం చేస్తున్న వ్యాఖ్యలతో ఉద్రిక్తతలు రోజు రోజుకూ తీవ్రరూపం దాల్చుతున్నాయి. ఈ క్రమంలో వంద మంది అమెరికా సైనికులను కిడ్నాప్ చేయాలని ఇరాన్ విదేశాంగ మాజీ మంత్రి, పార్లమెంట్ సభ్యుడు మనుచెహర్ మొత్తకి పిలుపునిచ్చారు. పశ్చిమాసియాలోని అమెరికా మిలిటరీ స్థావరాలను ఆక్రమించి.. బంధించిన సైనికుల్ని ఇరాన్ తీసుకురావాలని సైన్యానికి సూచించారు. అమెరికాతో అవగాహనా ఒప్పందం ఒక మోసపూరిత ప్రణాళికగా అభివర్ణించారు. ''ఇస్లామాబాద్‌లో చర్చలు అంతా ఒక పథకం ప్రకారం అమెరికా పన్నిన కుట్ర. రెండూ మూడ్రోజుల్లో తమ ప్రణాళికను పూర్తిచేసి, ఇస్లామిక్ రిపబ్లిక్‌కు ముగింపు పలికేస్తామని భావించారు. కానీ పూర్తిగా విఫలమయ్యారు'' అని ఆయన విమర్శలు చేశారు. ఇరాన్‌పై దాడి చేసినందుకు ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు,

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌పై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన ఖర్గ్ ఐలాండ్‌ను సీజ్ చేస్తామని యూఎస్ హెచ్చరికలు చేస్తోంది. ఈ నేపథ్యంలో మనుచెహర్ ఈ తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

## అమెరికాలో హైదరాబాద్ వాసిపై దాడి

- ఆస్పత్రిలో బాధితుడు
- ఖండించిన ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ



**న్యూయార్క్, జులై 17:** అమెరికాలోని యుటా రాష్ట్రంలో హైదరాబాద్‌లోని టోలీచౌకికి చెందిన సోహైల్ ఉద్దీన్(38)పై ఆగంతకుడు దాడికి పాల్పడ్డాడు. బాధితుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉపాధి కోసం అమెరికా వెళ్లిన సోహైల్.. భార్య, ఇద్దరు పిల్లలతో రెండేళ్లుగా యుటా రాష్ట్రంలోని సాల్ట్‌లేక్ కౌంటీలో నివాసముంటున్నారు. వెస్ట్‌వ్యాలీ సిటీలోని ఓ మాల్‌లో పనిచేస్తున్నాడు. ఈ నెల 14న విధుల్లో ఉన్న సమయంలో మాల్‌కు వచ్చిన ఓ దుండగుడు 'నువ్వు ఇండియన్‌వే కదా' అంటూ విచక్షణారహితంగా కత్తితో పొడిచాడు. స్థానికులు సోహైల్‌ను రక్షించి ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు నిందితుడిని పట్టుకొని అరెస్టు చేశారు. టోలిచౌకిలోని సోహైల్ ఇంట్లో అతని తల్లి మాత్రమే ఉంటున్నారు.

ఈ ఘటనపై అధికారులు, బాధితుడి కుటుంబీకులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నామని, సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని భారత కాన్సులేట్ పేర్కొంది. మైనారిటీలపై ఎక్కడపడితే అక్కడ దాడులు జరుగుతున్నాయని మజ్లిస్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ఆరోపించారు. బాధిత యువకుడి వద్దకు కుటుంబసభ్యులు చేరుకునేందుకు అత్యవసర వీసా మంజూరు చేయించాలని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జయశంకర్‌కు విజ్ఞప్తి చేసినట్లు మజ్లిస్ బచావో తెహ్రీక్ అధికార ప్రతినిధి అమ్జదుల్లా ఖాన్ పేర్కొన్నారు.

## ఐదు కొత్త బిల్లులు సిద్ధం

- పార్లమెంటు వర్షా కాల సమావేశాల్లో ప్రతిపాదన
- ఎంపీల కోసం కొత్త మార్గదర్శకాలు రూపొందించిన కేంద్రం



**న్యూఢిల్లీ, జులై 17(ఏ.ఎం.ఎస్):** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈనెల 20 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న బిజినెస్ లిస్ట్‌ను లోక్‌సభ సెక్రెట రీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్ గురువారం విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం ఐదు కొత్త బిల్లులను ప్రవేశపెట్టనుంది. వీటితో ఇప్పటికే లోక్‌సభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులను కూడా ఆమోదించుకునేందుకు జాబితా చేసింది. విదేశీ విరాళాల నియంత్రణ (ఎఫ్‌సీఆర్ఏ) సవరణ బిల్లును ఈ సమావేశాల్లో చర్చించి.. ఆమోదం తెలపనుంది. ఉభయ సభల సంయుక్త కమిటీ పరిశీలనలో ఉన్న 'వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు'ను కూడా ఆమోదించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఆదాయ పన్ను సవరణ బిల్లు (ఆర్డినెన్స్ స్థానంలో), సుప్రీం కోర్టు (న్యాయమూర్తులు సంఖ్య) సవరణ బిల్లు (ఆర్డినెన్స్ స్థానంలో), జనన, మరణాల రిజిస్ట్రేషన్ సవరణ బిల్లు, జాతీయ గౌరవానికి అవమానాలను నివారించే (సవరణ) బిల్లు, సూక్ష్మ, చిన్న అండ్ మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి (సవరణ) బిల్లు వంటి కొత్త బిల్లులను కూడా ఈ సమావేశాల్లో తీసుకురానుంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను 33 నుంచి 37కి పెంచేందుకు చట్ట సవరణ చేయనుంది. గ్లోబల్ మార్కెట్ ఒడిదుడుకుల నేపథ్యంలో ఆదాయపు పన్ను చట్టంలో సవరణలు చేపట్టనుంది. జనన, మరణాల ఆలస్యం రిజిస్ట్రేషన్ల నిబంధనలను మరింత కఠినతరం చేయనుంది. జాతీయ గౌరవానికి భంగం కలిగించడాన్ని నిరోధించే చట్టానికి మరికొన్ని సవరణలు చేయనుంది. ఎంఎస్ఎంఈ రంగంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఆలస్యపు చెల్లింపుల పరిష్కారం కోసం సవరణలు చేయనుంది. రాష్ట్రాలు సొంతంగా ఎంఎస్ఎంఈ ఫెసిలిటేషన్ కౌన్సిళ్లను ఏర్పాటు చేసుకునేలా చట్ట సవరణ చేయనుంది. ఆగస్టు 13 తో ఈ వర్షాకాల సమావేశాలు ముగుస్తాయి.

వర్షాకాల సమావేశాల్లో ఎంపీల కోసం సరికొత్త మార్గదర్శకాలను లోక్‌సభ సచివాలయం జారీ చేసింది. ముఖ్యంగా సభలో ప్రజాప్రతినిధుల వ్యక్తిగత గోప్యతను కాపాడటంతో పాటు పార్లమెంటు అంతర్గత భద్రతను మరింత బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా.. సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆధునిక ఎలక్ట్రానిక్ పరికరాలపై సచివాలయం పూర్తిస్థాయి ఆంక్షలు విధించింది. సభా రికార్డులకు భిన్నంగా రహస్యంగా చిత్రాలు తీయడం, వీడియోలు రికార్డ్ చేయడం వంటి అనధికారిక చర్యలకు ఆస్కారం లేకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. డిజిటల్ భద్రతా ప్రమాణాల దృష్ట్యా సభలోకి ప్రవేశించే ప్రతి ఒక్కరూ ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. నూతన ఆదేశాల ప్రకారం.. సభలోకి స్మార్ట్ వాచీలు, స్మార్ట్ కళ్లద్దాలు, పెన్ కెమెరాల వంటి ఎలాంటి నిఘా ఆధారిత గ్యాడ్జెట్లనూ అనుమతించరు. పార్లమెంట్ ఆవరణలో ధర్నాలు, రాజకీయ నిరసనలు చేపట్టడంపై పూర్తి నిషేధం విధించారు. అలాగే సభా సమయాన్ని, వాతావరణాన్ని దెబ్బతీసేలా ప్లకార్డులు ప్రదర్శించడం, ఆయుధాలు తీసుకురావడం వంటి చర్యలను పూర్తిగా నిరాకరించారు. వీటితో పాటు పార్లమెంటు పరిధిలో ఎలాంటి మతపరమైన కార్యక్రమాలు లేదా పూజలు నిర్వహించకూడదని స్పష్టం చేస్తూ, సభా మర్యాదలను, శాంతిభద్రతలను కాపాడేందుకు ఎంపిలందరూ సహకరించాలని లోక్‌సభ సచివాలయం కోరింది.

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న సవరించిన డీలిమిటేషన్ బిల్లుపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ప్రధాని మోడీకి ఆయన లేఖ రాశారు. బిల్లును సభలో ప్రవేశపెట్టే ముందు పార్టీలకు వాటిని పూర్తిగా పరిశీలించే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో కూడా డీలిమిటేషన్ ప్రతిపాదనలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి పలుమార్లు లేఖలు రాసినా స్పందన రాలేదని ఖర్గే గుర్తు చేశారు. తమ అభ్యర్థనలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని అన్నారు. ఏప్రిల్ 17న లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు 2026కు అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ లభించకపోవడంతో అది ఆమోదం పొందలేదని గుర్తు చేశారు. ఇప్పుడు అదే బిల్లును సవరించి వర్షాకాల సమావేశాల్లో మళ్లీ తీసుకురానున్నట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సవరించిన డీలిమిటేషన్ ప్రతిపాదనలు, అనుబంధ అంశాలపై అన్ని రాజకీయ పార్టీలతో చర్చించాలని ఖర్గే కోరారు. బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే ముందు వాటిని అధ్యయనం చేసేందుకు తగిన సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. డీలిమిటేషన్ బిల్లు2026, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు2026 కూడా ఏప్రిల్‌లో లోక్‌సభలో ఆమోదం పొందలేదు. ఈ ప్రతిపాదనల ప్రకారం లోక్‌సభ స్థానాల సంఖ్యను 850కు పెంచనున్నారు.

## రక్త పిపాసి అమెరికా

- ఇరాన్‌పై విరుచుకుపడుతున్న అగ్రరాజ్య దళాలు
- అడ్డుకుంటున్న ఐఆర్‌జీసీ సేనలు



**వాషింగ్టన్, జులై 17:** ట్రంప్ సేనలు ఇరాన్ పై విరుచుకుపడుతున్నాయి. అంతే దీటుగా టెహ్రాన్ తిప్పికొడుతోంది. వారి ఆర్థిక మూలాలపై దెబ్బ కొట్టడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నా.. ఐఆర్ జీసీ సేనలు అడ్డుకుంటున్నాయి. ఇప్పటికే ఇరాన్ లోని వంతెనలను యూఎస్ కూల్చేస్తోంది. జనావాసాలపై దాడిని ముమ్మరం చేసింది. తాజాగా అహ్వాజ్ లోని పిల్లల ఆస్పత్రిపై దాడికి దిగింది. దీంతో అప్రమత్తమైన ఇరాన్ సైన్యం పిల్లల క్యాన్సర్ ఆస్పత్రిని ముందుగానే ఖాళీ చేయించాల్సి వచ్చిందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి తెలిపారు. భారీగా ప్రాణనష్టం జరగకుండా చూడగలిగామని చెప్పారు.

దాడులు, ప్రతి దాడులతో పశ్చిమాసియా వణికిపోతోంది. ఇరాన్‌లోని పలు లక్ష్యాలపై అమెరికా దాడులు చేయగా ఇరాన్ కూడా గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించింది. ఇరాన్ నౌకాదళానికి, రివల్యూషనరీ గార్డులకు చెందిన కీలక స్థావరాలు ఉన్న ఓడరేవు పట్టణం బందర్ అబ్బాస్‌పై బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకూ అమెరికా దాడులు కొనసాగాయి. ఇరాన్ ఓడరేవులపై తాను విధించిన దిగ్బంధనాన్ని పట్టించుకోకుండా హోర్ముజ్‌లో ప్రయాణిస్తూ ఇరాన్‌లోని ఖర్గ్ దీవి వైపు వెళుతున్న ఓ చమురు ట్యాంకర్‌పై అమెరికా వైమానిక దళం హెల్‌ఫైర్ క్షిపణులను (గగనతలం నుంచి భూమి పైకి ప్రయోగించేవి) ప్రయోగించింది. ఇవి చమురు ట్యాంకర్ చిమ్నీని తాకాయి. హెల్‌ఫైర్ క్షిపణి లేజర్ కిరణాలను అనుసరించి లక్ష్యాలను ఛేదిస్తుంది. తాజా దాడులలో తొలిసారిగా ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై కూడా అమెరికా గురి పెట్టింది. అహ్వాజ్‌లోని క్యాన్సర్ ఆస్పత్రి సమీప ప్రాంతాలపై క్షిపణులు పడ్డాయి. పెద్ద ఎత్తున శబ్దాలు రావడంతో రోగులు, వారి బంధువులు ప్రాణభయంతో పరుగులు తీశారు. బందర్ అబ్బాస్‌తో పాటు రస్క్, ఛాబహార్, అహ్వాజ్, కొనారక్, సిరిక్, ఖెష్మ్ సహా పలు నగరాలలో పేలుళ్లు సంభవించాయి.

బాలిస్టిక్ క్షిపణుల తయారీకి, అంతరిక్ష కార్యక్రమానికి కేంద్రమైన సెమ్నమ్ రాష్ట్రంలో కూడా పేలుళ్లు జరిగాయి. ఖెష్మ్, బందర్ ఇమామ్ ఖొమైనీ, బుషెహర్ సహా పలు దక్షిణ ప్రాంతాలలో సైతం పేలుడు శబ్దాలు వినిపించాయి. బుషెహర్‌లో పౌర అణు కేంద్రం ఉన్న విషయం తెలిసిందే. ఖెష్మ్‌లోని ఓ పారిశ్రామిక కేంద్రం దెబ్బతింది. టెహ్రాన్‌కు నైరుతి దిశగా 250 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖాన్‌దాబ్‌లో కనీసం రెండు పేలుళ్లు జరిగాయని ప్రెస్ టీవీ తెలిపింది. అమెరికా దాడులను ఎదుర్కోవడానికి టెహ్రాన్‌లోని గగనతల రక్షణ వ్యవస్థలను ఇరాన్ క్రియాశీలకం చేసింది. అమెరికా దాడులు ఉధృతం కావడంతో హోర్ముజ్‌లో ప్రయాణిస్తున్న నౌకలలో సిబ్బందిని ఉంచవద్దని ఇరాన్ ఆదేశాలు జారీ చేసింది. నౌకలలో పనిచేసే సిబ్బందిని సరఫరా చేసే దేశాలలో భారత్ మూడో స్థానంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా సుమారు మూడు లక్షల మంది భారతీయ నావికులు, సిబ్బంది, ఇంజినీర్లు నౌకలలో పని చేస్తున్నారు. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ హోర్ముజ్‌లో ప్రయాణించే నౌకలలో భారతీయుల సేవలను ఉపయోగించుకోవద్దని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ ఓ ప్రకటనలో ఆదేశించింది. గత మూడు రోజుల వ్యవధిలో ఇద్దరు భారతీయ సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. కాగా హోర్ముజ్‌లో వ్యూహాత్మక ప్రదేశమైన గ్రేటర్ తన్బ్ దీవిలోని ఇరాన్ రక్షణ, క్షిపణి కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని అమెరికా దళాలు దాడి చేశాయి. సిస్తన్‌బలూచిస్తాన్ రాష్ట్రంలో ఇరాన్ 388వ ఇన్‌ఫాంట్రీ బ్రిగేడ్ బ్యారక్స్‌పై కూడా దాడి జరిగింది. ఈ దాడిలో సైనికులు సహా ఏడుగురు చనిపోయారు.

### చర్చల ఆలోచనే లేదు : ఇరాన్

అమెరికాతో చర్చలను తిరిగి ప్రారంభించే ఆలోచన ఏదీ లేదని ఇరాన్ విదేశాంగ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘై స్పష్టం చేశారు. అమెరికా సైనిక దాడుల నుంచి దేశాన్ని కాపాడుకోవడం పైనే ప్రస్తుతం దృష్టి పెట్టామని ఆయన చెప్పారు. అమెరికాతో కుదుర్చుకున్న ఎంఓయూకు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఇక ఎంత మాత్రం లేదని తెలిపారు. ఇరాన్‌ను చర్చల వేదిక వద్దకు రప్పించేందుకే దాడులు చేస్తున్నామంటూ అమెరికా చేస్తున్న వాదనను ఆయన తోసిపుచ్చారు. ఎంఓయూలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో అమెరికా విఫలమైందని, అందుకే తామిచ్చిన హామీలపై పునరాలోచన చేస్తున్నామని చెప్పారు. ఎంఓయూ అమలుపై అమెరికాకు విశ్వాసం లేదని విమర్శించారు. తమ ప్రతిఘటన చర్యలకు ఇరాన్‌లో పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోందని అంటూ అమెరికా సైనిక చర్యకు తగిన విధంగా జవాబిచ్చేందుకు తమ సాయుధ దళాలు సర్వసన్నద్ధంగా ఉన్నాయని బాఘై తెలిపారు.

ఇరాన్ కూడా ఏ మాత్రం వెనకడుగు వేయకుండా అమెరికా లక్ష్యాలపై దాడులు చేసింది. బహ్రైన్, కువైట్, జోర్డాన్‌పై విరుచుకుపడింది. జోర్డాన్‌లోని అమెరికా సైనిక కమ్యూనికేషన్ వ్యవస్థలు, ఇంధన నిల్వ కేంద్రాలపై కామికజ్ డ్రోన్లను ప్రయోగించింది. ఇరాన్ వైపు నుంచి వచ్చిన ఎనిమిది క్షిపణులను కూల్చేశామని జోర్డాన్ సైన్యం తెలిపింది. కువైట్, బహ్రైన్‌లోని అమెరికా స్థావరాలలో ఉన్న రాడార్, రక్షణ వ్యవస్థలపై ఇరాన్ దాడులు చేసింది. కువైట్‌లోని అలీ అల్ సలేం స్థావరంలో ఉన్న అమెరికా రాడార్ వ్యవస్థలు, పాట్రియాట్ రక్షణ వ్యవస్థలు, ఇంధన ట్యాంకులపై దాడులు జరిగాయి. ఇదే స్థావరంలోని సీరామ్ ముందస్తు హెచ్చరికల రాడార్ పైన,

అమెరికా సైనికులు సమావేశమయ్యే ప్రదేశం పైన దాడి చేశామని రివల్యూషనరీ గార్డులు తెలిపారు. బహ్రెయిన్‌లో షేక్ ఇసా స్థావరంలోని కమ్యూనికేషన్‌రాడార్ వ్యవస్థలు కూడా ఇరాన్ □దాడికి గురయ్యాయి. తమ దేశంలోని మౌలిక సదుపాయాల జోలికి వస్తే చూస్తూ ఊరుకోబోనని, అమెరికా ప్రాంతీయ భాగస్వామ్య దేశాలలోని మౌలిక సదుపాయాలను ధ్వంసం చేస్తానని ఇరాన్ హెచ్చరించింది. గల్ఫ్ ప్రాంతంలోని అన్ని మౌలిక సదుపాయాలను నామరూపాలు లేకుండా చేస్తామని ఇరాన్ సైనిక ప్రతినిధి ఇబ్రహీం జోల్ఫఘరీ చెప్పారు. హోర్ముజ్ ఓ రెడ్ లైన్ అని, దానిలో అమెరికా జోక్యాన్ని ఎప్పటికీ అనుమతించబోమని స్పష్టం చేశారు.

## ఐదుగురు ఉగ్రవాదుల అరెస్టు



- విచారణ వేగవంతం

**గాంధీనగర్, జులై 17(ఏ.ఎం.ఎస్):** దేశవ్యాప్తంగా ఉగ్రవాద అణచివేత చర్యలను వేగవంతం చేసిన గుజరాత్ పోలీసుల యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్), పాకిస్థాన్ కేంద్రంగా నడుస్తున్న నిషేధిత జైషే మహమ్మద్ స్లీపర్ సెల్ టెర్రర్ మాడ్యూల్‌ను విజయవంతంగా ఛేదించింది. గుజరాత్‌లోని వివిధ జిల్లాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించి ఐదుగురు అనుమానిత ఉగ్రవాదులను భద్రతా సంస్థలు అదుపులోకి తీసుకున్నాయి. బిలాల్ అబిద్ షేరా, మహమ్మద్ అయూబ్ కడివాల్, మహమ్మద్ షఫీ ముఖి, మహమ్మద్ హసన్ కరాడియా, మహమ్మద్ సునాసరగా వీరిని గుర్తించారు. ఈ ఐదుగురు నిందితులకు స్థానిక న్యాయస్థానం జూలై 24 వరకు పోలీసు కస్టడీ విధించడంతో.. జాతీయ, రాష్ట్ర నిఘా సంస్థలు విచారణను మరింత ముమ్మరం చేశాయి.

## సర్‌పై సుప్రీం సంచలన వ్యాఖ్యలు

- పౌరసత్వాన్ని నిర్ణయించే అధికారం ఈసీకి లేదని స్పష్టీకరణ
- ఓటరు జాబితాలో పేరు లేకుంటే పౌరసత్వం పోదని తేల్చిచెప్పిన కోర్టు

**న్యూఢిల్లీ, జులై 17(ఏ.ఎం.ఎస్) :** పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం సంచలన వ్యాఖ్యలు చేసింది. పౌరసత్వాన్ని నిర్ణయించే అధికారం ఎన్నికల కమిషన్‌కు లేదని, ఓటర్ల జాబితాపై మాత్రం దానికి అథారిటీ ఉంటుందని స్పష్టం చేసింది. ఓటరు జాబితాలో పేరు లేనంత మాత్రం పౌరసత్వం పోదని తేల్చిచెప్పింది. బెంగాల్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ప్రత్యేక ట్రిబ్యునల్స్ వారి అప్పీళ్లను తిరస్కరించిన తర్వాత ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించిన వ్యక్తులకు ప్రభుత్వ పథకాల కింద లభించే సంక్షేమ ప్రయోజనాలను నిలిపివేయకూడదని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ వి మోహన్‌ల ధర్మాసనం... కేంద్ర ఎన్నికల సంఘం, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి నోటీసు జారీచేసింది. ఈ వ్యవహారంపై జులై 25లోపు విచారణ జాబితా చేసే అవకాశం ఉందని పేర్కొంది. ప్రసేన్‌జిత్ బోస్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌లో, ఓటర్ల జాబితా నుంచి పేరు తొలగించినంత మాత్రాన, ప్రజా పంపిణీ వ్యవస్థ, అన్నపూర్ణ పథకం, ఆర్థిక, సామాజిక ప్రయోజనాలు అందించే ఇతర సంక్షేమ పథకాల నుంచి మినహాయించకూడదని వాదించారు. పిటిషనర్ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణన్.. ప్రత్యేక ట్రిబ్యునళ్ల ముందు సుమారు 34 లక్షల అప్పీళ్లు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, అయితే మీడియా నివేదికల ప్రకారం ఇప్పటివరకు కేవలం 38,000 అప్పీళ్లపై మాత్రమే తీర్పు వెలువడిందని తెలిపారు. అప్పీళ్లను విచారించేందుకు కేవలం 19 ట్రిబ్యునళ్లు మాత్రమే ఉన్నాయని, వాటిలో ఇద్దరు న్యాయమూర్తులు ఇప్పటికే రాజీనామా చేశారని కూడా ఆయన పేర్కొన్నారు. ఓటర్ల జాబితా నుంచి తొలగింపు వల్ల కలిగే పరిణామాలను ప్రస్తావిస్తూ.. ప్రభావితమైన వారు ప్రజా సంక్షేమ పథకాలు, హక్కులకు దూరమవుతున్నారని శంకరనారాయణన్ వాదించారు. ''ప్రస్తుతం ఓటర్ల జాబితా నుంచి పేరు తొలగించడం వల్ల ఎదురయ్యే పరిణామాలు... రేషన్, అన్నపూర్ణ పథకం, కుల ధ్రువీకరణ పత్రాలు, వెరిఫికేషన్‌పై పడుతున్నాయి" అని ఆయన కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. అంతేకాదు, వారి పౌరసత్వ స్థితికి సంబంధించిన సమస్యలు తుది పరిష్కారం కాకముందే ప్రయోజనాలను కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన అన్నారు.ప్రస్తుతం ఓటర్ల జాబితా నుండి పేరు తొలగించడం వలన ఎదురయ్యే పరిణామాలు... రేషన్, అన్నపూర్ణ పథకం,



కుల ధృవీకరణ పత్రాలు మరియు వెరిఫికేషన్‌లపై పడుతున్నాయి," అని ఆయన కోర్టుకు సమర్పించారు. అంతేకాకుండా, వారి పౌరసత్వ స్థితికి సంబంధించిన సమస్యలు తుది పరిష్కారానికి నోచుకోకముందే ప్రజలు ఈ ప్రయోజనాలను కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి జస్టిస్ బాగ్చీ స్పందిస్తూ, బీహార్ 'ప్రత్యేక ముమ్మర సవరణ' ప్రక్రియకు సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు ఇప్పటికే ఈ అంశంపై స్పష్టతనిచ్చిందని పేర్కొన్నారు. "మాకు ఈ విషయంపై అవగాహన ఉంది. మా బీహార్ తీర్పులో మేము ఒక విషయాన్ని స్పష్టం చేశాము; ఓటింగ్ హక్కులపై ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకున్నంత మాత్రాన, అది పౌరసత్వాన్ని నిర్ధారించలేదని స్పష్టం చేశాం.

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## కస్తూర్బా బాలికల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే



**చర్ల/ భద్రాచలం, జూలై 17 : (వుదయం ప్రతినిధి)**

భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు శుక్రవారం చర్ల మండల పర్యటనలో భాగంగా చర్లలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలోని సౌకర్యాలను పరిశీలించారు. డిసిసి ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళి ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటనలో విద్యార్థినులకు అందిస్తున్న పోషకాహారం, తాగునీరు, పారిశుద్ధ్యం, భద్రత, వసతి తదితర అంశాలను ఎమ్మెల్యే క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, పాఠశాలలో ఎలాంటి లోపాలు లేకుండా అన్ని సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన వసతి, పౌష్టికాహారం, సురక్షితమైన తాగునీటి సదుపాయం కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినులతో ఆప్యాయంగా ముచ్చటించిన ఎమ్మెల్యే వారి విద్యాభ్యాసం, ఆరోగ్యం, వసతి, ఇతర సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్యార్థినులకు సూచించారు.పాఠశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ పరిటాల వెంకటరమణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్ నాయుడు, సీనియర్ నాయకులు బ్రహ్మానందరెడ్డి, లంకరాజు, సీతాపతిరాజు, సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## మక్కల నిల్వలతో లక్కపురుగుల బెడద.. కల్లెడ గ్రామస్థుల ఆందోళన..

**- సొసైటీ గోదాంలో ధాన్యం నిల్వలను వెంటనే కాళీ చేయించాలి**

**జిల్లా కలెక్టర్‌కు గ్రామస్థుల మొర..**




**పర్వతగిరి/ వరంగల్ జిల్లా, జులై 17 (వుదయం ప్రతినిధి ):**

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలోని సహకార సంఘం (సొసైటీ) గోదాంలో మక్కల బస్తాలను నిల్వ చేయడంతో తీవ్ర లక్కపురుగుల సమస్య నెలకొని, చుట్టుపక్కల నివసిస్తున్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థుల కథనం ప్రకారం, ఈ గోదామును వాస్తవానికి ఎరువుల బస్తాల నిల్వ కోసం నిర్మించారు. గతంలో ఇదే గోదాంలో రైస్ మిల్లు నిర్వహించాలని ప్రయత్నించగా, కాలుష్యం, అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని స్థానికుల అభ్యంతరాలతో ఆ ప్రతిపాదన నిలిచిపోయింది. అయితే ఈ ఏడాది మార్చి నెల నుంచి గోదాం లో పెద్ద ఎత్తున మక్కల బస్తాలను నిల్వ చేస్తున్నారని తెలిపారు. మక్కల నిల్వలను సక్రమంగా నిర్వహించక పోవడంతో లక్కపురుగులు విపరీతంగా పెరిగి సమీపంలోని ఇళ్లలోకి చేరుతున్నాయని, వంటగదులు, ఆహార పదార్థాలు, అన్నం పైనే కాకుండా ప్రజల శరీరాలపై కూడా పడుతున్నాయని గ్రామస్థు లు వాపోయారు. ఈ కారణంగా సుమారు 20 నుంచి 30 కుటుంబాలు ప్రశాంతంగా భోజనం చేయలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ సమస్యపై పలుమార్లు సొసైటీ సీఈఓ సురేష్ దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆరోపించారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి గోదాంలో నిల్వ చేసిన మక్కలను తొలగించాలని, భవిష్యత్తులో ఆ గోదాంను కేవలం ఎరువుల బస్తాల నిల్వకే పరిమితం చేసి మక్కలు, వరి ధాన్యం వంటి నిల్వలు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ లేని ఎడల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించనున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

## చండూరులో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాలతో**

**రూ.3.26 లక్షల విలువైన సహాయం అందజేత**



**చండూరు, జూలై 17 (వుదయం):**

అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్థానిక ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు చండూరు మున్సిపాలిటీ పరిధిలోని పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) కింద మంజూరైన చెక్కులను గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్న పలువురు లబ్ధిదారులకు రూ.3.26 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథలు కలిసి లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరాలన్నదే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రధాన ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంలా మారిందని, వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ఈ నిధులు ఎంతో ఆసరాగా నిలుస్తాయన్నారు. మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, కోడి సుష్మ వెంకన్న, పట్టణ అధ్యక్షుడుఐతరాజు మల్లేష్కో ఆప్షన్ సభ్యులు ఖలీల్, ఏలే శీను, నల్ల సత్యనారాయణ, పన్నాల లింగయ్య, బొమ్మరబోయిన వెంకన్న, కన్నెబోయిన నాగరాజు , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు - పూల క్షేత్రాలు, ప్రభుత్వ బడుల్లో పర్యటన

**వైవిధ్య పంటలు సాగు చేయండి -**

**విద్యా ప్రమాణాలు పెంచండి: కలెక్టర్**

**సూర్యాపేట, జులై 17వుదయం ప్రతినిధి**



జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లాలోని తుంగతుర్తి, మద్దిరాల మండలాల్లో ఆకస్మికంగా పర్యటించారు. సూర్యా నాయక్ తండాలో పూల క్షేత్రాల పరిశీలనతుంగతుర్తి మండలం సూర్యా నాయక్ తండా లో రైతులు సాగు చేస్తున్న పూల క్షేత్రాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులు సాంప్రదాయ పంటల నుంచి లాభదాయకమైన వైవిధ్య పంటల వైపు అడుగులు వేయాలని ఆయన సూచించారు. పూల సాగు విధానం, పెట్టుబడి వ్యయం, మార్కెటింగ్ తదితర వివరాలను స్థానిక రైతులను అడిగి తెలుసుకున్నారు. వాణిజ్యపరమైన పూల సాగు ద్వారా రైతులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఉద్యానవన శాఖ అధికారుల ద్వారా రైతులకు డ్రిప్ ఇరిగేషన్, ప్రభుత్వ రాయితీలను సక్రమంగా అందించాలని సూచించారు. పూల మార్కెటింగ్ కు తగిన సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పోలుమల్ల ప్రభుత్వ బడుల్లో ఆకస్మిక తనిఖీ అనంతరం మద్దిరాల మండలం పోలుమల్ల గ్రామంలోని ప్రభుత్వ విద్యాసంస్థలను కలెక్టర్ సందర్శించారు. గ్రామంలోని జడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాల, ప్రీ–ప్రైమరీ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించి వారి విద్యా ప్రమాణాలను స్వయంగా పరీక్షించారు. ఉపాధ్యాయులు పాఠాలను బోధించే తీరును గమనించి, విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్యాబోధన అందేలా చూడాలని ఆదేశించారు. పాఠశాలల పరిసరాలు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణను పరిశీలించారు. వర్షాకాలం దృష్ట్యా పాఠశాలల ఆవరణల్లో గడ్డి, పొదలు పెరగకుండా, నీరు నిల్వ ఉండకుండా నిరంతరం శుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శులను, పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించి, నాణ్యమైన, పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందించాలని స్పష్టం చేశారు.ఈ పర్యటనలో సంబంధిత మండలాల తహసిల్దార్లు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతుల దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారానికే "భూముల రీ సర్వే" : కలెక్టర్

**నల్గొండ, 17.7.2026**



రైతుల దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారానికే "భూముల రీ సర్వే" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండలం, వద్దిపాముల గ్రామంలో భూ రీ సర్వే పై ఏర్పాటు చేసిన గ్రామసభకు హాజరయ్యారు.గ్రామంలో కొంత మంది రైతులు బాటలు, దారుల సమస్య, పట్టాలు లేకపోవడం భూమి ఉన్న కబ్జాలో లేకపోవడం వంటి సమస్యలను గ్రామ సభ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు భూములకు సంబంధించిన రికార్డులను అప్డేట్ చేస్తూ వస్తున్నప్పటికీ నక్ష, టీపన్ వంటి వాటిలో మార్పులు లేకపోవడం, అలాగే కాగితాలపై ఉన్నవారు క్షేత్రస్థాయిలో వారి భూములు తెలియకపోవడం, మోకాపై ఉన్నప్పటికీ సమస్యల వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయాలను ప్రభుత్వం గుర్తించి అలాంటి సమస్యలను పరిష్కరించేందుకు భూముల రీ సర్వే చేయిస్తున్నట్లు తెలిపారు. భూ రీ సర్వేలో భాగంగా రైతులకు సంబంధించిన ప్రతి కమతాన్ని సర్వే చేయడం జరుగుతుందని, ముందుగా సర్వే ద్వారా గ్రామానికి సంబంధించిన హద్దులను నిర్ణయించడం అనంతరం గ్రామ ఆస్తులను సర్వే చేస్తారని ,అలాగే వ్యవసాయేతర భూములను సర్వే చేస్తారని తెలిపారు.రైతులు, గ్రామస్థుల సమక్షంలో సర్వేయర్ ద్వారా వ్యవసాయ భూములను సర్వే చేయడం జరుగుతుందని తెలిపారు. పహానిలో ఎవరున్నారో పరిశీలిస్తూ సర్వే చేయడం జరుగుతుందని, అనంతరం ఆ రైతుకు ల్యాండ్ పార్సెల్ నెంబర్ ఇవ్వడం జరుగుతుందని, ఒక రైతుకు ఒకే పార్సల్ ఉండాల్సిన అవసరం లేదని, ఒక రైతుకు 3 లేదా 4 ల్యాండ్ పార్సిల్స్ ఉండొచ్చని, వీటన్నిటిని కలిపి భూదార్ నంబర్ కేటాయించడం జరుగుతుందన్నారు. భూదార్ ఆధారంగానే భూముల వివరాలు తెలుసుకోవచ్చని, ఈ నెంబర్ కేటాయింపు అనంతరం గ్రామంలో ముసాయిదా జాబితాను ప్రచురించడం జరుగుతుందని, దీనిపై అభ్యంతరాలను స్వీకరించి అనంతరం తుది జాబితాను తయారుచేసి ప్రకటించడం జరుగుతుందన్నారు. భూముల రీ సర్వే సందర్భంగా కోర్టు కేసులు, ఎఫ్ఐఆర్ కేసులు ,ఇవన్నీ కూడా ప్రదర్శించి ఎలాంటి సమస్యలు లేవని నిర్ధారించుకున్న తర్వాతే భూముల హద్దులు నిర్ణయించి మ్యాపు నక్ష ఇవ్వడం జరుగుతుందన్నారు .భూముల రీ సర్వే ద్వారా దీర్ఘకాలిక భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, అయితే గ్రామం =లోని రైతులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులందరూ సమన్వయంతో ఆలోచించి రిసర్వే త్వరితగతిన పూర్తి చేసుకునేందుకు సహకరించాలని కోరారు. ఈసర్వేద్వారా కొత్తసమస్యలు రాకూడదని ఎలాంటి తగాదాలు గ్రామాలలో తలెత్తకూడదని కోరారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, తహసిల్దార్ మాధవ రావు, సర్పంచు సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డి .శంకర్ రెడ్డి, ఎంపీడీవో రజిత, తదితరులు ఉన్నారు.

## వర్షాభావ పరిస్థితుల్లో కూరగాయల సాగుపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలి

**యాదాద్రి భువనగిరి జిల్లాతేది:17.07.2026**



శుక్రవారం కలెక్టరేట్ మిని మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలిసి మండల స్పెషల్ అదికారులతో, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులతో ఎల్ ని నో ఎఫెక్ట్ వలన జిల్లాలో వరి సాగు కు ప్రత్యన్మాయ పంటలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...వానాకాలం–2026లో ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదు అయిన నేపథ్యంలో వ్యవసాయ సాగులో ప్రయోజనకర పద్ధతులను, పంట మార్పిడి విధానాలను రైతులకు వివరించి లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాల్లో సాగవుతున్న పంటలపై మండలాల వారీగా రివ్యూ నిర్వహించారు.జిల్లాలో 50 శాతం వరకు వేరే పంటలు సాగు అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.జిల్లాలో మూసి పరివాహక ప్రాంతం ఎక్కువగా ఉండి అక్కడ వరి పంట కాకుండా వేరే పంటలు వేసే విధముగా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. హైద్రాబాద్ కి సరిహద్దు లో ఉన్న మండలాలు మార్కెటింగ్ అవకాశాలు ఉన్నాయి కాబట్టి కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, తదితర పంటలు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో ఆయిల్ ఫామ్ పంటలు 5 వేల ఎకరాలకు టార్గెట్ పెట్టాలని సంబంధిత అధికారులు సూచించారు. ఏ ఈ ఓ లు అందరు రైతు వేదికలల్లో రైతులకు ఎల్ ని నో ఎఫెక్ట్ పై అవగాహన కలిపించాలి, డ్రిప్ ఇరిగేషన్ పంటలు వేసేలా చూడాలి. వానాకాలం సాగుకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని అవి రైతులకు అందజేయాలన్నారు. రైతులకు జిల్లాల వారీగా విత్తనాల నిల్వలు, పంపిణీపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున రైతులు వరి వేయకుండా కూరగాయలు, పండ్ల పంటలు, రెడ్ గ్రామ్, ఆయిల్ ఫామ్స్ తదితర పంటలను రైతులు సాగు చేసుకునేలా మండల వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన లాభాదాయకం పంటలు సాగు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.మార్చి నెల నుంచి ఇప్పటి వరకు జిల్లాలో తక్కువ వర్షపాతం మాత్రమే నమోదైనందున, భూగర్భ జలాలపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉందన్నారు. రైతులకు కూరగాయల విత్తనాలు పంపిణీ చేసి రైతులు విత్తనాలు సద్వినియోగం చేసుకొని అదనపు ఆదాయం పొందే విధంగా కూరగాయల సాగును చేపట్టాలని కోరారు. రుతుపవనాలు ఆలస్యంగా ప్రారంభమయ్యే పరిస్థితుల్లో టమాటా, వంకాయ, మిరప, బెండ, మునగ, చిక్కుడు, గోరుచిక్కుడు,పాలకూర, సొరకాయ,కాకరకాయ,బీరకాయ,దోసకాయ వంటి పంటలకు అనువైన స్వల్పకాలిక, కరువును తట్టుకునే రకాలను సాగు చేయాలని తెలిపారు. ముఖ్యంగా టమాటా,వంకాయ పంటల్లో అంటుకట్టిన నారుమొక్కలను వినియోగించడం,విడతల వారీగా నర్సరీలను ఏర్పాటు చేయడం ద్వారా తేమ ఒత్తిడిని తగ్గించి మెరుగైన దిగుబడులు సాధించవచ్చన్నారు. అలాగే గట్లు–కాలువల పద్ధతి, ఎత్తైన మడులపై సాగు,బిందు సేద్యం,మైక్రో స్ప్రింక్లర్ విధానాలను అవలంబించడం ద్వారా నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచుకోవచ్చన్నారు. శాస్త్రీయ సూచనల మేరకు వినియోగించడం ద్వారా పంటల దిగుబడి, నాణ్యత మెరుగుపడుతుందని వివరించారు.విధులలో అలసత్వం వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమీక్షలో డిప్యూటీ కలెక్టర్లు సాత్విక్, కృతిక, జడ్పీ సీఈవో శోభారాణి, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి వెంకటరమణ, ఉద్యానవన శాఖ అధికారి , సంబంధిత శాఖల అధికారులు,మండల స్పెషల్ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళల ఆర్థిక సాధికారతకు భద్రగిరి మార్ట్ ఆదర్శం

**భద్రాచలం17/7/26 వుదయం ప్రతినిధి**

**భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్ సేవలు ప్రశంసనీయం:**

**చింతూరు ఐటీడీఏ పీవో శుభం నక్వాడ్**



ఆదివాసీ గిరిజన మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ చేపడుతున్న వినూత్న కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయని చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నక్వాడ్, ఐఏఎస్ కొనియాడారు. గిరిజన మహిళల శ్రమకు సరైన మార్కెట్ కల్పిస్తూ, వారి ఉత్పత్తులకు గుర్తింపు తీసుకురావడంలో భద్రగిరి మార్ట్ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు.శుక్రవారం చింతూరు ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన గిరిజన శిల్పకారుల ఎంపానెల్‌మెంట్ మేళాలో పాల్గొన్న ఆయన వివిధ మండలాల నుంచి వచ్చిన గిరిజన మహిళలు, శిల్పకారులు ఏర్పాటు చేసిన వెదురు కళాఖండాలు, తేనె, చిరుధాన్యాలు, అటవీ ఉత్పత్తులు, చేతిపనుల వస్తువులు, సాంప్రదాయ కళాకృతులు, సేంద్రీయ ఆహార పదార్థాల స్టాళ్లను పరిశీలించి వారితో ముచ్చటించారు. వారు స్వయంగా తయారు చేసిన ఉత్పత్తుల నాణ్యతను అభినందిస్తూ మరింత ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన మహిళలు ఎన్నో కష్టాలు పడి నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేస్తున్నప్పటికీ సరైన మార్కెటింగ్ సౌకర్యం లేక మధ్యవర్తుల చేతిలో నష్టపోతున్న పరిస్థితిని భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్ గుర్తించి భద్రగిరి మార్ట్ను ప్రారంభించడం ఎంతో అభినందనీయమన్నారు. దీని ద్వారా మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్డూలు, సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులు, తేనె, అటవీ ఉత్పత్తులు, వివిధ రకాల పచ్చళ్లు, తృణధాన్యాలు, నిత్యావసర సరుకులు నేరుగా వినియోగదారులకు చేరుతున్నాయని తెలిపారు.గిరిజన మహిళలు తయారు చేస్తున్న ప్రతి ఉత్పత్తి వారి జీవన విధానం, సంప్రదాయం, ప్రకృతితో మమేకమైన సంస్కృతికి ప్రతిబింబమని, అలాంటి ఉత్పత్తులకు ప్రోత్సాహం ఇవ్వడం అంటే గిరిజన జీవన విధానాన్ని కాపాడినట్లేనని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాలు కేవలం ఆర్థిక సహాయం వరకు పరిమితం కాకుండా, మార్కెటింగ్, బ్రాండింగ్, నాణ్యత ప్రమాణాలు, ప్యాకేజింగ్ వంటి అంశాల్లో కూడా సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. భద్రాచలంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియం గిరిజనుల చరిత్ర,సంస్కృతి, సంప్రదాయాలు, గోత్ర వ్యవస్థ, ఆచార వ్యవహారాలు, జీవన విధానాన్ని భవిష్యత్ తరాలకు పరిచయం చేసే గొప్ప వేదికగా నిలుస్తోందని శుభం నక్వాడ్ పేర్కొన్నారు. నేటి యువతకు గిరిజన వారసత్వాన్ని పరిచయం చేయడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. గిరిజన శిల్పకారుల ఎంపానెల్‌మెంట్ మేళా ముఖ్య ఉద్దేశం రాష్ట్రంలోని ప్రతిభావంతులైన గిరిజన కళాకారులను గుర్తించి అధికారికంగా నమోదు చేసి వారికి ప్రభుత్వ ప్రదర్శనలు,జాతీయ స్థాయి ఎగ్జిబిషన్లు, విక్రయ వేదికలు, ఈ–మార్కెటింగ్ అవకాశాలు కల్పించడమేనని తెలిపారు. ఎంపికైన కళాకారులకు శిక్షణ, ఉత్పత్తుల నాణ్యత మెరుగుదల, ప్యాకేజింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్ అంశాల్లో కూడా సహాయం అందించనున్నట్లు వెల్లడించారు.భద్రగిరి మార్ట్ ద్వారా గిరిజన మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు శాశ్వత మార్కెట్ ఏర్పడటంతో పాటు, వారి కుటుంబాల ఆదాయం పెరుగుతోందన్నారు.

## నవోదయ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం– కలెక్టర్



**ములుగు, జూలై 17 (వుదయం ప్రతినిధి) :**

జవహర్ నవోదయ విద్యాలయాలలో 2027–28 విద్యా సంవత్సరానికి గానూ 6వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించే ఎంపిక పరీక్షకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ముఖ్యమైన సమాచారం:చివరి తేదీ: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి జూలై 31, 2026 చివరి తేదీ. పరీక్ష తేదీ: ప్రవేశ పరీక్షను నవంబర్ 28, 2026 (శనివారం) నాడు నిర్వహిస్తారు.అర్హత: ములుగు జిల్లాలోని ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రస్తుతం (2026-27) 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు. అభ్యర్థులు 01-05-2015 నుండి 31-07-2017 మధ్య జన్మించి ఉండాలి.ప్రత్యేకతలు:కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడిచే ఈ నివాస పాఠశాలల్లో 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు సీబీఎస్ఈ (CBSE) విధానంలో ఉచిత విద్య, వసతి, భోజనం, దుస్తులు అందిస్తారు. ఇందులో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 75 శాతం సీట్లు కేటాయిస్తారు.ఎలాంటి దరఖాస్తు రుసుము లేదని, అర్హులైన అభ్యర్థులు విద్యార్థి ఫోటో, సంతకం, ఆధార్, చదువుతున్న పాఠశాల ధ్రువీకరణ పత్రం, అపర్ ఐడీ, పెన్ ఐడీ వంటి వివరాలతో అధికారిక వెబ్‌సైట్ https://navodaya.gov.in ద్వారా జూలై 31 లోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు ఈ సమాచారాన్ని చేరవేసి దరఖాస్తు ప్రక్రియలో సహకరించాలని ఆయన కోరారు.

## ప్రజలకు సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం: కలెక్టర్



**జనగామ, జూలై 17 (వుదయం ప్రతినిధి) :**

జిల్లా ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన, సురక్షితమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. శుక్రవారం ఆయన జనగామ మండల పరిధిలోని చీటకోడూరు పట్టణ నీటి శుద్ధి కేంద్రం (పంప్ హౌస్), చీటకోడూరు డ్యాంను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా పంప్ హౌస్ పనితీరు, నీటి శుద్ధి ప్రక్రియ, మోటార్ల సామర్థ్యాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... ఐదు లక్షల లీటర్ల సామర్థ్యం గల నీటి ట్యాంకును పూర్తి స్థాయిలో వినియోగంలోకి తెచ్చి తాగునీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలన్నారు. పంప్ హౌస్‌లోని మోటార్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టి, అవసరమైన విడిభాగాలను సమకూర్చుకోవాలని సూచించారు. తాగునీటి నాణ్యత విషయంలో రాజీ పడకుండా క్రమం తప్పకుండా క్లోరినేషన్, నాణ్యత పరీక్షలు నిర్వహించాలని స్పష్టం చేశారు. పైప్‌లైన్ లీకేజీలు, విద్యుత్ అంతరాయాలు వంటి సమస్యలను ముందుగానే గుర్తించి నివారించాలని, పంప్ హౌస్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. నీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి, మిషన్ భగీరథ ఈఈలు శ్రీకాంత్ (ఇంట్రా), సూర్య (గ్రిడ్) మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నీట్ ఫలితాల్లో 'రేసో మెడికాన్' ప్రభంజనం



**హనుమకొండ, జూలై 17 (వుదయం ప్రతినిధి) :**

ఇటీవల జాతీయ పరీక్షల సంస్థ (NTA) విడుదల చేసిన 'నీట్-2026' ఫలితాల్లో హనుమకొండలోని రేసో మెడికాన్ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారని సంస్థ చైర్మన్ లెక్కల రాజిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా మెరుగైన ఫలితాలు సాధించి, అత్యధిక శాతం మంది విద్యార్థులు ఫ్రీ మెడికల్ సీట్లు సాధించే స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించారని ఆయన తెలిపారు.ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు కె. శ్యాం కరన్: 655 మార్కులు,పి. గురురాజ్ రెడ్డి: 630 మార్కులు,బి. కోమల్: 591 మార్కులు,బి. అభిషేక్: 580 మార్కులు,సిహెచ్. సాక్షి: 546 మార్కులు,మహమ్మద్ అద్నాన్: 528 మార్కులు,ఎన్. మణిదీప్: 528 మార్కులు,వేముల జస్విన్ ప్రీత్: 500 మార్కులువరంగల్, హనుమకొండ జిల్లాల్లో బైపిసి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నీట్ కోచింగ్ క్యాంపస్ ఏర్పాటు చేసి, జాతీయ స్థాయి అనుభవం గల అధ్యాపకులతో వ్యక్తిగత శ్రద్ధ వహించడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని చైర్మన్ పేర్కొన్నారు.కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ దీప్తిరావు మాట్లాడుతూ.. వీరితో పాటు మరో 56 మంది విద్యార్థులు 400కు పైగా మార్కులు సాధించి ఫ్రీ మెడికల్ సీట్ల రేసులో నిలిచారని వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులను, అధ్యాపకులను, తల్లిదండ్రులను యాజమాన్యం అభినందించింది.కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన అభినందన సభలో రేసోనెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ దీప్తిరావు, డైరెక్టర్లు లెక్కల మహేందర్ రెడ్డి, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, సి.ఈ.ఓ లెక్కల రమ్యా రాజిరెడ్డి, ప్రిన్సిపాల్, ఫ్యాకల్టీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వర్షాల కోసం గ్రామదేవతలకు మహిళలు ప్రత్యేక పూజలు

**అనంతగిరి, జులై 17 వుదయం**



తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామంలో మహిళలు గ్రామదేవత నాభిశిల బొడ్రాయి, ముత్యాలమ్మతో పాటు ఇతర గ్రామదేవతలకు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ సంప్రదాయం ప్రకారం గంగాజలంతో దేవతలకు అభిషేకాలు చేసి, కొబ్బరికాయలు కొట్టి, ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు కురవాలని కోరుతూ మహిళలు తలలపై కలశాలు ధరించి, వేపరెమ్మలు చేతబట్టి భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు.ఎనో ప్రభావంతో ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామదేవతల అనుగ్రహంతో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు కష్టాల నుంచి గట్టెక్కాలని ప్రార్థించారు.గ్రామంలోని దేవాలయాల్లోనూ ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి, పంటలు సమృద్ధిగా పండాలని, కరువు పరిస్థితులు తొలగిపోవాలని మహిళలు మొక్కులు చెల్లించారు.

# కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## కార్గిల్ లేక్ సుందరీకరణకు శ్రీకారం

**అమృత్–2.0 కింద రూ.1.32 కోట్లతో అభివృద్ధి పనులు**

**గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలి**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**



**రాజన్న సిరిసిల్ల, జూలై 17 (వుదయం ప్రతినిధి) :**

సిరిసిల్ల పట్టణంలోని కార్గిల్ లేక్ సుందరీకరణ పనులను నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. అమృత్–2.0 పథకం కింద రూ.1.32 కోట్ల వ్యయంతో చేపట్టనున్న కార్గిల్ లేక్ చెరువు పునరుద్ధరణ, సుందరీకరణపనులకు శుక్రవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి. గితేతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం లేక్ పరిసరాలను పరిశీలించిన మంత్రి, కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన అమర జవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్గిల్ లేక్‌ను జిల్లా ప్రజలకు ఆహ్లాదకరమైన విహార కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.లేక్‌లోకి మురుగునీరు చేరకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సుందరీకరణ పనులు పూర్తయిన అనంతరం సిరిసిల్ల పట్టణ ప్రజలతో పాటు జిల్లా వాసులకు ఆహ్లాదకరమైన వాతావరణం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ స్వరూప, ఆర్డీఓ శ్రీధర్‌బాబు, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్, డీఎస్పీ నాగేంద్రచారి, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ ఎంపీకి ఘన స్వాగతం పలికిన మున్సిపల్ చైర్పర్సన్



**కామారెడ్డి, జూలై 17 (వుదయం ప్రతినిధి):**

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశానికి విచ్చేసిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) సురేష్ శెట్కర్ కి కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ శాలువా కప్పి, ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లో చైర్‌పర్సన్ ఎంపీతో మాట్లాడుతూ.. కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రజా సమస్యలను, మౌలిక వసతుల కల్పనను, పట్టణంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎంపీ సురేష్ శెట్కర్ సానుకూలంగా స్పందిస్తూ, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో తన వంతు పూర్తి సహకారాన్ని అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేగవంతంగా ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి

**ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి:కలెక్టర్**



**కరీంనగర్ జులై 17 (వుదయం ప్రతినిధి):**

కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు ఫోర్‌లైన్ రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి, చిగురుమామిడి మండల కేంద్రం, ముల్కనూరు గ్రామాల్లో కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఫోర్‌లైన్ రహదారికి సంబంధించిన భూసర్వే, అలైన్‌మెంట్ పనులను పరిశీలించారు. ఫేజ్–1 కింద కొత్తపల్లి నుంచి సుందరగిరి వరకు చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా ఎక్కడైనా నివాస గృహాలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందా, ప్రత్యామ్నాయంగా బైపాస్ మార్గాల ఏర్పాటు సాధ్యమా అనే అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైతే గ్రామసభలు నిర్వహించి స్థానిక ప్రజల అభిప్రాయాలు సేకరించి, అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రహదారి పనులు చేపట్టాలని, భూసర్వే పనులను త్వరితగతిన పూర్తి చేసి నిర్మాణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు ఆదేశించారు. అభివృద్ధి పనులు చేపడుతూనే ప్రజల ఇళ్లకు, జీవన విధానానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ షర్మిల, తిమ్మాపూర్, చిగురుమామిడి తహసీల్దార్లు శ్రీనివాస్ రెడ్డి, కనకయ్య, ఆర్ అండ్ బి డీఈ కిరణ్, ఏఈ సురేష్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బోధన్ లోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్

**మౌలిక సదుపాయాలను పెంపొందించేందుకు నిధులు మంజూరు**

**మెరుగైన సేవల ద్వారా ఆసుపత్రికి ప్రత్యేక గుర్తింపు కల్పిస్తామని వెల్లడి**



**నిజామాబాద్, జూలై 17 :**

బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సందర్శించారు. ఆసుపత్రిలోని అవుట్ పేషంట్ బ్లాక్, కాన్పుల విభాగం, ఇమ్యూనైజేషన్ గది, పోస్ట్ ఆపరేటివ్ వార్డ్ తదితర విభాగాలను సందర్శించి అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణను, శిథిలావస్థకు చేరిన ఐసోలేషన్ వార్డు భవనాన్ని పరిశీలన జరిపారు. ఆసుపత్రి ఆవరణ, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుధ్య కాంట్రాక్టు ఏజెన్సీకి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. పరిస్థితిలో మార్పు రాకపోతే కాంట్రాక్టు రద్దు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్ డాక్టర్ కవితా రెడ్డితో కలిసి బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి , జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇతర వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రి రికార్డులు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన బ్యాంకు స్టేట్ మెంట్లను నిశితంగా పరిశీలించారు. ఆసుపత్రిలో నెలకొని ఉన్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం నిధులు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. బాన్సువాడ తో పాటు సరిహద్దు ప్రాంతాల నుండి గర్భిణీలు ఈ ఆసుపత్రిని సందర్శిస్తున్నారని, ప్రతి నెల సగటున 200 వరకు కాన్పులు జరుగుతున్నాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఆసుపత్రిలో బర్త్ వెయిటింగ్ రూం ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మెడికో లీగల్ కేసులు కూడా ఎక్కువగానే వస్తున్నందున, భద్రతాపరమైన అంశాల రీత్యా బోధన్ ఆసుపత్రిలో పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేయాల్సిందిగా జిల్లా పోలీసు శాఖకు ప్రతిపాదిస్తామని తెలిపారు. వైద్య రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై నమ్మకాన్ని పెంపొందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రోగులకు నాణ్యమైన సేవలు అందించేలా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. అవసరమైన మౌలిక సదుపాయాలను, వైద్యులను, సిబ్బందిని సమకూరుస్తామని, అయినా కూడా వైద్య సేవలలో లోపాలు ఉంటే ఎంతమాత్రం ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. తాను క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు జరుపుతానని, నిర్లక్ష్యానికి తావు కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారు. సమావేశంలో బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, తహసీల్దార్ విఠల్, స్థానిక వైద్యాధికారులు పాల్గొన్నారు.

## నాయకత్వ పటిష్టతకు కృషి చేయాలి: మాజీ మంత్రి అల్లోల

**నూతన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు**

**ఆకుల హరీష్ కుమార్‌కు సన్మానం**



**నిర్మల్ జిల్లా 17 జూలై 2026 (వుదయం ప్రతినిధి)**

నిర్మల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఆకుల హరీష్ కుమార్ను రాష్ట్ర మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి శుక్రవారం ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పీవీ రమణ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొంతం గణేష్, కోఆప్షన్ మెంబర్ మేడారం అపర్ణ ప్రదీప్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొప్పుల శ్రీధర్, బీసీ సంఘం అధ్యక్షుడు అనుముల భాస్కర్, బీసీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు రవి కిరణ్, సంతోష్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## "సీసీఐ కోసం ప్రాణాలైనా అర్పిస్తా.. ఇక వెనక్కి తగ్గేది లేదు"

**ఆగస్టు లోగా స్పష్టత ఇవ్వాలి.. లేకుంటే ఆమరణ నిరాహార దీక్ష**

**కేంద్రానికి మాజీ మంత్రి జోగు రామన్న డెడ్‌లైన్**




**ఆదిలాబాద్ (వుదయం ప్రతినిధి):**

ఆదిలాబాద్ సీసీఐ పరిశ్రమ పునరుద్ధరణపై కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 31లోగా స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని, లేదంటే సీసీఐ సాధన సమితి ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న హెచ్చరించారు. సీసీఐ పునఃప్రారంభం కోసం అవసరమైతే ప్రాణాలైనా అర్పిస్తానని, ఇక వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. శుక్రవారం ఆదిలాబాద్‌లోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సీసీఐ పునరుద్ధరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం, స్థానిక బీజేపీ ప్రజాప్రతినిధులు ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చినహామీలను మరిచిపోయి పరిశ్రమ పునరుద్ధరణను పక్కనపెట్టారని ఆరోపించారు.2017లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సీసీఐ పునరుద్ధరణకు హామీ ఇచ్చారని గుర్తు చేసిన జోగు రామన్న, తొమ్మిదేళ్లు గడిచినా ఆ హామీ అమలు కాలేదన్నారు. పక్క రాష్ట్రాల్లో పరిశ్రమల అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుండగా, ఆదిలాబాద్‌కు జీవనాధారమైన సీసీఐ విషయంలో మాత్రం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని విమర్శించారు. సీసీఐలో స్క్రాప్ విక్రయాల కోసం చట్టవిరుద్ధంగా టెండర్లు పిలిచిన సమయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం న్యాయపోరాటం చేసి వాటిని అడ్డుకుందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం టీఎస్ పీఎస్ నిధులతో పరిశ్రమను పునరుద్ధరించేందుకు ముందుకొచ్చినా కేంద్రం సహకరించలేదని ఆరోపించారు.స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు సీసీఐ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లడంలో విఫలమయ్యారని, పరిశ్రమ పునరుద్ధరణ కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. సీసీఐ అనేది కేవలం ఒక పరిశ్రమ కాదని, వేలాది కుటుంబాల జీవనాధారమని పేర్కొన్న ఆయన, పరిశ్రమ పునరుద్ధరణ వరకు ఉద్యమం కొనసాగుతుందన్నారు.ఆగస్టు 31లోగా కేంద్రం నుంచి స్పష్టత రాకపోతే ఆమరణ నిరాహార దీక్షతో పాటు ఉధృత ప్రజా ఉద్యమాలకు శ్రీకారంచుడతామనిజోగు రామన్న ప్రకటించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అజయ్, విజ్జగిరి నారాయణ, సాజితోద్దీన్, రాజన్న, బట్టు సతీష్, దాసరి రమేష్, పరమేశ్వర్, సురేందర్, ఆసిఫ్, అశోక్, అనిల్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి: కలెక్టర్



**మంచిర్యాల/రామకృష్ణాపూర్/ జులై 17(వుదయం ప్రతినిధి)**

జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ప్రజలకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 4వ వార్డులో మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ కుమార్, డి.సి.సి. ప్రతినిధి రఘునాథ్ రెడ్డి లతో కలిసి, మందమర్రి మున్సిపాలిటీలోని 19వ వార్డులో మండల తహసిల్దార్ తో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజ్ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం ఆగస్టు 3వ వరకు పొడిగించిందని, జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులకు సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఓటర్లకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాల సేకరణలో బూత్ స్థాయి ఏజెంట్లు అధికారులకు సహకరించాలని తెలిపారు. నింపిన ఫారాలలోని వివరాలను బూత్ స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు బి.ఎల్.ఓ. యాప్ లో స్పష్టంగా నమోదు చేయాలని, అర్హత గల ఓటర్లు స్వయంగా ఆన్‌లైన్ లో వివరాలు నమోదు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చేపట్టాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రం లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించాలని, భోజనానికి ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరి మహిళా రైతులకు ఆయిల్ పామ్ సాగుపై ప్రత్యేక ప్రోత్సాహకం.. కలెక్టర్



**పెద్దపల్లి, జూలై - 17 (వుదయం ప్రతినిధి)**

ఎల్‌నినో ప్రభావం వల్ల రైతులు నష్టపోకుండా వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఒంటరి మహిళా రైతులకు ఆయిల్ పామ్ సాగు పై ప్రత్యేక ప్రోత్సాహకం అందిస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకు ఉద్యాన శాఖ ద్వారా నాణ్యమైన మొక్కల సరఫరాతో పాటు అంతర పంటల సాగు, తోట నిర్వహణ కోసం నాలుగు సంవత్సరాల పాటు ప్రభుత్వం రాయితీలు అందజేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఈ పంట ద్వారా రైతులు దీర్ఘకాలికంగా అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.జిల్లాలో పట్టా భూమి కలిగి ఆయిల్ పామ్ సాగు చేయదలచిన ఒంటరి మహిళా రైతులకు ఉద్యాన శాఖ ద్వారా ప్రభుత్వం అందించే నాలుగు సంవత్సరాల రాయితీలతో పాటు, రైతుకు అయ్యే అదనపు వ్యయాన్ని జిల్లా కలెక్టర్ ఆధీనంలోని నిధుల ద్వారా ప్రత్యేక రాయితీగా అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంపొందించడం, రైతులను ప్రత్యామ్నాయ లాభదాయక పంటల వైపు ప్రోత్సహించడం, అలాగే ఒంటరి మహిళలను ఆర్థికంగా స్వావలంబన సాధించేలా చేయడం ప్రధాన లక్ష్యంగా ఈ ప్రత్యేక ప్రోత్సాహకాన్ని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులైన ఒంటరి మహిళా రైతులు ఈ ప్రత్యేక అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆయిల్ పామ్ సాగు చేపట్టి ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను పొందాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం సమీప ఉద్యాన శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు.

## సంక్షేమ పథకాల అమలు, అట్రాసిటీ కేసుల్లో వేగం పెంచాలి..

**రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల వారికి రాజ్యాంగం కల్పించిన చట్టాల ప్రకారం అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ఎస్.సి., ఎస్.టి. కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఎస్.సి., ఎస్.టి. లకు సంక్షేమ పథకాల అమలు, అట్రాసిటీ కేసులు, భూ సమస్యలు, ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలలోని విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, ఎస్.సి., ఎస్.టి. గ్రామాలలో మౌలిక వసతుల కల్పనపై జిల్లా కలెక్టర్ కె.హరిత, ఎస్.పి. నితికా పంత్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, జిల్లా అటవీ అధికారి బాలమణి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మీ, ఎస్.సి., ఎస్.టి. కమిషన్ సభ్యులు రేణిగుంట్ల ప్రవీణ్, రాంబాబు నాయక్, కుసుం నీలాదేవి లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో 1లక్ష 33వేల 627 మంది షెడ్యూల్ తెగలు, 81 వేల 596 షెడ్యూల్ కులంల వారు ఉన్నారని, రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు విద్యా సామాగ్రి పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తువులు ప్రభు త్వాన్ని బంధాల ప్రకారం పోషక విలువలతో కూడిన పౌష్టిక ఆహారం అందించాలని, 100శాతం ఉత్తీర్ణత సాధించేలా నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. గ్రామాలకు ప్రజల సౌకర్యార్థం రోడ్డు రవాణా సౌకర్యం కల్పించాలని, తాగునీటి సౌకర్యం కల్పించాలని, అటవీశాఖ అనుమతులు వచ్చేలా చూడాలని, అట్రాసిటీ కేసులు త్వరగా పరిష్కరించాలని, నిందితులకు శిక్షలు పడేలా చూడాలని, బాధితులకు నష్టపరిహారం అందించాలని సూచించారు. అవుట్సోర్సింగ్ ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యత కల్పించాలన్నారు. పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా ప్రతి నెల 30న నిర్వహించే సదస్సుకు మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై ఎస్సీ ఎస్టీ చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. అటవీ రెవెన్యూ అధికారులు ఉమ్మడి సర్వే నిర్వహించి భూ సమస్యలు పరిష్కరించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ షెడ్యూల్ తెగలు కులాల వారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## "దిశా" సమావేశంలో జిల్లా అభివృద్ధి పనులపై సమగ్ర సమీక్ష

**జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్**

**కామారెడ్డి, జూలై 17 (వుదయం ప్రతినిధి):**

ప్రభుత్వ పథకాల అమలులో సమన్వయంతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ చెప్పారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో దిశ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు, జిల్లా దిశా కమిటీ చైర్మన్ సురేష్ షెట్కర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యుడు సురేష్ షెట్కర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సకాలంలో అందించేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వ్యవసాయం, నీటిపారుదల,రహదారులు, రహదారి భద్రత, బ్యాంకింగ్, విద్య, గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రైతులకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత అవగాహన కల్పించి, కిసాన్ క్రెడిట్ కార్డులు, పంట బీమా, ఇతర ఆర్థిక సహాయ పథకాల అమలును మరింత వేగవంతం చేయాలని పేర్కొన్నారు. జాతీయ రహదారులపై రహదారి ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలను పటిష్టం చేయాలని, తాగునీరు, సాగునీటి సౌకర్యాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.



## రీ సర్వే తో భూ సమస్యలు పరిష్కారం.. తహసిల్దార్ రామ్మోహన్ రావు



**బెజ్జూర్,(వుదయం ప్రతినిధి)**

బెజ్జూర్ మండలంలోని కృష్ణపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమగ్ర భూ రీ–సర్వేపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు తహసీల్దార్ రామ్మోహన్ రావు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని రేచిని, బట్టుపల్లి, గబ్బాయి, సుస్మీర్, నాగేపల్లి రెవెన్యూ గ్రామాల్లో భూముల రీ–సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు.త్వరలో మండల సర్వేయర్ ఓవర్ యంత్రం ద్వారా భూముల రీ సర్వే చేయడం జరుగుతుందని దీని ద్వారా అక్షాంశాలు రేఖాంశాలు లతో కూడిన సర్వే మ్యాప్ తయారు చేస్తారని దీని ద్వారా భవిష్యత్తులో భూ తగాదాలకు అవకాశం ఉండదన్నారు సర్వే సమయంలో రైతులు భూముల యజమానులు మోకా పైన వారి వద్దన ఉన్న పట్టాదారు పాసు పుస్తకం సంబంధిత పత్రాలతో హాజరుకావాలని కోరారు రైతులు సాగు చేస్తున్న భూమి హద్దులను సర్వేయర్ సంబంధిత అధికారులకు చూపించి వీ సర్వేకు సహకరించాలని కోరారు.రైతులు, పట్టాదారులకు రీ–సర్వే ప్రక్రియ, ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. భూ రీ–సర్వే విజయవంతంగా నిర్వహించేందుకు రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణపల్లి సర్పంచ్ వడ్డేపల్లి లావణ్య శ్రీనివాస్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవీందర్, గ్రామ కార్యదర్శి కోప్పుల. రోజా, సర్వేయర్ శ్రీకాంత్, అటవీ శాఖ బీట్ అధికారి వెంకటేష్, కారోబార్ సుధాకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 108 వాహనంలోనే గర్భిణి ప్రసవం

**పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిన తల్లి**



**ధర్మపురి,జూలై 17(వుదయం ప్రతినిధి):**

అత్యవసర వైద్య సేవల సిబ్బంది సకాలంలో స్పందించి సమయ స్ఫూర్తిని ప్రదర్శించడంతో ఒక గర్భిణి ప్రయాణంలో ఉండగానే వాహనంలోనే సురక్షితంగాప్రసవిం చింది.ప్రస్తుతం తల్లి,బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.కుటుంబ సభ్యుల కథనం మేరకు బీర్పూర్ మండలం మంగెల గ్రామానికి చెందిన ఆర్. శ్యామల (39) ఐదోసారి గర్భం దాల్చింది. శుక్రవారం ఉదయం ఆమెకు ఒక్కసారిగా ప్రసవ వేద నలు ప్రారంభమవడంతో కుటుంబ సభ్యులు తెల్లవారుజామున 108 అత్యవసర వాహనానికి సమాచారం అందించగా సిబ్బంది తక్షణమే ఘటనా స్థలానికి చేరు కుని,గర్భిణిని చికిత్స నిమిత్తం జగిత్యాల ఆసుపత్రికి తరలిస్తుం డగా,వాహనం సారంగాపూర్ సమీపంలోకి రాగానే శ్యామలకు ప్రసవ నొప్పులు మరీ ఎక్కువ య్యాయి. పరిస్థితిని గమనించిన అత్యవసర వైద్య టెక్నీషియన్ బి. కరుణాకర్ ఏమాత్రం కంగారు పడకుండా,ఫోన్ ద్వారా వైద్యురాలు మౌనిక సలహాలు, సూచనల మేరకు వాహనంలోనే ప్రసవం చేశారు. శ్యామల పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. ప్రాథమిక చికిత్స అనంతరం తల్లిని, నవజాత శిశువును జగిత్యాలలోని మాతా శిశు సంరక్షణ ప్రభుత్వ ఆసుపత్రికి సురక్షితంగా తరలించారు.ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు పేర్కొన్నారు. సమయానికి స్పందిం చి కాన్పు చేసిన వైద్య సిబ్బంది బి. కరుణాకర్,వాహనాన్ని చాకచ క్యంగా నడిపిన పైలెట్ బి.సంపత్ లను గర్భిణీ కుటుంబ సభ్యులు, స్థానికులు,అధికారులు అభినందించారు.

# మహబూబ్ నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## శ్రీ గురు పీఠం అద్భుతాలు

- వివిధ ప్రాంతాల భక్తులు....

వుదయం న్యూస్, శివ్వంపేట జూలై 17:



మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ దివ్య ఆశీస్సులతో గూడూరు గ్రామ వాస్తవ్యులు ప్రముఖ సంఘ సేవకులు హైకోర్టు సీనియర్ న్యాయవాది శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ పెద్దగోని జిన్నారం రమాదేవి శివకుమార్ గౌడ్ దంపతులు మహా అద్భుతమైన పుణ్యక్షేత్రం నిర్మించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ పుణ్యక్షేత్రంలో త్రిమూర్తుల అవతారమైన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి. శిరిడి సాయిబాబా దేవతామూర్తులతోపాటు. పంచవటి సాక్షాత్తు బ్రహ్మనాటిన వృక్షాలు ఈ గురు పీఠంలో ఒకే చోట ఉండడం మహా అద్భుతం. పూర్వము ఈ ప్రాంతంలో ఋషులు . గురువులు. మునులు. తిరిగి ఉండేవారేమో అందుకే ఈ ప్రాంతంలో ఇంత పెద్ద క్షేత్రాలు నిర్మించటం ఈ ప్రాంత వాసులుగా గర్వపడుతున్నామని. దూర ప్రాంతం నుంచి విచ్చేసిన భక్తుడు మాట్లాడుతూ ఈ పుణ్యక్షేత్రం ఇక్కడ ఉండడం మహా అద్భుతం అని. ఈ క్షేత్రంలో వెలిసిన దేవతామూర్తులు భక్తులకు దర్శనమిస్తూ వారు కోరుకున్న కోరికలను నెరవేరుస్తూ కొంగుబంగారం చేసే దేవతామూర్తులుగా విరజిల్లడం ఒక విశేషమని. ఇక్కడ ఒకే చోట బ్రహ్మనాటిన వృక్షాలు దర్శనమిస్తుంటే సాక్షాత్తు విష్ణు. ఈశ్వర. బ్రహ్మ. ఈ త్రిమూర్తులు నాటినటువంటి వృక్షాలు పంచవటిలో ఉండడం పంచవటి చుట్టూ ఐదు ప్రదక్షిణలు చేసి తమ కోరికలను ఆ వృక్షాల ముందు నిలబడి కోరుకున్నట్లే మీరు కోరుకున్న కోరిక నెరవేరి మీరు కోరుకున్న పనులన్నీ జరుగుతాయని ఇది నా అనుభవం కొద్ది చెబుతున్నాని వారు వివరించారు. నేను కోర్టు బాధలతో, పిల్లలకు జాబు రాక. నా బిడ్డకు పెళ్లి సంబంధం కుదరక. ఎన్నో సమస్యలతో బాధపడుతున్న నాకు దైవ నిలయం ముందు ఇక్కడికి రావడం జరిగింది. వచ్చిన కొద్దిసేపు ఈ మందిరంలో కూర్చొగానే నాలో ఏదో ఒక ఉత్సవం మనశ్శాంతి కలగడం ఒక విశేషమని. అప్పుడు నాకు వచ్చిన ఆలోచన ప్రకారం త్రిమూర్తులు అవతారమైనటువంటి దత్తాత్రేయునికి. శిరిడి సాయిబాబా ను దర్శనానంతరం పంచవటి చుట్టూ 5 ప్రదక్షిణాలు చేసి నా యొక్క బాధలు చెప్పుకోవడం జరిగిందని. వారం రోజుల లోపల నాకున్న సమస్యలు నెరవేరి కోర్టు నాకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం. నా కొడుకుకు జాబు రావడం. నా కూతురుకు మంచి సంబంధం వదలడం పెళ్లి కావడం జరిగిందని. అందుకే ఈ క్షేత్రం దివ్య క్షేత్రమని సాక్షాత్తు త్రిమూర్తులే ఇక్కడ కొలువై ఉన్నారని నమ్ముతూ ప్రతి భక్తుడు విచ్చేసి తమ బాధలను ఈ దేవతామూర్తులకు తెలుపుకున్నట్లయితే సమస్యలు తొలగిపోయి. మనశ్శాంతి కలుగుతుందని వారు వివరించారు. ఈ దివ్య క్షేత్రం నర్సాపూర్ నుంచి 11 కిలోమీటర్ల దూరంలో, తూప్రాన్ నుండి 15 కిలోమీటర్ల దూరంలో గూడూరు గ్రామంలో వెలసిన ఈ దివ్య క్షేత్రాని దర్శించుకోవడం మన పూర్వజన్మ సుకృతం అని ఈ దివ్య క్షేత్రాన్ని నిర్మించి భక్తులకు అందుబాటులో తెచ్చిన పుణ్య దంపతులు పెద్దగోని జిన్నారం రమాదేవి శివకుమార్ గౌడ్ దంపతులకు కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమం భక్తులు. ట్రస్ట్ సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రెండు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసిని పంపిణీ

పటాన్చెరు (వుదయం):

ఆపద కాలంలో మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ డివిజన్ కి చెందిన కూరపాటి రేణుక గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసిని శుక్రవారం సాయంత్రం వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జీఎంఆర్ అందజేశారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్ఓసి లతోపాటు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తహసిల్దార్ కార్యాలయం స్థల పరిశీలన



మెదక్ జిల్లా, వుదయం :

నిజాంపేట మండల కేంద్రంగా శుక్రవారం రోజున మెదక్ ఆర్డీఓ రమాదేవి సందర్శించారు. మండలంలోని తహసీల్దార్ కార్యాలయం కొరకు స్థల పరిశీలనకై మూడు స్థలాలను పరిశీలించిన తెలిపారు. మొదటగా రైతు వేదిక ముందు స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆర్టీసీ స్థలం కొరకై చిన్న పైడి శ్రీనివాసరెడ్డి డొనేట్ చేసిన స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. స్థలాల నివేదికను పంపవలసిందిగా తహసీల్దార్ శ్రీనివాస్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రమ్యశ్రీ, ఆర్ ఐ ప్రీతి, సర్వేయర్ ప్రశాంత్, ఇరిగేషన్ ఏఈ వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర డీజీపీని కలిసిన పరిగి ఎమ్మెల్యే

వికారాబాద్ జిల్లా జూలై 18, (వుదయం ప్రతినిధి ):



హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్, ఐపీఎస్ ని పరిగి ఎమ్మెల్యే ,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. పరిగి నియోజకవర్గంలో పోలీస్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి అవసరమైన పలు అంశాలపై లిఖితపూర్వక వినతిపత్రాలను సమర్పించారు.

పరిగి నియోజకవర్గ కేంద్రంలో (పరిగి మున్సిపాలిటీలో) ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. పరిగిలో రోజురోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీ, ట్రాఫిక్ సమస్యలు, ప్రజల భద్రత దృష్ట్యా ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అత్యవసరమని వివరించారు.నూతనంగా ఏర్పడిన చౌడాపూర్ మండలంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి / పోలీస్ అవుట్‌పోస్ట్ ఏర్పాటు చేయాలని కోరుతూ లేఖ సమర్పించారు ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలకు వేగవంతమైన పోలీస్ సేవలు అందించేందుకు ఈ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే, డీజీపీ, ని కోరారు.

## నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల జూలై 17 (వుదయం కరస్పాండెంట్)



జిల్లాలో పిడుగుపాటు ఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాల్లో రూ. 6 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పిడుగుపాటు ఘటనల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా సహాయాన్ని సంబంధిత లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా ఈనెల 13వ తేదీన ఎలక్ట్రానిక్ క్లియరెన్స్ సిస్టమ్ ద్వారా వారి ఖాతాలకు నేరుగా జమ చేసినట్లు తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, బాధితులకు తక్షణ ఆర్థిక ఉపశమనం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నిబంధనల మేరకు ఎక్స్‌గ్రేషియా సాయాన్ని విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా మల్దకల్ మండలం గార్లపాడు గ్రామానికి చెందిన బి. నవీన్ కుమార్, రాజోలి మండలం రాజోలి గ్రామానికి చెందిన కుర్వ వెంకటేష్, మల్దకల్ మండలం పవనపల్లి (హెచ్), పాల్వాయికి చెందిన కె. రాఘవేంద్ర, గద్వాల మండలం బాస్లచెరువు గ్రామానికి చెందిన గొల్ల శశిధర్, అలంపూర్ మండలం క్యాతూర్ గ్రామానికి చెందిన వేముల రాజు, ఇటిక్యాల మండలం పెద్దదిన్నె గ్రామానికి చెందిన పెద్ద నర్సింహులు, మల్దకల్ మండలానికి చెందిన కుమారి వడ్డె ఆదిలక్ష్మి, గద్వాల మండలం గుంటిపల్లి గ్రామానికి చెందిన బి. రాజుకు రూ.6లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ నిబంధనల మేరకు సత్వర ఆర్థిక సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని కలెక్టర్ తెలియజేశారు.

## పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

- అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
- పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ, మహిళా భవనాల నిర్మాణం వేగవంతం చేయాలి
- పంచాయతీరాజ్ పనులపై కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సమీక్ష

నాగర్ కర్నూల్, జులై 17 (వుదయం ప్రతినిధి):




జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం, నిర్లక్ష్యం, నాణ్యత లోపాలుంటే సంబంధిత అధికారులపై కఠిన శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.సమీక్షలో కీలక ఆదేశాలుశుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పనుల పురోగతిపై జిల్లా స్థాయి సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల ఏఈలు, సంబంధిత అధికారులతో మండలాల వారీగా పనుల పురోగతి, పూర్తి శాతం, జాప్యానికి గల కారణాలను కలెక్టర్ క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.

**"ప్రాధాన్యతతో పనులు పూర్తి చేయాలి"**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యాలయ భవనాల నిర్మాణాన్ని అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే ప్రారంభమైన భవనాలను వెంటనే పూర్తి చేసి గ్రామపంచాయతీలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాల భవనాలు, మహిళా భవనాలు, ఆహార ధాన్యాల నిల్వ గోదాములు, ఇతర ప్రభుత్వ భవనాల నిర్మాణాలను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**ప్రతి రూపాయి సద్వినియోగం కావాలి**

ప్రతి ఏఈ తమ పరిధిలోని పనులను క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని, కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుంటూ పనుల నాణ్యతను కాపాడాలని అన్నారు. ప్రజల డబ్బుతో చేపడుతున్న పనులు కావడంతో ప్రతి రూపాయి సద్వినియోగం అయ్యేలా చూడాలని పేర్కొన్నారు. పనులను మధ్యలో వదిలేయవద్దని సూచించారు. తదుపరి సమీక్ష సమావేశంలో 5 మండలాల పనులను పూర్తిస్థాయిలో సమీక్షిస్తామని, అప్పటికి పురోగతి లేకపోతే సంబంధిత అధికారులు, ఇంజనీర్లపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమీక్షలు నివేదికలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయి పురోగతిని ఆధారంగా చేసుకొని చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

అన్ని మండలాల అధికారులు ఏ పనులు పూర్తయ్యాయి, ఏవి పెండింగ్‌లో ఉన్నాయి, జాప్యానికి కారణాలు, పరిష్కార చర్యలతో కూడిన సమగ్ర నివేదికలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని ఆదేశించారు.

**ప్రభుత్వ లక్ష్యం**

ప్రజలకు మౌలిక వసతులు సకాలంలో అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ లక్ష్య సాధనలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా అభివృద్ధిలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందన్నారు.

ఈ సమీక్ష సమావేశంలోఈఈ పంచాయతీరాజ్ విజయ్ కుమార్, జిల్లా స్థాయి ఇంజనీరింగ్ అధికారులు, డివిజనల్ అధికారులు, మండలాల ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో యాక్షన్ ప్లాన్ సిద్ధం

- కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో సీఎస్ సంజయ్ జాజు తో జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్దిపేట, జులై 16 (వుదయం బ్యూరో):

రాష్ట్రంలో ఎల్ నినో పరిస్థితులు, వర్షాభావ పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజు ఆదేశించారు. గురువారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి త్రాగునీటి సరఫరా, సీజనల్ వ్యాధుల నియంత్రణ, విద్యాశాఖ ప్రగతి, 'ప్రజాపాలనప్రగతి ప్రణాళిక' దరఖాస్తుల పరిష్కారంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో సిద్దిపేట ఐడీఓసీ నుండి జిల్లా కలెక్టర్ కే. హైమావతి, డీఆర్ఓ నాగరాజమ్మ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ హైమావతి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి, కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, రైతులు వరికి బదులుగా తక్కువ నీటితో పండే మెట్ట పంటలు, కూరగాయలు, ఉద్యానవన పంటలు వేసేలా చైతన్యపరచాలి. రైతువేదికల ద్వారా ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులను భాగస్వామ్యం చేస్తూ రైతులకు అవగాహన కల్పించాలి. వర్షాభావ పరిస్థితుల్లో జిల్లాలో తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకూడదు. అందుబాటులో ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకునేలా ఆర్‌డబ్ల్యూఎస్



అధికారులు పక్కా ప్రణాళికతో వ్యవహరించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో నిర్దేశిత లక్ష్యం ప్రకారం విద్యార్థుల ఎన్రోల్మెంట్‌ను పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కేజీబీవీల పరిసరాల్లో దోమలు వృద్ధి చెందకుండా గ్రామ పంచాయతీల ద్వారా చెత్తాచెదారం తొలగించి, పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి. ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖలు వెంటనే పరిశీలించి, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల వారీగా వేగంగా పరిష్కరించాలి. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) నాగరాజమ్మతో పాటు ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గడువులోగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు పూర్తి చేయాలి

వనపర్తి జులై 17 (వుదయం ప్రతినిధి)

నిర్దేశించిన గడువు లక్ష్యాలకు అనుగుణంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులు పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వచ్చే ఏడాది జూలై నాటికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో తరగతులు ప్రారంభించే లక్ష్యంతో పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లాకేంద్రంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల నిర్మాణానికి సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించి, వివిధ భవనాల నిర్మాణ పురోగతి, మౌలిక వసతుల ఏర్పాటుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే ఏడాది జూలై నాటికి విద్యా బోధన ప్రారంభమయ్యేలా అన్ని పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని సూచించారు. ఇందుకోసం పనుల వారీగా వర్క్ షెడ్యూల్ సిద్ధం చేసి సమర్పించాలని, నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. నిర్మాణ పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేసి విద్యార్థులకు అత్యుత్తమ విద్యా వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కోసం పరిశీలన

వనపర్తి నియోజకవర్గం లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు విషయమై పెద్ద మందడి మండలం వెల్టూరు జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. అక్కడ తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు కావాల్సిన సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఇంజనీరింగ్ అధికారులతో టిపిఎస్ ఏర్పాటుకు కావాల్సిన వ్యయం అంచనాలపై వెరిఫై చేశారు. ఎస్టిమేషన్ వివరాలను సమగ్రంగా రూపొందించి తనకు సమర్పించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా అక్కడే ఉన్న స్థానికులు పాఠశాలకు సంబంధించిన స్థలం మొత్తాన్ని సర్వే చేసి హద్దులు గుర్తించి ఆ తర్వాతే నిర్మాణ పనులు ప్రారంభించాలని కలెక్టర్ కు విన్నవించారు. హద్దులు గుర్తించి పాఠశాలను స్థలం వృధా కాకుండా నిర్మిస్తే విద్యార్థులు ఆడుకోవడానికి ఇతర కార్యక్రమాలకు పెద్ద మైదానం ఉపయోగపడుతుందని, ఆ విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. జడ్పీ సీఈఓ యాదయ్య, ఈ డబ్ల్యూ ఐ డి సి ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ఇతర అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## పాలమూరుకు కాంగ్రెస్ విద్రోహం

- సర్కారు తీరుతో జల హక్కులకు విఘాతం
- ఏపీ సీఎం బాబు కుట్రలను తిప్పికొట్టాలి
- టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు గవినోళ్ళ శ్రీనివాస్

నారాయణపేట, జూలై 17 (వుదయం ప్రతినిధి):

ఉమ్మడి పాలమూరు జిల్లాకు కాంగ్రెస్ పార్టీ తీరని విద్రోహానికి తలపెడుతున్నదని దశాబ్దాలు పోరాడి ట్రిబ్యునల్‌ను సాధించుకుని కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా దక్కే తరుణంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు వాటిని ఎగ్గొట్టే చర్యలకు పూనుకుంటున్నారు అని తెలంగాణ రక్షణ సేన పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు గవినోళ్ళ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ సీఎం చంద్రబాబుతో కుమ్మక్కై యావత్ పాలమూరు జిల్లా భవిష్యత్ ప్రయోజనాలను ఫణంగా పెడుతున్నారని నీటివాటాలపై, ట్రిబ్యునల్ కేటాయింపులపై కనీస అవగాహన లేకుండా రాజకీయ ప్రయోజనాల కోసం చారిత్రక ద్రోహానికి కాంగ్రెస్ ప్రభుత్వం తలపెడుతున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 90టీఎంసీలను కేటాయించిందని ప్రాజెక్టు అనుమతుల కోసం డీపీఆర్‌ను సైతం కేంద్రానికి సమర్పించి తెలంగాణకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టు పనులను పడావు పెట్టి డీపీఆర్ వెనక్కి వచ్చినా రెండున్నరేళ్లుగా కిక్కురుమనకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు.

ఇప్పుడు బనకచర్లకు అనుమతిస్తే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్‌వోసీ ఇస్తామంటూ కేంద్రం, పొరుగున చంద్రబాబు ప్రకటించగానే ఇక్కడ రేవంత్‌రెడ్డి సర్కారు సైతం కనీస అవగాహన లేకుండా సై అంటున్నారన్నారు. కేంద్రం, ఏపీ చేస్తున్న ప్రతిపాదనలు కుట్ర పూరితమైవి అని వాటికి అంగీకరిస్తే తెలంగాణకు, యావత్ పాలమూరు జిల్లా జలహక్కులకు శాశ్వత సమాధి కట్టినట్లేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కృష్ణా పరివాహక ప్రాంతం ఎక్కువగా ఉన్నా కరువు, దుర్భిక్ష ప్రాంతం ఎక్కువగానే ఉందన్నారు. సాగుకు యోగ్యమై, నీరందక దశాబ్దాలుగా బీడు భూములున్నాయి అని పూర్తిగా బేసిన్‌లోనే ఉందన్నారు. ఏ ప్రమాణాలను ఆధారంగా తీసుకున్నా కూడా కృష్ణా జలాల్లో తెలంగాణకు 70శాతానికిపై జలాలు దక్కాలి కానీ గత ప్రభుత్వ ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణకు తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. అయినా దశాబ్దాలు ఉమ్మడి పాలకులు పాలమూరుకు కృష్ణా జలాలు దక్కకుండా చేశారని గుర్తు చేశారు. ఉమ్మడి పాలనలో జలహక్కులపై, డిమాండ్లపై ట్రిబ్యునల్ ఎదుట గొంతు వినిపించే అవకాశం లేకుండా పోయింది కానీ తెలంగాణ ఏర్పాటు తరువాత, ట్రిబ్యునల్ ఎదుట వాదనలు వినిపించుకునే సువర్ణ అవకాశం దక్కింది కాబట్టి దీనిని తెలంగాణ ప్రభుత్వం ఉపయోగించుకోవాలన్నారు.



ఆ జలాల్లో పాలమూరుకు 90టీఎంసీలు, దిండికి 30పోగా, పాలమూరు జిల్లాలోని మిగతా వరద ఆధారిత అన్ని ప్రాజెక్టులకు నికర జలాలను కేటాయించుకోవచ్చు. ఎవరి దయాదక్షిణ్యాలపై ఆధారపడాల్సిన అవసరమే లేదన్నారు. కేంద్రం, ఏపీ ముందు మోకరిల్లాల్సిన పనే లేదని రేవంత్‌రెడ్డి న్యాయబద్ధంగా, సాధికారితగల ట్రిబ్యునల్‌లో వాటా సాధించేందుకు యత్నాలు మాని ఇప్పుడు పొరుగున ఏపీతో ప్రత్యేకంగా ఒప్పందాలు చేసుకునేందుకు సిద్ధమవడం దుర్మార్గం అన్నారు.ఎన్‌వోసీ పేరిట నమ్మబలికుతూ ఒప్పందాలకు సిద్ధమవ్వాలని చూస్తే పాలమూరులో మరో ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతామని కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెబుతామని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గవినోల శ్రీనివాస్ హెచ్చరించారు.



## ఉడాన్ కార్యక్రమంతో ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు స్వాగతం

సంగారెడ్డి, జూలై 17(వు దయం):

సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్‌లో ఉన్న సెయింట్ ఆంథోనీస్ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు స్వాగతం పలుకుతూ "UDAAN - విద్యార్థుల కలలకు రెక్కలు" అనే శీర్షికతో ఓరియంటేషన్ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.కళాశాల డైరెక్టర్ ఈ. విజయ్ కుమార్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు ప్రథమ సంవత్సరం నుంచే తమ భవిష్యత్తుకు స్పష్టమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని, తమ సామర్థ్యంపై నమ్మకం పెంచుకొని లక్ష్యాలను సాధించే దిశగా ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. అధ్యాపకులు విద్యార్థుల విజయానికి మార్గదర్శకులుగా ఎల్లప్పుడూ వెన్నంటి ఉంటారని, సమాజంలో వ్యక్తిత్వ వికాసానికి విలువైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.కళాశాల ప్రిన్సిపల్ జవహార్ మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉత్తమ వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కౌన్సిలర్ కృష్ణకుమారి, అధ్యాపకులు పాల్గొని ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ ప్రజల బకాయి చెల్లించాలి

- నందు నామాజీ డిమాండ్

నారాయణపేట, జూలై 17 (వుదయం ప్రతినిధి):



ఎన్నికల్లో ఎన్నికల గ్యారెంటీ తో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇవ్వవలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది నందు నామాజీ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహిళలకు నెలకు 2వేల5 వందలు,వృద్ధులకు,బీడీ కార్మికుల కు నెలకు 4 వేల పింఛన్లు,దివ్యాంగులకు6వేల పింఛన్లు,కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం,విద్యార్థినులకు స్కూటీలు,ఫీజు రీయింబ ర్స్మెంట్,రైతు కూలీలు,ఉపాధిహామీ కింద సంవత్సరానికి 12వేలు,ఆటో కార్మికులకు సంవత్సరానికి12 వేలు,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి,విద్యా భరోసా,2లక్షల ఉద్యోగాలు ఇలా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మూడేళ్లుగా వేల కోట్ల బకాయి పడి ఉందన్నారు.అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు పడిన బకాయి చెల్లించి తీరాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## విద్యార్థులు ప్రణాళికతో చదివితే మంచి ఫలితాలు

- వెనుకబడ్డ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల, జూలై 17 (వుదయం బ్యూరో):

ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఏ రంగంలోనైనా రాణించాలంటే విద్యార్థులు ప్రణాళికతో చదివి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం గద్వాలలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు తరగతి గదులకు వెళ్లి ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. ప్రభుత్వ ఎంఏఎల్‌డి డిగ్రీ కళాశాల విద్యార్థులు ఇంటర్న్‌షిప్ లో భాగంగా కంప్యూటర్, ఏఐ టెక్నాలజీపై పాఠశాల విద్యార్థులకు థియరీతోపాటు ప్రయోగపూర్వకంగా అవగాహన కలిగేలా బోధించాలని సూచించారు. విద్యార్థులు పాఠశాలకు తరచూ గైర్హాజరైతే ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను అర్థం చేసుకోలేకపోతారని, ప్రతి నిత్యం వస్తేనే వివిధ పాఠ్యాంశాలపై మంచి పట్టు సాధించవచ్చన్నారు. వెనుకబడ్డ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, 2026 27 విద్యా సంవత్సరంలో ఈ పాఠశాల నుంచే జిల్లా టాపర్ ఉండాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, ఈ పాఠశాలలో అదనపు తరగతి గదులు కూడా నిర్మించడంతో ప్రవేశాలు ఇంకా పెరగాలని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు విష్ణును ఆదేశించారు.

**యస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

అంతకుముందు 16వ వార్డ్ భీమ్ నగర్ పరిధిలోని పోలింగ్ స్టేషన్ నెంబర్ 256కు సంబంధించి బిఎల్ ఓలు నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎవరికైనా రెండు ఓట్లు ఉంటే గుర్తించి వారు ఏదో ఒక చోటే మ్యాపింగ్ అయ్యేలా ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. ఓటర్లకు ఇచ్చిన ఎన్నిమరేషన్ పత్రాలను పూరించాక తిరిగి తీసుకొని డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పిదాలు లేకుండా పారదర్శకంగా రూపొందించేందుకే ఎన్నికల సంఘం ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను చేపట్టిందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో గద్వాల తహసీల్దార్ హరికృష్ణ, ఎన్నికల డిటీ ఉదయ్ కిరణ్, ఆర్ఐ వెంకటేశ్వర్ రెడ్డి, సూపర్వైజర్ తిమ్మప్ప, బిఎల్ఓ సునీత, తదితరులున్నారు.



## మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం

- గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండల్ రెడ్డి

గజ్వేల్, జులై 17 (వుదయం ప్రతినిధి):

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే టి. నర్సారెడ్డిపై సోషల్ మీడియాలో కొందరు పనిగట్టుకుని చేస్తున్న తప్పుడు ప్రచారాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండల్ రెడ్డి శుక్రవారం పార్టీ నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. నర్సారెడ్డికి పెరుగుతున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక, రాజకీయంగా నష్టం చేయాలనే కుట్రతోనే ఈ దుష్ప్రచారానికి తెరలేపారని ఆయన మండిపడ్డారు.నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ అందరికీ అందుబాటులో ఉండే నర్సారెడ్డిని విమర్శించే అర్హత ఎవరికీ లేదని కొండల్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో గ్రూపులు సృష్టించి, చీలికలు తేవాలని చూస్తున్న ప్రతిపక్షాల వ్యూహాలు గజ్వేల్‌లో సాగవన్నారు. నర్సారెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో పార్టీ మరింత పుంజుకుంటోందని వివరించారు. నర్సారెడ్డి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే సహించేది లేదు. పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరించే ఇతర పార్టీల బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు గజ్వేల్ కాంగ్రెస్ భయపడదు అని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు జి. శ్రీనివాస్, సమీర్, ఎం. రాజు, ఎన్. రాములు గౌడ్, యు. శ్రీనివాస్ రెడ్డి, షరీఫ్, సురేష్, అజ్గర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నో ఏళ్ల విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం

- యంఎల్ఏ చొరవతో గుంపెనగూడెంలో కొత్త విద్యుత్ సదుపాయాలు



చర్ల, జూలై 17:(వుదయం ప్రతినిధి) చర్ల మండలంలోని గుంపెనగూడెం గ్రామంలో ఎన్నో ఏళుగా ప్రజలను వేధిస్తున్న విద్యుత్ సమస్యకు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చొరవతో శాశ్వత పరిష్కారం లభించిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.
గ్రామం నుంచి ప్రతిరోజూ రాకపోకలు సాగించే భారీ లారీల కారణంగా విద్యుత్ సర్వీస్ వైర్లు తరచూ తెగిపోవడంతో గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుండేది. ముఖ్యంగా అర్ధరాత్రి సమయంలో వైర్లు తెగిపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని తెలిపారు. విద్యుత్ శాఖ సిబ్బంది వచ్చే వరకు గంటల తరబడి విద్యుత్ లేక అవస్థలు పడాల్సి వచ్చేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ సమస్యను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి కేంద్ర ప్రభుత్వ జుగా పథకం (విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతం) చేసే పథకం కింద సుమారు రూ.3.5 లక్షల వ్యయంతో గ్రామంలో 35 కొత్త విద్యుత్ స్థంభాలు ఏర్పాటు చేయించడంతో పాటు కొత్త ట్రాన్స్‌ఫార్మర్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని .
దీంతో విద్యుత్ సరఫరా మరింత స్థిరంగా మారడంతో పాటు తరచూ ఎదురయ్యే వైర్లు తెగిపోవడం వంటి సమస్యలకు చెక్ పడిందని గ్రామస్తులు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై నిరంతరాయంగా విద్యుత్ అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# దోమల నివారణకు చర్యలు

మునగాల, జూలై 17( వుదయం):
మునగాల మండలం నారాయణగూడ గ్రామంలో దోమల వ్యాప్తిని నివారించేందుకు గ్రామ సర్పంచ్ కాంపాటి వెంకటేశ్వర్లు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామంలోని నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి, దోమల లార్వా పెరగకుండా డ్రైనేజీలు, మురుగు కాలువలు మరియు నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో టెమీఫాస్ మందును స్ప్రే చేయించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ కాంపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, ఆశా వర్కర్లు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# భూ రీ-సర్వే వేగవంతం చేయాలి

.. ఎల్‌నీనోకు అనుగుణంగా పంటల మార్పిడి చేపట్టాలి

: జిల్లా కలెక్టర్ అంకిత్

ప్రీ-ప్రైమరీ ప్రవేశాలను రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 17 (వుదయం ప్రతినిధి): జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం పాల్వంచ మండలంలో విస్తృతంగా పర్యటించి భూ రీ-సర్వే పనులను పరిశీలించడంతో పాటు రైతులకు ఎల్‌నీనో ప్రభావంపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యా ప్రమాణాలు, ప్రీ-ప్రైమరీ ప్రవేశాలపై అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.
ముందుగా సారేకల్లు గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, సంబంధిత అధికారులను పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ రీ-సర్వే కార్యక్రమం ద్వారా భూముల హద్దులు ఖచ్చితంగా నిర్ధారించబడటంతో పాటు భూ రికార్డులు నవీకరించబడతాయని తెలిపారు. దీంతో భూ వివాదాల పరిష్కారానికి దోహదపడటంతో పాటు భూ యజమానులకు పారదర్శకమైన రికార్డులు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.
సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, సర్వే నిర్వహణలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలతో సమన్వయం చేసుకుంటూ నిబంధనలకు అనుగుణంగా సర్వే నిర్వహించాలని సూచించారు. సారేకల్లు గ్రామపంచాయతీ పరిధిలో మొత్తం 28 సర్వే నంబర్లలో 84 ఎకరాల మేర భూ రీ-సర్వే కొనసాగుతోందని, మరో రెండు రోజుల్లో పనులు పూర్తి చేస్తామని అధికారులు కలెక్టర్‌కు వివరించారు.
అనంతరం కోడిపుంజుల వాగు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్‌నీనో ప్రభావంపై రైతుల అవగాహన సదస్సులో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ, వర్షపాతం తగ్గడంతో పాటు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడి చేపట్టాలని సూచించారు. అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా సజ్జలు, రాగులు, జొన్నలు, కొర్రలు, సామలు వంటి చిరుధాన్యాలు, కంది, పెసర, మినుము, నువ్వులు, పొద్దుతిరుగుడు వంటి తక్కువ నీటి అవసరమున్న పంటలను సాగు చేయాలని సూచించారు.
అదేవిధంగా మార్కెట్లో డిమాండ్ ఉన్న కూరగాయల సాగుపై దృష్టి సారించాలని, పంటల వైవిధ్యీకరణ, నీటి పొదుపు, శాస్త్రీయ సాగు విధానాలను అనుసరించడం ద్వారా ఎల్‌నీనో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సాంకేతిక సూచనలను పాటిస్తూ సాగు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.
తదనంతరం కరకవాగు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించి ప్రతిరోజూ నాణ్యమైన, పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థుల హాజరు, బోధన విధానం, అభ్యాస స్థాయిని పరిశీలించారు. ఐదో తరగతి విద్యార్థులతో ఇంగ్లీష్‌లో మాట్లాడించి వారి భాషా నైపుణ్యాలను పరీక్షించారు. విద్యార్థుల్లో ఇంగ్లీష్ భాషా ప్రావీణ్యం పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణ అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.
ప్రీ-ప్రైమరీ తరగతి గదిని పరిశీలించిన కలెక్టర్, 20 మంది విద్యార్థులు ఉండాల్సిన లక్ష్యానికి గాను ప్రస్తుతం 14 మంది మాత్రమే చేరినట్లు గుర్తించారు. మిగిలిన విద్యార్థుల చేరికల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టి రెండు రోజుల్లో ప్రీ-ప్రైమరీ ప్రవేశాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, హాజరు, బోధన నాణ్యత, అభ్యాస ఫలితాల మెరుగుదలకు అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
ఈ కార్యక్రమాల్లో కొత్తగూడెం ఆర్డీవో మధు, పాల్వంచ తహసీల్దార్ ధారాప్రసాద్, కోడిపుంజుల వాగు గ్రామ సర్పంచ్ మహేశ్వరి, సర్వే అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, రైతులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తాలిపేరు జలాలు పొలాల బాట

## ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటి విడుదల చేసిన ఎమ్మెల్యే



చర్ల, జూలై 17 :(వుదయం ప్రతినిధి)ఖరీఫ్ సాగుకు ఊతమిస్తూ తాలిపేరు ప్రాజెక్టు గేట్లను ఎత్తి కుడి, ఎడమ ప్రధాన కాలువలకు సాగునీటిని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శుక్రవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాలిపేరు ప్రాజెక్టు చర్ల, దుమ్ముగూడెం మండలాల రైతులకు వరప్రదాయినిగా నిలుస్తోందని అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 17 గ్రామాల రైతులు సాగునీటిని వినియోగించుకుంటూ పంటలు పండిస్తున్నారని తెలిపారు. కుడి ప్రధాన కాలువ ద్వారా 21,100 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. దుమ్ముగూడెం మండలంలోని రామారావుపేట, మారేడుబాక, నర్సాపురం, తూరుబాక, సీతారాంపురం తదితర గ్రామాలకు ఈ నీరు చేరుతుందని వివరించారు. అలాగే చర్ల మండలంలోని చర్ల, కలివేరు, కుర్నపల్లి గ్రామాలతో పాటు సుమారు 3,600 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనున్నట్లు తెలిపారు.
ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించడం మంచిదని రైతులకు సూచించారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు. గత ఏడాది తీవ్ర ఎండల పరిస్థితులు ఉన్నప్పటికీ రైతులకు ఇబ్బందులు కలగకుండా తాలిపేరు ప్రాజెక్టు నుంచి సాగునీటిని విడుదల చేశామని గుర్తుచేశారు. ఈ ఏడాది వరుణదేవుడు కరుణించి ఎగువ ప్రాంతాల్లో సమృద్ధిగా వర్షాలు కురిస్తే ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండుతుందని, రైతులకు ఎలాంటి నీటి కొరత ఉండదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇరిగేషన్ శాఖ అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం తాలిపేరు ప్రాజెక్టులో తగినంత నీటి నిల్వ ఉందని తెలిపారు. రైతులకు సాగునీరు సకాలంలో అందేలా అన్ని చర్యలు చేపడుతున్నామని, గతంతో పోలిస్తే మరింత మెరుగైన సేవలు అందించేందుకు శాఖ సిద్ధంగా ఉందని వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు యస్ఇ మహేశ్వరరావు, ఇఈ సయ్యద్ అహ్మద్ జానీ, డిఇఇ తిరుపతి, డిఇఇ భాగ్యరాజ్ రాథోడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిఓ శ్రీనివాసచారి, సిఐ రాజువర్మ, యస్సై నర్సిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాస్, ఆత్మ కమిటీ అధ్యక్షులు ఇందల బుచ్చిబాబు పెద్దమిడిసిలేరు సర్పంచ్ బొండబోయిన సుహాసిని ,
సరెం రాధ, సర్పంచ్ శ్యామల సీత, డిసిసి ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళీకృష్ణ, చీమకుర్తి వీరభద్రం, పోలిన లంకరాజు, పొట్రూ బ్రహ్మానందరెడ్డి, ఇందల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , రైతులు, స్థానిక నాయకులు, దుమ్ముగూడెం మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేయాలి

## బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్



మునగాల, జూలై 17 ( వుదయం):తెలంగాణ సర్కారుపై పోరుబాట కార్యక్రమంలో భాగంగా నేడు హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్ (సరూర్‌నగర్) ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న యువ సంగ్రామ సదస్సు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మునగాల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్ పార్టీ శ్రేణులు, యువతకు పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ఆరోపించారు. నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ యువ సంగ్రామ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
మునగాల మండలం నుంచి అధిక సంఖ్యలో యువకులు, పార్టీ కార్యకర్తలు ఈ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. యువత హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని తొగరు రమేష్ పేర్కొన్నారు.

# వాతావరణ మార్పులపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

## మండల వ్యవసాయ అధికారి లావణ్య



చర్ల, జూలై 17 :(వుదయం ప్రతినిధి)చర్ల మండల పరిధిలోని సుబ్బంపేట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రస్తుత వాతావరణ మార్పులు, ఖరీఫ్ సీజన్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి లావణ్య మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నందున రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తక్కువ నీటితో సాగు చేయగల పెసర, మినుము, జొన్న వంటి ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు సూచించారు. అలాగే వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వ్యవసాయ శాఖ అందించే సాంకేతిక సూచనలు, సలహాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. సరైన ప్రణాళికతో సాగు చేస్తే వర్షాభావ పరిస్థితులను అధిగమించి నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్బంపేట గ్రామ సర్పంచ్ కాక సత్యనారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారి అఫ్రిద్, పంచాయతీ కార్యదర్శి సర్వేశ్వరరావు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సిద్ధ గురువు రమణానంద మహర్షి న్యాయపోరాటానికి ఓయూ విద్యార్థుల సంపూర్ణ మద్దతు

యాదాద్రి భువనగిరి,జూలై 17 (వుదయం: విశ్వ వేదాంత గురువు ఆధ్యాత్మికత,ప్రేమ, కరుణను పంచిన సాయిబాబా పై అసత్య ప్రచారం,ఆరోపణలు చేస్తున్న వారి పట్ల సిద్ధ గురువు రమణానంద మహర్షి న్యాయపోరాటానికి ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి రమనేశ్వరమ్ లోని రమణానంద మహర్షి ఆశ్రమంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు మామిడాల రవికుమార్, ఆవుల మల్లేశం, పాలకుర్ల జానయ్య గౌడ్, వేముల కొండల గౌడ్ లు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా షిరిడి సాయిబాబా, సిద్ధ గురువు రమణానంద మహర్షి లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని , విమర్శకులకు , తగిన బుద్ధి చెప్పేందుకు భవిష్యత్తు కార్యాచరణతో ముందుకు సాగుతామని సందర్భంగా ప్రకటించారు. రమణానంద మహర్షి రచించిన “”శత ప్రశ్న శరసంధానం “ పుస్తక పఠనం జ్ఞానోదయం కలిగిస్తుందని సూచించారు. సమస్త మానవాళి ఆధ్యాత్మికత వైపు నడిపించి సుఖ సంతోషాలు, దైవ అనుగ్రహం పొందేందుకు నిత్యం అనేక రకాల కార్యక్రమాలతో ఆశ్రమాలతో నిత్యం
భక్తుల సందడి తో దైవ అనుగ్రహం పొందుతున్న అనుభూతిలో ఉన్న వారిపట్ల అభ్యంతరకరమైన, అసత్య ప్రచారాలను మానుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్, నరేష్ గౌడ్, శంకర్,ధీరజ్,గురు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

## సీఎస్ టీకే శ్రీదేవికి మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది వినతిపత్రం



సూర్యాపేట జులై 17; వుదయం :
సూర్యాపేట పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం హైదరాబాద్ లో రాష్ట్ర పురపాలక పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్ అండ్ డైరెక్టర్ టీ.కే. శ్రీదేవిని ఆమె కలిసి వినతిపత్రం సమర్పించారు.
చైర్‌పర్సన్ నివేదిత పలు అంశాలపై ప్రభుత్వ దృష్టిని ఆకర్షించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు వివిధ గ్రాంట్ల ద్వారా ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కోరారు.
మున్సిపాలిటీ ఇంజనీరింగ్ విభాగంలో టెక్నికల్ ఆఫీసర్, అసిస్టెంట్ ఇంజనీర్, పరిశుభ్రత విభాగంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటి భర్తీతోనే అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ సజావుగా సాగుతుందని వివరించారు. తాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు అదనపు పైప్‌లైన్ల ఏర్పాటుకు నిధులు అవసరమని, ప్రజలకు నిరంతరాయంగా నీరు అందించేందుకు సహకరించాలని కోరారు. తెలంగాణలో రెండో అతిపెద్ద జాతరగా పేరుగాంచిన శ్రీ లింగమంతుల స్వామి గుట్ట సమీప చెరువును సుందరీకరించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. దీనివల్ల పట్టణానికి ప్రత్యేక గుర్తింపు, పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందన్నారు. పట్టణంలో యూజీడీ పనుల అనంతరం తవ్విన రోడ్లను పునరుద్ధరించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని టీకే శ్రీదేవి దృష్టికి తీసుకెళ్లారు.
దీనిపై స్పందించిన సీఎస్ శ్రీదేవి, సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ తో నేరుగా ఫోన్ లో మాట్లాడి రోడ్ల పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.
పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. సూర్యాపేట సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని నివేదిత లక్షాది తెలిపారు.

# 150 మంది మహిళలకు కుట్టు శిక్షణ సర్టిఫికెట్ల పంపిణీ

- 90 వేల చెక్కు అందజేత:తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి




సూర్యాపేట జులై 17:వుదయం :సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో కుట్టు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి 10 వేల మంది మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి కల్పిస్తామని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తెలిపారు. బాలెంల గ్రామంలో మదర్ ఇండియా సేవా సంస్థ ఆధ్వర్యంలో 150 మంది మహిళలకు కుట్టు శిక్షణ పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ల కోసం తన సొంత నిధుల నుండి రూ. 90,000/- చెక్కును మదర్ ఇండియా సంస్థ నిర్వాహకురాలు బొజ్జ సంధ్యారెడ్డి కి అందజేశారు. అనంతరం 108 మంది మహిళలకు కుట్టు శిక్షణ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలుగా స్ప్రెడ్ ఇండియా ద్వారా సూర్యాపేట నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అనేక గ్రామాల్లో వాటర్ ప్లాంట్ల నిర్మాణం, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, టాయిలెట్ల నిర్మాణం, బెంచీలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, సైన్స్ ల్యాబ్‌ల నిర్మాణానికి సహాయం అందిస్తున్నామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలనే ఉద్దేశంతోనే ఈ కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టామని, దీని ద్వారా ప్రతి మహిళ స్వయం ఉపాధి పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న, కౌన్సిలర్లు జ్యోతి కరుణాకర్, నామ అరుణ, బైరబోయిన శ్రీనివాస్, పిల్లల రమేష్ నాయుడు, పాలగాని కృష్ణ, కోడి శిరీష, బాలెంల సర్పంచ్ మత నగేష్, కాంగ్రెస్ నాయకులు వల్దాసు దేవేందర్, ధర్మా నాయక్, తండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పిఏసిఎస్ చైర్మన్ సభ్యులకు ఘన సన్మానం



యాదాద్రి భూవనగిరి,జూలై 17 (వుదయం:యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు రమేష్ నాయక్ గారి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైనటువంటి ప్రాథమిక సహకార బ్యాంకు చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్ మరియు డైరెక్టర్లకు, లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కొరకు, రైతులకు అందుబాటులో అన్ని విధంగా సహకారం అందించాలని కొనియాడారు, ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్ జిల్లా నాయకులు రమేష్ నాయక్, యూత్ అధ్యక్షుడు దయ్యం బండ సర్పంచ్ సుధాకర్ నాయక్, గూగులోతు నరేందర్ నాయక్, చిన్న నాయక్ రమేష్ నాయక్, మహేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# అనారోగ్యంతో మనస్తాపం.. వేపచెట్టుకు ఉరివేసుకున్న వ్యక్తి



మునగాల, జూలై 17 (వుదయం): మునగాల మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో శుక్రవారం విషాద ఘటన చోటుచేసుకుంది. అనారోగ్యంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి వ్యవసాయ భూమిలోని వేపచెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు పెన్ పహాడ్ మండలం భక్తలపురం గ్రామానికి చెందిన చిట్యాల లింగయ్య (45), తండ్రి రాములు. ఆయనకు భార్య ఉపేంద్ర, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న లింగయ్య చికిత్స నిమిత్తం ఖమ్మంలోని ఆసుపత్రికి వెళ్లి, అనంతరం మునగాలలోని తన అత్తగారి ఇంటికి చేరుకున్నాడు. అక్కడి నుంచి రాత్రి తన బంధువుల గ్రామమైన తాడ్వాయికి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శుక్రవారం ఉదయం తాడ్వాయి గ్రామ సమీపంలోని వ్యవసాయ భూమిలో ఉన్న వేపచెట్టుకు ఉరివేసుకుని ఉన్న లింగయ్యను స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. భార్య, ఇద్దరు కుమార్తెల రోదనలు స్థానికులను కలచివేశాయి.
సమాచారం అందుకున్న మునగాల ఎస్సై సంజీవరెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# చక్కని ఆరోగ్యం

## మిగిలిపోయిన ఆహారాన్ని వేడి చేసి తింటున్నారా..



మిగిలిపోయిన ఆహారాన్ని మళ్లీ వేడి చేసి తినడం చాలా మందికి రోజువారీ అలవాటు. ఇలా చేయడం వల్ల సమయం ఆదా కావడంతోపాటు ఆహార వృథా కూడా తగ్గుతుంది. అయితే వండిన ఆహారాన్ని మళ్లీ వేడి చేసే విధానం కూడా వంట చేసినంతే ముఖ్యమని భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ (FSSAI) సూచిస్తోంది. సరైన పద్ధతిలో వేడి చేయకపోతే ఆహారంలో బ్యాక్టీరియా పెరిగి ఫుడ్ పాయిజనింగ్ వంటి ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తోంది. చాలామంది క్రితం రోజు కూర లేదా పప్పును వేడి చేస్తూ దానిలో తాజాగా వండిన కూర లేదా పప్పును కలిపేస్తుంటారు. అయితే ఇలా చేయకూడదని ఎఫ్ఎస్ఎస్ఏఐ సూచిస్తోంది. తాజాగా వండిన ఆహారం, మిగిలిన ఆహారం ఉష్ణోగ్రతలు, తాజాదనం వేర్వేరుగా ఉంటాయి. కాబట్టి రెండింటినీ విడివిడిగా బాగా వేడి చేసి, అవసరమైతే తర్వాత మాత్రమే కలపడం మంచిది. ఒకే ఆహారాన్ని పదే పదే వేడి చేసి మళ్లీ ఫ్రిజ్‌లో పెట్టడం కూడా మంచిది కాదు. ప్రతిసారి ఫ్రిజ్ నుంచి బయటకు తీసి వేడి చేసి, మళ్లీ చల్లబరిచి నిల్వ చేయడం వల్ల బ్యాక్టీరియా పెరిగే అవకాశాలు ఎక్కువవుతాయి. అందుకే ఒకసారి మాత్రమే వేడి చేసి తినేలా ముందుగానే అవసరమైన పరిమాణాన్ని తీసుకోవడం ఉత్తమం. మిగిలిన ఆహారాన్ని మొత్తం వేడి చేయకుండా, తినాల్సినంత మాత్రమే తీసుకుని వేడి చేయాలి. మిగతా ఆహారాన్ని ఫ్రిజ్‌లో అలాగే ఉంచడం వల్ల దాని నాణ్యత సురక్షితంగా ఉంటుంది. ఉదాహరణకు నలుగురికి సరిపడే పులావ్ మిగిలి ఉండి ఒక్కరే తినాల్సి వస్తే, మొత్తం కాకుండా ఒక్క సర్వింగ్ మాత్రమే వేడి చేసుకోవాలి. మైక్రోవేవ్‌లో ఆహారం వేడి చేసేటప్పుడు మధ్య మధ్యలో బాగా కలపాలి. చాలాసార్లు పైభాగం మాత్రమే వేడిగా ఉండి, లోపల మాత్రం చల్లగానే ఉంటుంది. ఇలా సమానంగా వేడి కాకపోతే కొన్ని ప్రాంతాల్లో బ్యాక్టీరియా జీవించే అవకాశం ఉంటుంది. అందుకే ఆహారం మొత్తం సమానంగా వేడెక్కేలా కలుపుతూ వేడి చేయడం అవసరం. ఫ్రీజర్‌లో నిల్వ చేసిన ఆహారాన్ని నేరుగా స్టవ్‌పై లేదా మైక్రోవేవ్‌లో వేడి చేయకూడదు. ముందుగా పూర్తిగా కరిగిన తర్వాత మాత్రమే వేడి చేయాలి. లేదంటే బయట భాగం ఎక్కువగా వేడెక్కి, లోపల చల్లగా ఉండే అవకాశం ఉంటుంది. దీనివల్ల ఆహారం సురక్షితంగా మారదు. సరిగా వేడి చేయని ఆహారం చూసేందుకు లేదా వాసనకు బాగానే అనిపించినా, అందులో బ్యాక్టీరియా ఉండే అవకాశం ఉంటుంది. అలాంటి ఆహారం తీసుకుంటే కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, జ్వరం వంటి ఫుడ్ పాయిజనింగ్ లక్షణాలు కనిపిస్తాయి. మిగిలిన ఆహారాన్ని సరైన పద్ధతిలో నిల్వ చేసి, అవసరమైనంత మాత్రమే ఒక్కసారి వేడి చేసి తీసుకోవడం ద్వారా ఆహార వృథాను తగ్గించడంతోపాటు కుటుంబ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని ఆహార భద్రత నిపుణులు సూచిస్తున్నారు.

## ప్రొటీన్‌కు ప్లేస్ ఇవ్వండి..



పప్పులు, వేయించిన శనగలు, మొలకెత్తిన విత్తనాల్లో పుష్కలంగా ప్రొటీన్ దొరుకుతుంది. పాలు తీసుకుంటే క్యాల్షియంతోపాటు ప్రొటీన్ వస్తుంది. పెరుగుతో మంచి బ్యాక్టీరియా అందుతుంది. అలానే కేవలం గోధుమ పిండికి బదులుగా రాగి, శనగ, సోయాబీన్స్ కలిపిన మల్టీగ్రెయిన్ గోధుమపిండిని ఉపయోగించండి. పల్లీలు, బాదం, నువ్వులు, ఫ్లాక్‌సీడ్స్, గుమ్మడి గింజలను సలాడ్స్‌లో, ఓట్స్‌లో చేర్చి తీసుకోండి. ఇక మాంసాహారులు గుడ్లు, చికెన్, చేపలు, సోయా ఉత్పత్తులు రోజూవారీ ఆహారంలో చేర్చుకోవడంతో అందుబాటు ధరలో ఉండే అధిక ప్రొటీన్‌ను పొందవచ్చు. ప్లేట్‌లో ప్రొటీన్ రిచ్ ఫుడ్‌ని చేర్చుకోవడం వల్ల కావాల్సిన శక్తి లభిస్తుంది. దాంతోపాటు ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉంటుంది. దీనివల్ల చిరుతిళ్ల గొడవ ఉండదు. మరెందుకు ఆలస్యం మీ డైట్‌లో తగినంత ప్రొటీన్ ఉండేలా ప్రణాళికలు అమలు చేయండి.

## ప్రెగ్నెన్సీలో డయాబెటిస్ వస్తే భవిష్యత్తులో ప్రమాదమా?

గర్భధారణ సమయంలో మహిళ శరీరంలో ఎన్నో హార్మోన్ల మార్పులు జరుగుతాయి. ఈ మార్పుల కారణంగా కొందరిలో రక్తంలో చక్కెర స్థాయిలు తాత్కాలికంగా పెరుగుతాయి. ఈ పరిస్థితినే గర్భధారణ మధుమేహం అంటారు. సాధారణంగా ప్రసవం తర్వాత ఈసమస్య తగ్గిపోతుంది. అయితే, భవిష్యత్తులో టైప్-2 మధుమేహం వచ్చే ప్రమాదాన్ని ఇది పెంచే అవకాశం ఉందని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. స్వీడన్‌లో నిర్వహించిన ఒక అధ్యయనంలో 10 లక్షలకు పైగా మహిళల ఆరోగ్య వివరాలను పరిశీలించారు. ఈ పరిశోధన ఫలితాలు జర్నల్ ఆఫ్ క్లినికల్ మెడిసిన్‌లో



ప్రచురితమైంది. గర్భధారణకు ముందు పూర్తిగా ఆరోగ్యంగా ఉన్న మహిళలకు కూడా గర్భధారణ మధుమేహం వస్తే, భవిష్యత్తులో టైప్-2 మధుమేహం వచ్చే ప్రమాదం పెరుగుతుందని పరిశోధకులు గుర్తించారు. గర్భధారణ సమయంలో విడుదలయ్యే కొన్ని హార్మోన్లు ఇన్సులిన్ సరిగా పనిచేయకుండా ప్రభావితం చేస్తాయి. దీంతో శరీరంలో ఇన్సులిన్ నిరోధకత పెరిగి, రక్తంలో చక్కెర స్థాయిలు అధికమవుతాయి. ఈ పరిస్థితినే గర్భధారణ మధుమేహం అంటారు. చాలా సందర్భాల్లో దీనికి బయటకు కనిపించే ప్రత్యేక లక్షణాలు ఉండవు. గర్భధారణ సమయంలో చేసే సాధారణ రక్త పరీక్షల ద్వారానే దీన్ని గుర్తిస్తారు. సరైన ఆహారం, వ్యాయామం, అవసరమైతే వైద్యుల సూచనలతో దీనిని నియంత్రించవచ్చు. ఈ పరిశోధనలో గర్భధారణ సమయంలో మధుమేహం వచ్చిన మహిళలకు, తర్వాత జీవితంలో టైప్-2 మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని గుర్తించారు. ఊబకాయం ఉన్న మహిళల్లో ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉన్నప్పటికీ, సాధారణ బరువు ఉన్న మహిళలు కూడా ఈ ప్రమాదం నుంచి పూర్తిగా బయటపడలేరని అధ్యయనం వెల్లడించింది. ఆరోగ్య నిపుణుల ప్రకారం.. గర్భధారణ అనేది మహిళకు ఒక రకమైన ఒత్తిడి వంటిది.

## దోమలు కొందరినే ఎక్కువగా ఎందుకు కుడతాయో తెలుసా?

దోమలు 'నన్నే ఎందుకు ఎక్కువగా కుడుతున్నాయి?' అనే సందేహం చాలామందికి ఉంటుంది. అయితే దీనికి యాదృచ్ఛికం మాత్రమే కారణం కాదు. మన శరీరం నుంచి విడుదలయ్యే కార్బన్ డయాక్సైడ్, చెమటలోని రసాయనాలు, శరీర ఉష్ణోగ్రత, బ్లడ్ గ్రూప్, చర్మంపై ఉండే బ్యాక్టీరియా వంటి అనేక అంశాలు దోమలను ఆకర్షిస్తాయని పరిశోధనలు చెబుతున్నాయి. అందుకే ఒకే గదిలో ఉన్నప్పటికీ కొందరినే దోమలు ఎక్కువగా కుడుతుంటాయని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్య నిపుణుల ప్రకారం.. మనం శ్వాస తీసుకుని వదిలినప్పుడు కార్బన్ డయాక్సైడ్ విడుదల అవుతుంది. దోమలు ఈ వాయువును దూరం నుంచే గుర్తించగలవు. వ్యాయామం చేసే వారు లేదా శారీరకంగా ఎక్కువ శ్రమించే వారు ఎక్కువ కార్బన్ డయాక్సైడ్ విడుదల చేస్తారు. అందుకే వారివైపు దోమలు ఎక్కువగా ఆకర్షితమవుతాయి. మన చెమటలో ఉండే లాక్టిక్ యాసిడ్, అమ్మోనియా వంటి రసాయనాలు దోమలను ఆకర్షిస్తాయి. అలాగే శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండే వారిని కూడా దోమలు త్వరగా గుర్తిస్తాయి. కొన్ని అధ్యయనాల



ప్రకారం.. 'O' బ్లడ్ గ్రూప్ ఉన్నవారిని దోమలు ఎక్కువగా ఆకర్షించే అవకాశం ఉందని గుర్తించారు. 'A' బ్లడ్ గ్రూప్ ఉన్నవారితో పోలిస్తే, 'O' గ్రూప్ ఉన్నవారిని దోమలు ఎక్కువగా ఆకర్షిస్తాయని పరిశోధనల్లో వెల్లడైంది. 'B' బ్లడ్ గ్రూప్ ఉన్నవారు ఈ రెండింటి మధ్యస్థంగా ఉన్నట్లు చెబుతున్నారు. కొంతమంది శరీర లక్షణాలు దోమలను ఎక్కువగా ఆకర్షించేలా ఉండవచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి.

## అది మెదడు ఆడే ఆటేనట..!

అమ్మా, స్కూల్లో టీచర్ సోషల్ బుక్ తీయమంటే... సైన్స్ పుస్తకం తీస్తున్నా. ఇంట్లో నా రూమ్‌కి వెళ్లబోయి మాస్టర్ బెడ్‌రూమ్‌కి వెళ్లిపోతున్నా... ఏమైంది అమ్మా నాకు? ఇలా మీ పిల్లలూ అడు



గుతున్నారా? కంగారు పడకండి. వాళ్లు కావాలని ఈ పొరపాట్లు చేయడం లేదని సైకాలజీ నిపుణులు చెబుతున్నారు. సైన్స్‌లో దీన్నే 'యాక్షన్ స్లిప్' అంటున్నారు. మనకు బాగా అలవాటైన పనులను మెదడు ఆటోపైలట్ మోడ్‌లో చేసుకుంటూ వెళ్తుందట. అలాగే సోషల్ పుస్తకానికి బదులుగా సైన్స్ బుక్ తీయడాన్ని 'డిస్క్రిప్షన్ ఎర్రర్' అంటున్నారు. అంటే ఒకేలాంటి వస్తువులు ఉన్నప్పుడు ఏకాగ్రత కాస్త పక్కకు మళ్లినా మెదడులో ఇలా అయోమయం నెలకొంటుందట. ఈ రెండు స్థితుల్ని కలిపి 'ఆబ్సెంట్ మైండెడ్‌నెస్' అని చెబుతున్నారు నిపుణులు. ఈ లోపాలను సవరించాలంటే... పిల్లలకి మనం ఏదైనా పని చెప్పినప్పుడు... 'నేను ఏం చెప్పానో ఒకసారి మళ్లీ చెప్పు' అని మృదువుగా అడగాలి. తన నోటితోనే మీరు చెప్పిన విషయాన్ని మరోసారి చెప్పించాలి. ఇలా చేస్తే ఆ విషయం వాళ్ల మెదడులో రిజిస్టరవుతుంది. ఇక, పుస్తకాల విషయంలో సబ్జెక్టుని బట్టి పుస్తకాలకు బ్లూ, గ్రీన్ వంటి రంగుల అట్టలు వేయాలి. రంగులను మన మెదడు త్వరగా గుర్తిస్తుంది కాబట్టి, వాళ్ల ధ్యాస మళ్లదు. వీటితోపాటు ఏకాగ్రతను పెంచడానికి పజిల్స్, చదరంగం వంటి మైండ్‌ఫుల్ గేమ్స్ ఆడిస్తే జ్ఞాపకశక్తి పెరుగుతుందని చెబుతున్నారు.

## పేపర్ బ్యాగే ఎందుకు?



మన ఇంట్లో మామిడి, అరటి పండు వంటివి సరిగా పండకపోతే పేపర్ బ్యాగ్‌లో పెట్టడం చూస్తున్నాం. కానీ, ఎప్పుడైనా అది ఎలా సాధ్యమవుతుందో గమనించారా? మనలో చాలామంది గొప్ప చెఫ్స్, సెలెబ్రిటీలు చెప్పిన చిట్కాలు చదవడానికి ఆసక్తి చూపిస్తున్నాం. కానీ, ఒక్కసారి మన ఇంట్లో మన నానమ్మ, అమ్మ చేసే ఈ చిన్ని మ్యాజిక్‌ను గమనించారా? కొన్ని దశాబ్దల నుంచి ఇలా చేస్తూ వస్తున్నారు. కాలక్రమేణ 'ఎలా.. ఎందుకు' అనే ప్రశ్నలు అడగకపోవడం వల్ల మర్చిపోయిన ఈ మ్యాజిక్ వెనుక రహస్యాన్ని తెలుసుకుందాం. పండ్లలో రెండు రకాలు క్లైమెటిక్, నాన్ క్లైమెటిక్ అని ఉంటాయి. ఎథిలీన్ విడుదల చేసేవి.. విడుదల చేయనివి. ఎథిలీన్ విడుదల చేసే పండ్లు క్లైమెటిక్ కోవకు చెందినవి. ఇవి పండటానికి చెట్టుకే ఉండనవసరం లేదు. చెట్టు నుంచి కోసిన తరువాత కూడా ఇలా పేపర్ బ్యాగ్‌లో ఉంచితే గ్యాస్ విడుదల చేసి పండుతాయి. కానీ, పుచ్చకాయ, నిమ్మ, చెర్రీ, దోసకాయ వంటి నాన్ క్లైమెటిక్ పండ్లు, కూరగాయలు కోసిన తర్వాత పక్వానికి రావు. ఎథిలీన్‌ను విడుదల చేయవు కాబట్టి, వీటిపై ఈ చిట్కా పనిచేయదు. అవి పండాలంటే కచ్చితంగా చెట్టుకే ఉండాలి. లేకపోతే తగిన రుచి, పక్వం, తీపిని సమకూర్చుకోలేవు. పేపర్ బ్యాగ్‌లోనే ఎందుకంటే ఆపిల్, మామిడి, కివీ, పీచ్, అవకాడో వంటి పండ్లు పక్వం చెందే సమయంలో 'ఎథిలీన్' అనే సహజ వాయువును విడుదల చేస్తాయి. ఈ ప్రక్రియలో కార్బన్ డయాక్సైడ్, ఆక్సిజన్ ప్రధాన పాత్ర పోషిస్తాయి. కార్బన్ డయాక్సైడ్‌ను బంధించకుండా దానికి తగిన తోవను చూపడంలోనూ, ఆక్సిజన్ లోపలికి వచ్చే వెసులుబాటును పేపర్ బ్యాగ్ కల్పిస్తుంది. ఈ పండ్లను ప్లాస్టిక్ కవర్‌లో ఉంచితే కార్బన్ డయాక్సైడ్ బయటికి వెళ్లే అవకాశం లేక, ఆక్సిజన్ లోనికి వచ్చే మార్గం లేక.. పండ్లు కుళ్లిపోతాయి.

## విరామంతో వ్యాయామం చేద్దాం..

ఉరుకుల పరుగుల జీవితంలో మహిళలకు తమ ఆరోగ్యంపైన దృష్టిపెట్టే అవకాశమే ఉండట్లేదు. ముఖ్యంగా ఇల్లు, ఆఫీసు బాధ్యతల మధ్య జిమ్‌కు వెళ్లడం అందరికీ సాధ్యం కాకపోవచ్చు. ఇలాంటప్పుడు ఈ 'మినీ వర్కౌట్లు' ఎంచుకోండి. కోరుకున్న ఫలితాల్ని సులువుగా అందుకోవచ్చు అంటున్నారు నిపుణులు. ఉదయం లేచిన వెంటనే నేరుగా వంటగదిలోకి పరుగెత్తడం మనలో చాలామందికి అలవాటు. బదులుగా ఓ ఐదు నిమిషాల పాటు శరీరాన్ని స్ట్రెచ్ చేయండి. ఆ తర్వాతే పనిలోకి దిగండి. దీనివల్ల రోజంతా చురుగ్గా పని చేసుకోగలరు. చిన్న మార్పే కానీ పెద్ద ప్రయోజనం ఇస్తుంది. మధ్యాహ్నమో లేదా సాయంత్రం వేళలోనో కాస్త సమయం దొరికితే... స్క్వాట్స్, మెట్లు ఎక్కి దిగడం వంటి సులువైన వ్యాయామాలు చేయండి. ఇవి కాళ్లు, నడుము కండరాలను బలోపేతం చేస్తాయి. వంటింట్లో పనులు చేసుకునేటప్పుడు కాసేపు కాలి వేళ్లపై నిలబడండి. దీని వల్ల కాళ్ల నరాలు ఉత్తేజితమవుతాయి. కుర్చీని ఆధారంగా చేసుకుని డిప్స్ చేయడం వల్ల చేతుల కండరాలు దృఢంగా



తయారవుతాయి. గోడ కుర్చీ కూడా వేయొచ్చు. అలానే, హృదయ స్పందన రేటు మెరుగుపడటానికి ఇంట్లోనే కాసేపు వేగంగా నడవడం, స్పాట్ జాగింగ్ వంటివి చేసినా మంచిదే. రక్తప్రసరణ సజావుగా సాగడానికి ఈ కసరత్తులు తోడ్పడతాయి. అధిక బరువు సమస్యనూ అదుపులో ఉంచుతాయి. చిన్న చిన్న విరామాలతో ఈ వర్కవుట్లు చేయడం వల్ల అలసటా రాదు. పైగా శారీరకంగానే కాదు... మానసికంగానూ దృఢంగా మారుస్తాయి. మీరూ ప్రయత్నించి చూడండి.

## కడుపుబ్బరం.. ఇవీ కారణం కావచ్చు..!

ఇష్టమైన ఆహారం ఎక్కువగా లాగించినా, మలబద్ధకం ఉన్నా, కడుపులో గ్యాస్ ఏర్పడినా, నీళ్లు ఎక్కువగా తాగినా, నెలసరి సమయంలో.. ఇలా పలు సందర్భాల్లో కడుపు ఉబ్బరంగా అనిపించడం సహజమే! దాంతో తలెత్తే అసౌకర్యం వల్ల ఇతర పనులపై దృష్టి పెట్టలేం.. మరి, ఈ సమస్యను తగ్గించుకోవాలంటే కొన్ని చిన్న చిన్న చిట్కాలు పాటించాలంటున్నారు నిపుణులు. పీచు, ద్రవాహారం తక్కువగా తీసుకోవడం.. వ్యాయామం చేయకపోవడం.. వంటివి మలబద్ధకానికి దారితీస్తాయంటున్నారు నిపుణులు. ఈ సమస్య వల్ల కడుపుబ్బరం సమస్య తలెత్తవచ్చని చెబుతున్నారు. అందుకే పీచు అధికంగా ఉండే ఆహార పదార్థాల్ని రోజూ తీసుకోవడం మంచిదని సలహా ఇస్తున్నారు. ఈ క్రమంలో మహిళలు రోజూ తాము తీసుకునే ఆహారంలో పీచు పదార్థం ఉండేలా చూసుకోవాలి. తృణధాన్యాలు, పండ్లు, కాయగూరలు, పప్పులు, నట్స్, గింజల్లో.. పీచు అధికంగా ఉంటుంది. వీటితో పాటు ద్రవాహారం ఎక్కువగా తీసుకోవాలి. అలాగే క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలంటున్నారు నిపుణులు. సమయం లేదనో, ఇతర కారణాల రీత్యానో కొంతమంది గబగబా భోజనం చేసేస్తుంటారు.



కడుపులో గ్యాస్, ఉబ్బరానికి ఇది కూడా ఓ కారణమే అంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఇలా త్వరత్వరగా తినడం వల్ల ఆహారంతో పాటు గాలి కూడా కడుపులోకి వెళ్లిపోయి ఈ సమస్యల్ని తెచ్చిపెడుతుందట! అందుకే భోజనానికి కనీసం అరగంటైనా కేటాయించమంటున్నారు. అలాగే ఆహారాన్ని నెమ్మదిగా నమిలి తినడమూ ముఖ్యమేనట! ఈ క్రమంలో పదార్థం రుచిని ఆస్వాదించడంతో పాటు జీర్ణవ్యవస్థ కూడా చురుగ్గా ఉంటుందని, మరీ ఎక్కువ ఆహారం తీసుకోకుండానూ జాగ్రత్తపడచ్చని చెబుతున్నారు. కడుపులోని మంచి బ్యాక్టీరియా ఉబ్బరాన్ని తగ్గిస్తుందట! ఇందుకోసం ప్రొబయోటిక్స్ ఎక్కువగా ఉండే పెరుగు, మజ్జిగ.. వంటివి రోజువారీ ఆహారంలో భాగం చేసుకోమంటున్నారు నిపుణులు. రాత్రుళ్లు ఆలస్యంగా తినడం, అర్ధరాత్రి దాటాక పడుకోవడం వల్ల నిద్ర సరిపోదు. తద్వారా ఆహారం అరక్కపోవడం, గ్యాస్, కడుపుబ్బరం.. వంటి సమస్యలొస్తాయంటున్నారు నిపుణులు. అందుకే త్వరగా తినడం, వేళకు పడుకోవడం మంచిదని చెబుతున్నారు.

## చాక్లెట్లు రుచి కోల్పోకుండా ఉండాలంటే ..

చాక్లెట్ అంటే చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరికీ ఇష్టమైన తీపి పదార్థం. అయితే దానిని సరైన విధంగా నిల్వ చేయకపోతే రుచి, సువాసన, మెత్తదనం తగ్గిపోవడమే కాకుండా తెల్లని మచ్చలు కూడా కనిపిస్తాయి. కొన్ని సాధారణ జాగ్రత్తలు పాటిస్తే ప్యాకెట్‌లో ఉండే చాక్లెట్ బార్లు ఎక్కువకాలం తాజాగా, రుచికరంగా ఉంటాయి. చాక్లెట్‌లో ఉండే కోకో బటర్ ఉష్ణోగ్రత మార్పులకు చాలా సున్నితంగా



స్పందిస్తుంది. అధిక వేడి లేదా తరచూ మారే ఉష్ణోగ్రతల కారణంగా కోకో బటర్ పైకి వచ్చి చాక్లెట్‌పై తెల్లని పొర ఏర్పడుతుంది. దీనిని ఫ్యాట్ బ్లూమ్ అంటారు. ఇది ఆరోగ్యానికి హానికరం కాకపోయినా చాక్లెట్ రుచి, నాణ్యతపై ప్రభావం చూపుతుంది. అలాగే చాక్లెట్ చుట్టుపక్కల ఉన్న ఆహార పదార్థాల వాసనను సులభంగా పీల్చుకునే స్వభావం కలిగి ఉంటుంది. చాక్లెట్‌ను 15 నుంచి 20 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలో, చల్లగా, పొడిగా ఉండే ప్రదేశంలో నిల్వ చేయడం ఉత్తమం. నేరుగా ఎండ తగలని అల్మరా, డ్రాయర్ లేదా ప్యాంట్రీలో ఉంచడం మంచిది. ఒకే రకమైన ఉష్ణోగ్రత ఉండే ప్రదేశంలో నిల్వ చేస్తే చాక్లెట్ నాణ్యత ఎక్కువకాలం నిలుస్తుంది. సాధారణ పరిస్థితుల్లో చాక్లెట్‌ను ఫ్రిజ్‌లో ఉంచాల్సిన అవసరం ఉండదు. ఫ్రిజ్‌లోని తేమ కారణంగా చాక్లెట్‌పై షుగర్ బ్లూమ్ అనే తెల్లని పొర ఏర్పడే అవకాశం ఉంటుంది. అలాగే ఫ్రిజ్‌లో ఉన్న ఇతర ఆహార పదార్థాల వాసనను కూడా చాక్లెట్ పీల్చుకుంటుంది. అయితే వేసవిలో లేదా అధిక వేడి, తేమ ఉండే ప్రాంతాల్లో గది ఉష్ణోగ్రత 20 డిగ్రీల కంటే ఎక్కువగా ఉంటే ఫ్రిజ్‌లో నిల్వ చేయడం మంచి ఎంపికగా ఉంటుంది. చాక్లెట్‌ను ఫ్రిజ్‌లో ఉంచాల్సి వస్తే ముందుగా దానిని అసలు ప్యాకెట్ లేదా అల్యూమినియం ఫాయిల్‌తో బాగా చుట్టాలి. అనంతరం గాలి చొరబడని డబ్బాలో ఉంచాలి. ఉల్లి, వెల్లుల్లి వంటి ఘాటైన వాసన వచ్చే ఆహార పదార్థాలకు దూరంగా నిల్వ చేయాలి. ఫ్రిజ్ నుంచి బయటకు తీసిన వెంటనే ప్యాకెట్‌ను తెరవకుండా, ముందుగా అది గది ఉష్ణోగ్రతకు చేరుకునే వరకు వేచి ఉండాలి. ఇలా చేయడం వల్ల చాక్లెట్‌పై నీటి బిందువులు ఏర్పడకుండా ఉంటాయి. చాక్లెట్‌ను స్టవ్, ఓవెన్ వంటి వేడి ఎక్కువగా ఉండే ప్రాంతాల దగ్గర ఉంచకూడదు. నేరుగా సూర్యకాంతి తగిలే ప్రదేశాల్లో నిల్వ చేయకూడదు. తేమ ఎక్కువగా ఉండే ప్రదేశాలను కూడా నివారించాలి. అలాగే తరచూ వేడి నుంచి చల్లదనం, చల్లదనం నుంచి వేడి వాతావరణానికి మార్చడం కూడా చాక్లెట్ నాణ్యతను దెబ్బతీస్తుంది. డార్క్ చాక్లెట్‌లో పాల పదార్థాలు తక్కువగా ఉండటం వల్ల అది మిల్క్ చాక్లెట్ లేదా వైట్ చాక్లెట్‌తో పోలిస్తే ఎక్కువకాలం నిల్వ ఉంటుంది. సరైన విధంగా భద్రపరిస్తే చాలా చాక్లెట్ బార్లు నెలల తరబడి మంచి నాణ్యతతో ఉంటాయి.

## ట్రూకాలర్ వంటి యాప్‌లు స్పామ్ డేటాను టెల్కోలకివ్వాలి



ట్రూకాలర్ వంటి కాల్ నిర్వహణ యాప్‌లకు టెలికాం నియంత్రణాధికార సంస్థ ట్రాయ్ కొత్త నిబంధనలను తీసుకురానుంది. ఇందుకోసం టెలికాం కమర్షియల్ కమ్యూనికేషన్స్ కస్టమర్ ప్రిఫరెన్స్ రెగ్యులేషన్స్ (టీసీసీసీపీఆర్)కు సవరణలు చేయాలనీ ప్రతిపాదించింది. తద్వారా కాల్ నిర్వహణ యాప్‌లు, 'వినియోగదార్లు అందించే స్పామ్ సమాచారాన్ని' టెలికాం కంపెనీ (టెల్కో)లతో పంచుకోవాలని నిర్దేశిస్తోంది. ఈ సవరణలకు కొద్ది వారాల్లోనే తుదిరూపునిస్తారని ఈ అంశంతో సంబంధమున్న వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం వినియోగదార్లు లేవనెత్తే స్పామ్ రిపోర్టులన్నీ, యాప్‌ల వద్దే ఉంటున్నాయి. టెల్కోలతో ఆ సమాచారాన్ని అవి పంచుకోవడం లేదు.




# పైలట్ ప్రాజెక్ట్‌కు ఆర్‌బీఐ సన్నాహాలు!



మార్కెట్‌లోకి త్వరలో పాలిమర్ నోట్లు రంగ ప్రవేశం చేయనున్నాయి. కొత్త తరహా కరెన్సీని ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తెచ్చేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సన్నాహాలు చేస్తోంది. 2027 నాటికి పూర్తి స్థాయిలో వినియోగంలోకి తేవాలన్నది ఆర్‌బీఐ ఆలోచనగా ఉందని ఎన్డీటీవీ ప్రాఫిట్ తన కథనంలో పేర్కొంది. పైలట్ ప్రాజెక్ట్‌లో భాగంగా తొలుత రూ.10, 20 విలువైన బ్యాంక్ నోట్లను ఆర్‌బీఐ వినియోగంలోకి తీసుకురానుంది. వీటిపై అభిప్రాయాలను సేకరించి పూర్తి స్థాయిలో 2027 నుంచి వినియోగంలోకి తీసుకురావాలన్నది ప్రణాళిక. పాలిమర్ నోట్లు వచ్చినప్పటికీ.. పేపర్ కరెన్సీ ఎప్పటిలానే కొనసాగుతుంది. దశలవారీగా పాలిమర్ నోట్లు మార్కెట్‌లోకి చలామణీకి రానున్నాయి. పాలిమర్ కరెన్సీ నోట్ల ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఇటీవల వెల్లడించారు. ఈ కొత్త తరహా కరెన్సీ నోట్లను ముద్రించడానికి ఉపయోగించే ప్రత్యేకమైన పదార్థమైన పాలిమర్ సబ్‌స్ట్రేట్ షీట్ల తయారీ, సరఫరా కోసం ఆర్‌బీఐ నోట్ల ముద్రణా విభాగం గ్లోబల్ ఆసక్తి వ్యక్తీకరణను (EOI) జారీ చేసింది. ఆగస్టు 18 నాటికి బిడ్లు దాఖలు చేయాలని సూచించడం ఈ వాదనలకు బలం చేకూర్చింది. నకిలీ నోట్లను అరికట్టడం, కరెన్సీ నోట్ల మన్నికను పెంచడం ఈ పాలిమర్ నోట్ల ముఖ్య ఉద్దేశం. ఇవి తడిని తట్టుకోగలవు. చిరిగి పోవడం, నల్లగా మారడం వంటి సమస్యలు ఉండవు. ఆస్ట్రేలియా, కెనడా, యూకే, న్యూజిలాండ్ వంటి దేశాల్లో ఇప్పటికే పాలిమర్ నోట్లను విస్తృతంగా వినియోగిస్తున్నారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలున్నా.. ప్రైవేట్ బ్యాంక్, ఐటీ, ఆటో స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, కోటక్ మహీంద్రా షేర్లలో కొనుగోళ్ల మద్దతు కలిసొచ్చింది. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 950కి పైగా పాయింట్లు లాభపడగా.. నిఫ్టీ 24,300 ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 77,370.77 (క్రితం ముగింపు 77,186.87) పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లో కదలాడిన సూచీ.. ఇంట్రాడేలో 78,282.55 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 964.58 పాయింట్ల లాభంతో 78,151.45 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 261.55 పాయింట్ల లాభంతో 24,334.30 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 96.28గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, కోటక్ మహీంద్రా, టీసీఎస్, రిలయన్స్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. సన్‌ఫార్మా, ట్రెంట్, భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఇండిగో షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 85.96 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,996 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## కారు రీప్లేస్ చేయాలన్న ఉత్తర్వులు..



తలెత్తడం, పనితీరు నెమ్మదించడాన్ని గ్రహించాడు. దీంతో వినియోగదారుల ఫోరమ్‌ను ఆశ్రయించగా.. అనుకూలంగా తీర్పు వెలువరించింది. 45 రోజుల్లో కొత్త వాహనాన్ని ఇవ్వాలని, లేదా రూ.20.50 లక్షలు, ఆర్‌టీఓ, ఇన్సురెన్స్ ఖర్చులు కలిపి చెల్లించాలని కమిషన్ మారుతీ సుజుకీని ఆదేశించింది. వినియోగదారుడిని మానసిక క్షోభకు గురి చేసినందున లక్ష రూపాయలు, లిటిగేషన్ ఖర్చుల కింద మరో రూ.10వేలు కూడా చెల్లించాలని పేర్కొంది. అయితే, ఈ ఉత్తర్వును సవాలు చేయనున్నట్లు మారుతీ సుజుకీ తెలిపింది. ఇ-20 ఇంధనాన్ని వినియోగించుకోవడానికి ఆ కారు పూర్తి అనుకూలంగా ఉందని తెలిపింది. ఇ20 ఇంధనం కోసం అవసరమైన అన్ని సదుపాయాలు ఆ కారుకు ఉన్నాయన్న విషయం యజమాని మాన్యువల్‌లో కూడా వెల్లడించినట్లు పేర్కొంది. కల్తీ ఇంధనం నింపడం వల్లే తరచూ ఇబ్బందులు తలెత్తుతున్నాయనడానికి తమ వద్ద ఆధారాలు కూడా ఉన్నాయని పేర్కొంది. ఈ ఉత్తర్వులపై ఉన్నత న్యాయస్థానంలో సవాలు చేస్తామని మారుతీ సుజుకీ తెలిపింది.

ఇ-20 పెట్రోల్ వినియోగంపై ఓ వైపు అపోహలు, మరోవైపు ప్రభుత్వం స్పష్టత ఇస్తున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇ-20 పెట్రోల్ ఇంజిన్ కలిగిన గ్రాండ్ విటారా కారులో తరచూ సమస్యలు వస్తున్నాయంటూ అందిన ఫిర్యాదుపై మారుతీ సుజుకీకి ఎదురు దెబ్బ తగిలింది. కొత్త కారును ఇవ్వాలంటూ రాయ్‌పూర్ జిల్లా వినియోగదారుల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలను సవాలు చేసేందుకు మారుతీ సుజుకీ సిద్ధమైంది. 2023 జనవరిలో తయారైన గ్రాండ్ విటారా స్ట్రాంగ్ హైబ్రిడ్ జెటా+ మోడల్‌ను 2024 జూన్‌లో ఓ వినియోగదారుడు కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన ఐదు నెలల్లోనే సమస్యలు

## పేటీఎం మొదటి బోనస్ ఇష్యూ!

కమ్యూనికేషన్స్, 25 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా వాటాదార్లకు బోనస్ షేర్ల ఇష్యూను ప్రకటించింది. తొలిసారిగా ఒక ఆర్థిక సంవత్సరం (2025-26) మొత్తం నికర లాభాన్ని నమోదు చేయడం, మార్కెట్ వాటాను భారీగా పెంచుకున్న నేపథ్యంలో.. వ్యాపారంపై నమ్మకానికి సంకేతంగా కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసిక ఫలితాలతో పాటు బోనస్ షేర్ల ప్రతిపాదనను పరిశీలించడానికి ఈనెల 20న కంపెనీ బోర్డు సమావేశం కానుంది. ఈ సమావేశంలోనే బోనస్ షేర్ల నిష్పత్తిని, రికార్డు తేదీని బోర్డు నిర్ణయించనుంది. బోనస్ ఇష్యూ వల్ల కంపెనీపై ఎటువంటి ఆర్థిక భారం ఉండదు. ప్రస్తుతం పేటీఎం వద్ద ఉన్న రూ.13,315 కోట్ల భారీ నగదు నిల్వలను భవిష్యత్తు వృద్ధి కోసం కొనసాగించనుంది. ఇదే సమయంలో షేరు ధర తగ్గడం వల్ల చిన్న, కొత్త మదుపర్లకు అందుబాటు ధరలో లభించి, మార్కెట్‌లో లిక్విడిటీ పెరుగుతుంది. 2024-25లో రూ.663 కోట్ల నికర నష్టాల్లో ఉన్న పేటీఎం, 2025-26లో ఏకంగా రూ.552 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. ఎబిటా రూ.1506 కోట్ల నష్టం నుంచి రూ.502 కోట్ల లాభానికి చేరింది. గత 12 నెలల్లోనే రూ.2000 కోట్లకు పైగా టర్న్‌రౌండ్‌ను కంపెనీ సాధించింది. 2025-26లో కంపెనీ మొత్తం ఆదాయం 22% పెరిగి రూ.8,437 కోట్లకు చేరింది. 2024 ఫిబ్రవరిలో రికార్డు కనిష్ఠాలకు పడిపోయిన పేటీఎం షేరు, అనంతరం బలంగా పుంజుకుని 2026 జులైలో 52 వారాల గరిష్ఠమైన రూ.1407ను నమోదుచేసింది.

# 2031 నాటికి 5 కోట్ల ప్రయాణికులు లక్ష్యం

దేశంలోనే అత్యుత్తమ విమానయాన హబ్‌గా హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తీర్చిదిద్దేందుకు జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (జీహెచ్ఐఏఎల్) వ్యూహాలు సిద్ధం చేస్తోంది. అయిదేళ్లలో (2031 సెప్టెంబరు కల్లా) విమానాశ్రయ వార్షిక ప్రయాణికుల సామర్థ్యాన్ని 5 కోట్లకు పెంచాలన్నది సంస్థ లక్ష్యం. ఇందుకోసం ఎయిర్ పోర్ట్స్ ఎకనామిక్ రెగ్యులేటరీ అథారిటీ (ఏఈఆర్ఏ) తుది ఆమోదాలను అనుసరించి, విమానాశ్రయ విస్తరణ పనుల కోసం రూ.10,000 కోట్లకు పైగా మూలధన వ్యయం చేయనుంది. టెర్మినల్ వార్షిక ప్రయాణికుల సామర్థ్యాన్ని 3.4 కోట్ల నుంచి 3.7- 4 కోట్లకు పెంచడంతో పాటు, సరికొత్త రెండో టెర్మినల్, మరో రన్‌వే నిర్మాణం.. రెండు రన్‌వేలను అనుసంధానించే క్రాస్ ట్యాక్సీవేలను నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించామని సంస్థ ఉన్నతాధికారి ఒకరు చెప్పారు. దేశీయ విమానయాన సంస్థలు భారీగా కొత్త విమానాలకు ఆర్డర్లు ఇస్తున్నందున ప్రస్తుత 100 పార్కింగ్ స్టాండ్‌లను సంస్థ రెట్టింపు చేయనుంది. ఇందులో 10 పార్కింగ్ స్టాండ్‌ల పనులు సాగుతుండగా, ఉత్తర టెర్మినల్ విస్తరణలో మరో 10 స్టాండ్‌లు అందుబాటులోకి రానున్నాయి. తెలంగాణ రాష్ట్ర స్థూల విలువ జోడింపులో ఈ విమానాశ్రయ వాటా 5 శాతమని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రీసెర్చ్ తాజా నివేదిక వెల్లడించింది. ఈ విమానాశ్రయ కార్యకలాపాల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 4 లక్షల మందికి పైగా ఉపాధి పొందుతున్నారని.. విస్తరణ పూర్తయితే, 2038 నాటికి ఈ సంఖ్య 6 లక్షలకు పైగా ఉంటుందని అంచనా. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ.2 లక్షల కోట్ల అదనపు ఆర్థిక విలువ చేకూరుతుందని నివేదిక పేర్కొంది. శంషాబాద్ విమానాశ్రయానికి 27-30% మంది కనెక్టింగ్ ప్రయాణికులే వస్తున్నారు. ఇక్కడి నుంచి దుబాయ్, లండన్ వంటి అంతర్జాతీయ గమ్యాలకు వెళ్తున్నారు. ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అభివృద్ధి చేస్తున్న డొమెస్టిక్-టు-డొమెస్టిక్ (డీ2డీ), డొమెస్టిక్-టు-ఇంటర్నేషనల్ (డీ2ఐ) ప్రత్యేక మార్గాలు కొన్ని నెలల్లో అందుబాటులోకి రానున్నాయి. అప్పుడు కనెక్టింగ్ ప్రయాణికులు బయటకు రాకుండా, 5 అయిదు నిమిషాల్లోనే నేరుగా అంతర్జాతీయ ప్రాంగణాన్ని చేరుకోవచ్చు.



దిల్లీ-ఎన్‌సీఆర్ తరువాత దేశంలో అత్యధిక సంపన్నులు (హెచ్ఎన్ఐ) ఉన్న నగరంగా హైదరాబాద్ నిలవడంతో, ప్రైవేట్ జెట్ రాకపోకలు పెరిగాయి. దీనికోసం రెండేళ్ల క్రితమే అత్యాధునిక సదుపాయాలతో జనరల్ ఏవియేషన్ టెర్మినల్ నిర్మించగా.. రోజుకు సగటున 10-20 జెట్ ప్రయాణాలు సాగుతున్నాయి. ఈ విమానాశ్రయం నుంచి ఎగుమతి అయ్యే సరకులో దాదాపు 60% ఫార్మా ఉత్పత్తులే ఉంటున్నాయి. అందుకే శీతల రవాణా సదుపాయాన్ని 50,000 టన్నుల నుంచి లక్ష టన్నులకు విస్తరిస్తున్నారు. దేశీయ కార్గో కోసం మరో లక్ష టన్నుల సామర్థ్యంతో కొత్త టెర్మినల్ నిర్మించే ప్రయత్నాల్లో సంస్థ ఉంది.




## తొలిసారి జపాన్ ఓపెన్ సెమీస్‌కు పీవీ సింధు



తన సుదీర్ఘ కెరీర్‌లో తెలుగు తేజం పీవీ సింధు తొలిసారి జపాన్ ఓపెన్ సెమీస్‌కు చేరుకుంది. క్వార్టర్ ఫైనల్స్‌లో జపాన్ స్టార్ ప్లేయర్ నొజుమి ఒకుహరతో పీవీ సింధు తలపడాల్సి ఉంది. కానీ, ఒకుహర వైదొలగడంతో సింధుకు వాకోవర్ లభించింది. దీంతో ఆమె సెమీస్‌కు దూసుకెళ్లింది. రెండు ఒలింపిక్ పతకాలను సాధించిన పీవీ సింధు ఇప్పటి వరకు ఒక్కసారి కూడా జపాన్ ఓపెన్‌లో సెమీస్‌కు చేరుకోలేకపోయింది. ఇప్పుడు సెమీస్‌లో ఒలింపిక్ ఛాంపియన్ చైనాకు చెందిన చెన్ యుఫైతో తలపడనుంది. అలాగే 15 ఏళ్ల తర్వాత భారత మహిళా షట్లర్ జపాన్ ఓపెన్ 750 టోర్నీలో సెమీఫైనల్‌కు చేరుకోవడం గమనార్హం. చివరిసారిగా సైనా నెహ్వాల్ 2011లో సెమీస్‌కు చేరుకుంది. అయితే, అక్కడ ఆమెకు ఓటమి ఎదురైంది. జర్మనీకి చెందిన జులియనె చేతిలో సైనా ఓటమిపాలైంది. ఇప్పుడు సింధు ఫైనల్‌కు చేరుకుంటే తొలి భారత మహిళా షట్లర్‌గా ఘనత సాధించే అవకాశం ఉంటుంది.

# అందుకే ఫిఫా ఫైనల్స్‌కు హాజరుకాను: అర్జెంటీనా అధ్యక్షుడు





ఫిఫా ప్రపంచకప్ లో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా వరుసగా రెండోసారి ఫైనల్‌కు దూసుకెళ్లింది. స్పెయిన్, అర్జెంటీనాల మధ్య జరిగే మ్యాచ్ కోసం ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు. అయితే.. తాను ప్రపంచ కప్ ఫైనల్ పోటీలకు హాజరుకానని.. ఇంటి నుంచే చూస్తానని అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలీ పేర్కొన్నారు. ఓ సెంటిమెంట్ కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రపంచ కప్ మ్యాచ్‌లలో తమ జట్టు ఓడిపోకుండా ఉండడం కోసం.. దేశాధ్యక్షులు ఆయా మ్యాచ్‌లకు హాజరుకారని జేవియర్ మిలీ పేర్కొన్నారు. ఈ సెంటిమెంట్‌ను అక్కడి నేతలు 1990 తర్వాత నుంచి పాటిస్తున్నారు. అప్పుడు అర్జెంటీనా అధ్యక్షుడిగా ఉన్న కార్లోస్ మెనెమ్ .. తమ జట్టు ఆడే మ్యాచ్‌కు హాజరయ్యారు. ఆయన వచ్చిన కొద్ది క్షణాలకే అర్జెంటీనా అనూహ్యంగా ఓటమి చవిచూసింది. దీంతో అప్పటి నుంచి ఆ దేశాధినేతలు తమ జాతీయ జట్ల మ్యాచ్‌లకు హాజరుకావడం మానేశారు. అర్జెంటీనా విజయం సాధించిన గత ఏడు మ్యాచ్‌లను టీవీలోనే చూశానని జేవియర్ మిలీ తెలిపారు. అంతే కాకుండా మ్యాచ్ సమయంలో ఎంత వేడిగా అనిపించినా తాను ఓ బరువైన జాకెట్‌ను ధరిస్తానని తెలిపారు. గతంలో స్విట్జర్లాండ్‌తో అర్జెంటీనా మ్యాచ్ జరుగుతున్న సమయంలో తనకు ఉక్కపోతగా అనిపించి ఆ జాకెట్ తీసేశానని.. వెంటనే ప్రత్యర్థి జట్టు గోల్ చేసినట్లు తెలిపారు. దీంతో మ్యాచ్ జరిగే సమయంలో ఇంకెప్పుడూ దానిని తీయలేదన్నారు. తానే కాకుండా దేశ ప్రజలు కూడా జాతీయ జట్ల మ్యాచ్‌లు జరుగుతున్నప్పుడు పలు సెంటిమెంట్లు పాటిస్తారని అర్జెంటీనా అధ్యక్షుడు పేర్కొన్నారు. వీటిని తాము 'కాబాలాస్' (ప్రత్యేక ఆచారాలు) అని పిలుస్తామన్నారు. భారత స్టాక్ మార్కెట్లపైనా.. జాతీయ మీడియా నివేదికల ప్రకారం.. ఫిఫా ఫైనల్ సెంటిమెంట్ భారత స్టాక్‌మార్కెట్ల పైనా ఉంటోంది. 1990 నుంచి ఫిఫా ప్రపంచ కప్ జరిగే ఏడాది బీఎస్ఈ సెన్సెక్స్ లాభాలను నమోదు చేస్తోంది. 2002లో టోర్నమెంట్‌కు జపాన్, దక్షిణ కొరియా ఆతిథ్యం ఇచ్చినప్పుడు ఈ ప్రధాన సూచీ 3.5 శాతం పెరిగింది. 2006లో జర్మనీ ప్రపంచ కప్ సమయంలో సెన్సెక్స్ 46.7శాతం లాభపడింది. అయితే 1998లో ఒక్కసారి మాత్రమే నష్టపోయింది.

# రోహిత్ శర్మపై ఒత్తిడి లేదు



టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ వన్డేలకు రిటైర్మెంట్ పలుకుతాడా? ప్రస్తుతం నెట్టింట ఇదే చర్చ. ఇంగ్లాండ్‌తో సిరీస్ తర్వాత ఈ ఫార్మాట్ నుంచి వైదొలగాలని బీసీసీఐ (BCCI) అతడికి పరోక్షంగా అల్టిమేటం ఇచ్చినట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. వచ్చే ఏడాది జరిగే వన్డే ప్రపంచకప్‌లో ఆడాలనే లక్ష్యంతో ఉన్న రోహిత్.. కేవలం ఈ ఒక్క ఫార్మాట్‌లోనే కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియా బ్యాటింగ్ కోచ్ సితాన్షు కొటాక్ స్పందించారు. 'రిటైర్మెంట్' విషయంలో రోహిత్‌పై మేనేజ్‌మెంట్ ఎలాంటి ఒత్తిడి పెట్టట్లేదని స్పష్టం చేశారు. అసలేం జరిగిందంటే.. ఇంగ్లాండ్‌తో ఆదివారం జరిగే చివరి వన్డేనే రోహిత్‌కు ఆఖరిదంటూ వార్తలు వస్తున్నాయి. ''ఈ సిరీస్ తర్వాత వన్డేలకు అతడిని ఎంపిక చేసే అవకాశాల్లేవు. అయితే, భవిష్యత్తుపై అతడే నిర్ణయం తీసుకోవాలి. రిటైర్ కావాలని అతడికి ఎవరూ చెప్పరు'' అని బీసీసీఐ వర్గాలు చెప్పినట్లు కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలోనే బీసీసీఐ ప్రతినిధులతో రోహిత్ సమావేశమయ్యాడని.. బోర్డు నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేశాడని సమాచారం. ఈ పరిణామాలపై బ్యాటింగ్ కోచ్ సితాన్షు కొటాక్ స్పందించారు. ''రోహిత్ శర్మ లాంటి సీనియర్ ఆటగాడిపై ఇలాంటి ఒత్తిడి ఉంటుందని నేను అనుకోను. అతడు కూడా ఒత్తిడి ఉందని ఫీలయ్యే ఆటగాడు కాదు. నిజమే.. ఇంగ్లాండ్‌తో సిరీస్‌లో తొలి రెండు వన్డేల్లో అతడు పరుగులేం చేయలేదు. అంతమాత్రాన.. అతడి కెరీర్ విషయంలో పెద్ద తేడా ఏం ఉండదు. రోహిత్ ఇబ్బంది పడుతున్నాడని నేను చెప్పను. బహుశా షాట్ల ఎంపిక పనిచేయకపోవచ్చు. లార్డ్స్‌లో జరిగే మూడో వన్డేల్లో తప్పకుండా అతడి నుంచి భిన్నమైన ఇన్నింగ్స్‌ను మనం చూస్తాం'' అని కోచ్ వివరించారు.

## ఫైనల్ మ్యాచ్‌కు డొనాల్డ్ ట్రంప్

ఫుట్‌బాల్ ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ కోసం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది అభిమానులు ఎంతగానో వేచి చూస్తున్నారు. స్పెయిన్, అర్జెంటీనా



మధ్య న్యూజెర్సీలోని యార్క్ స్టేడియంలో ఈ ఆదివారం (జులై 19న) జరిగే తుది పోరును వీక్షించేందుకు సిద్ధమవుతున్నారు. అయితే, ఈ మ్యాచ్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హాజరుకానుండటం విశేషం. ఈ విషయాన్ని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ ధ్రువీకరించారు. అధ్యక్షుడు ట్రంప్‌తో కలిసి విజేతలకు ప్రపంచకప్‌ను అందజేసే అవకాశం ఉందని ఫిఫా అధ్యక్షుడు గియానీ ఇన్‌ఫాంటినో ఇటీవల వెల్లడించారు.

ఇదిలా ఉంటే, ఇంతకుముందు 1978, 1986, 2022లో ప్రపంచకప్ గెలిచిన అర్జెంటీనా.. మరోసారి కప్పుపై కన్నేసింది. హోరాహోరీగా సాగిన సెమీఫైనల్‌లో ఇంగ్లాండ్‌పై దూకుడుగా ఆడి విజయం సాధించింది. కప్‌ను కైవసం చేసుకునేందుకు అడుగు దూరంలో నిలిచింది. 1930, 1990, 2014లోనూ అర్జెంటీనా రన్నరప్‌గా నిలిచింది. ఇక 1996లో కప్పు గెలిచిన ఇంగ్లాండ్.. ఆ తర్వాత ఎప్పుడూ ఫైనల్‌కు చేరలేదు. ఈసారి సెమీ ఫైనల్‌కు వచ్చినప్పటికీ చివరకు అర్జెంటీనా జట్టు దూకుడును తట్టుకోలేక ఓడిపోయింది. మరోవైపు, సమష్టి కృషితో స్పెయిన్ ఫైనల్‌కు చేరుకుంది. సెమీస్‌లో బలమైన ప్రత్యర్థి ఫ్రాన్స్‌ని ఓడించి అర్జెంటీనాతో టైటిల్ పోరుకు సిద్ధమైంది.

## అర్జెంటీనాకు కొత్త టెన్షన్.. ఫైనల్ మ్యాచ్‌కు రిఫరీగా విన్సిచ్

వరుసగా రెండోసారి ఫిఫా ప్రపంచ కప్‌ను సొంతం చేసుకోవాలనే లక్ష్యంతో ఉన్న అర్జెంటీనాను ఇప్పుడొక విషయం కలవరపెడుతోంది. అదేమీ ప్రత్యర్థి స్పెయిన్ జట్టుతో కాదు సుమా.. మ్యాచ్‌కు రిఫరీగా వ్యవహించనున్న స్లోవ్కో విన్సిచ్‌తోనే అసలైన తంటా వచ్చి పడింది. ఎందుకంటే గతంలో ఆయన రిఫరీగా ఉన్న మ్యాచ్‌లో అర్జెంటీనా ఓటమిని చవిచూసింది. ఇప్పటి వరకు ఈ ప్రపంచ కప్‌లో మ్యాచ్ నిర్వాహకులు, రిఫరీలు అర్జెంటీనాకు అనుకూలంగా ఉన్నారనే వాదన నేపథ్యంలో ఫిఫా ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ప్రపంచ కప్ ఫైనల్ కోసం ఫిఫా నియమించిన 47 ఏళ్ల స్లోవ్కో విన్సిచ్ స్లోవేకియాకు చెందిన రిఫరీ. 2010 నుంచి ఈ బాధ్యతలను నిర్వర్తిస్తు విన్సిచ్ మరోసారి ఫైనల్‌కు వస్తుండటంతో మెస్సి (Messi) నాయకత్వంలోని అర్జెంటీనా శిబిరంలో గుబులు రేగుతోంది. ఫైనల్ మ్యాచ్‌కు తనను రిఫరీగా ఫిఫా ప్రకటించడంతో విన్సిచ్ భావోద్వేగానికి గురయ్యారు. సహచరులు కంగ్రాట్స్ చెబుతుండగా కన్నీటిపర్యంతమయ్యారు. ఆ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ ప్రపంచ కప్‌లో ఇప్పటి వరకు మూడు మ్యాచులకు రిఫరీగా వ్యవహించారు. ఓ మ్యాచ్‌లో ఈక్వెడార్ ఆటగాడు పీరో హిన్‌కేపీకి రెడ్ కార్డు జారీ చేశారు. ఈ నేపథ్యంలో మైదానంలో దూకుడుగా ఉండే అర్జెంటీనా ఆటగాళ్లు రిఫరీతో జాగ్రత్తగా ఉండాలనేది నిపుణుల సూచన. ఏమాత్రం హద్దు దాటినా విన్సిచ్ ఉపేక్షించరని పేరుంది.



న్నారు. 2022 ఖతార్ వేదికగా జరిగిన ప్రపంచ కప్‌ను అర్జెంటీనా గెలుచుకున్న సంగతి తెలిసిందే. అయితే, లీగ్ స్టేజ్‌లో అర్జెంటీనాకు సౌదీ అరేబియా చేతిలో ఓటమి తప్పలేదు. ఈ మ్యాచ్‌కు విన్సిచ్ రిఫరీగా బాధ్యతలు నిర్వహించారు. తొలుత అర్జెంటీనాకు పెనాల్టీ ఇవ్వడంతో పాటు సౌదీ అరేబియా ఆటగాళ్లకు ఆరు యెల్లో కార్డులు చూపించారు. దీంతో ఈయన కూడా అర్జెంటీనాకు అనుకూలమేనని వార్తలు వచ్చాయి. కానీ, రెండో సగంలో పరిస్థితి మారిపోయింది. వరల్డ్ కప్‌లో సౌదీ అరేబియా 2-1 తేడాతో అర్జెంటీనాను ఓడించింది. ప్రస్తుతం మరోవైపు స్పెయిన్ ఆడిన చాలా మ్యాచులకు ఆయన రిఫరీగా వ్యవహించిన అనుభవం ఉంది. ఇది కూడా అర్జెంటీనా శిబిరాన్ని కలవరానికి గురి చేసే అంశమే. మరి ఫైనల్ మ్యాచ్‌ను విన్సిచ్ ఎలా నిర్వహిస్తారో చూడాలి మరి.

ఫిఫా ప్రపంచ కప్ విజేతలకు తొలిసారి రింగ్‌లను బహూకరించేందుకు నిర్వాహకులు ఏర్పాటు చేశారు. మొత్తం 2026 రింగ్‌లను సిద్ధం చేయగా.. అందులో ఆటగాళ్లకు 30 ఇస్తారు. మిగిలిన రింగ్‌లను అభిమానులకు అందించనున్నారు.

వుదయం

www.voodayam.com

# వుదయం సినిమా

MOVIE TIME!

## 'వెంకట్రామయ్య గారి తాలూకా' మూవీ రివ్యూ

**వుదయం సినిమా :** జానపద గాయనీ కోమలి నిర్మాతగా పరిచయమవుతూ నిర్మించిన తొలి చిత్రం 'వెంకట్రామయ్య గారి తాలూకా'. దినేష్ కుమార్ హీరోగా, ప్రముఖ నటుడు ఈటీవీ ప్రభాకర్ కుమార్తె దివిజ ప్రభాకర్ హీరోయిన్‌గా తెలుగు తెరకు పరిచయమవుతున్న ఈ చిత్రానికి సతీష్ ఆవాల దర్శకత్వం వహించారు. బాటమ్ లైన్: మనసును తాకే మధ్యతరగతి కుటుంబ కథ... తల్లిదండ్రుల త్యాగాలకు అద్దం పట్టిన భావోద్వేగ చిత్రం. రేటింగ్: 3.5/5.



# అల్లు అర్జున్ క్యాంప్ నుంచి మరో నిర్మాత శరత్‌చంద్ర నాయుడు



**వుదయం సినిమా:** దశాబ్దానికి పైగా కాలంగా శరత్ చంద్ర నాయుడు తెలుగు సినీ పరిశ్రమలోని అతిపెద్ద చిత్రాల మార్కెటింగ్, డిజిటల్ ప్రచార కార్యక్రమాల వెనుక కీలక పాత్ర పోషిస్తున్నారు. ఎన్నో విజయవంతమైన ప్రచార కార్యక్రమాలకు తోడ్పడిన అనంతరం, ఇప్పుడు నిర్మాతగా సినీ నిర్మాణ రంగంలో విజయవంతంగా అడుగుపెట్టారు. ఆయన తొలి నిర్మాణమైన 'గుర్తుకొస్తున్నాయి' వెబ్‌సిరీస్ ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ ప్రారంభమైంది. ఈ వెబ్‌సిరీస్‌కు ప్రేక్షకుల నుంచి అనూహ్యమైన స్పందన వస్తోంది. నిర్మాతగా ఆయన ప్రయాణానికి మంచి శుభారంభాన్ని అందించింది. ఈ సిరీస్‌ను నిర్మించడం మాత్రమే కాకుండా, దర్శకుడు వినోద్ మరియు రచయితల బృందంతో కలిసి సిరీస్‌లోని పలు భాగాలకు రచనలో కూడా శరత్ చంద్ర నాయుడు కీలక సృజనాత్మక సహకారం అందించారు. ప్రేక్షకుల భావోద్వేగాలపై, కథనంపై ఆయనకు ఉన్న అవగాహన తెరపై ప్రతిబింబిస్తూ, ఈ ప్రాజెక్ట్‌లో ఆయన పాత్రకు మరో కోణాన్ని జోడించింది.

**ఈ వెబ్ సిరీస్ ఎలా ప్రారంభమైంది?**

ఈ ప్రయాణం నా ఇన్‌స్టాగ్రామ్ పోడ్‌కాస్ట్ పేజ్ 'రేలంగి మావయ్య'తో ప్రారంభమైంది. అందులో నేను 90వ దశకానికి చెందిన జ్ఞాపకాలను నా స్వరంలో పంచుకుంటుంటాను. కాలక్రమేణా ఆ పేజ్‌కు ప్రేక్షకుల నుంచి అపారమైన ఆదరణ లభించింది.

**గుర్తుకొస్తున్నాయి సిరీస్‌తో నిర్మాతగా మారటానికి కారణం ఏమిటి?**

ఆ కంటెంట్‌ను చూసిన తర్వాత ఈటీవీ విన్‌కు చెందిన సాయి గారు, నితిన్ గారు ఆ భావోద్వేగాలను వెబ్ సిరీస్‌గా మలిచే అవకాశం ఉందని భావించారు.

**గుర్తుకొస్తున్నాయికు వస్తున్న స్పందన ఎలా ఉంది?**

ఈ మైలురాయిని మరింత ప్రత్యేకంగా నిలిపింది అల్లు అర్జున్ నుంచి లభించిన ప్రోత్సాహం.

# NBK111 రిలీజ్ డేట్ ఫిక్స్?



**వుదయం సినిమా:** నటసింహం నందమూరి బాలకృష్ణ మరియు మాస్ కమర్షియల్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ NBK111. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'వీరసింహారెడ్డి' బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరోసారి ఈ సక్సెస్‌ఫుల్ కాంబో రిపీట్ అవుతుండటంతో అటు నందమూరి అభిమానుల్లో, ఇటు ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ విడుదల తేదీకి సంబంధించి ఒక ఆసక్తికరమైన సమాచారం ఫిలిం నగర్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది.నందమూరి బాలకృష్ణ సినిమాలు సంక్రాంతి పండుగ సీజన్‌ను టార్గెట్ చేసుకుని వస్తుంటాయి. కానీ ఈసారి సరికొత్త వ్యూహంతో బాక్సాఫీస్ బరిలోకి దిగబోతున్నట్లు తెలుస్తోంది. చిత్ర బృందం NBK111 చిత్రాన్ని ఈ ఏడాది డిసెంబర్ 24న క్రిస్మస్ కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. డిసెంబర్ చివరి వారంలో వరుస సెలవులు ఉండటం ఈ సినిమా వసూళ్లకు పెద్ద ప్లస్ పాయింట్ కానుంది. గోపీచంద్ మలినేని మార్క్ పవర్‌ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్, బాలయ్య ఊరమాస్ మేనరిజమ్స్ ఈ సినిమాలో హైలైట్‌గా నిలవనున్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రీ-లుక్ పోస్టర్స్ సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేశాయి. ప్రస్తుతం ఉన్న షెడ్యూల్స్ ప్రకారం అక్టోబర్ కల్లా షూటింగ్ మొత్తం పూర్తి చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# వృషకర్మ నాన్ థియేటర్ డీల్ ఇదేనా?



**వుదయం సినిమా:** అఖిల్ లెనిన్ విజయోత్సవ సంబరాల్లో వుంటే, సరిగా ఆ సినిమా గుంటూరు సక్సెస్ మీట్ రోజు న ట్విట్టర్‌లో ఒకటే హడావుడి. నాగ్ చైతన్య వృషకర్మ సినిమాకు రికార్డ్ బ్రేక్ అన్నట్లుగా 50 కోట్ల మేరకు సోషల్ మీడియాలో తెగ పోస్ట్ లు పడిపోయాయి. కానీ అది ఆఫ్ ట్రూత్ అనుకోవాల్సిందే. ఎందుకంటే డీల్ వేరు.టోటల్ నాన్ థియేటర్ (అడియో కాకుండా) జీ సంస్థకు 35 కోట్ల బేస్ ప్రయిస్ కు ఇచ్చారని తెలుస్తోంది. సినిమా వంద కోట్ల గ్రాస్ చేస్తే మరో అయిదు కోట్లు, 150 కోట్ల గ్రాస్ చేస్తే ఇంకో అయిదు కోట్లు, 200 గ్రాస్ చేస్తే ఇంకా అయిదు కోట్లు ఇస్తారు. అంటే 50 కోట్లు నాన్ థియేటర్ రావాలి అంటే సినిమా 200 కోట్లు చేయాల్సి వుంటుంది.టోటల్ నాన్ థియేటర్ (అడియో కాకుండా) జీ సంస్థకు 35 కోట్ల బేస్ ప్రయిస్ కు ఇచ్చారని తెలుస్తోంది. సినిమా వంద కోట్ల గ్రాస్ చేస్తే మరో అయిదు కోట్లు, 150 కోట్ల గ్రాస్ చేస్తే ఇంకో అయిదు కోట్లు, 200 గ్రాస్ చేస్తే ఇంకా అయిదు కోట్లు ఇస్తారు. అంటే 50 కోట్లు నాన్ థియేటర్ రావాలి అంటే సినిమా 200 కోట్లు చేయాల్సి వుంటుంది.సరే, ఈ విషయం అలా వుంచితే పోనీ 50 కోట్లు నాన్ థియేటర్ వస్తుంది అనుకున్నా, సినిమాకు 120 కోట్లు దాటి ఖర్చవుతోంది అని సమాచారం. దానికి వడ్డీలు, విడుదల ఖర్చులు అదనం. అంటే థియేటర్ మీద ఎంత రాబట్టాలి? దగ్గర దగ్గర 80 కోట్ల షేర్ సాధించాలి. వృష కర్మ సినిమా బ్లాక్ బస్టర్ అది పెద్ద టఫ్ టాస్క్ కాదు.

# కరుణామయ చిత్రం ప్రారంభం



**వుదయం సినిమా:** చైతన్య శక్తి, స్వాతి శ్రీ జంటగా బాబీ పిక్చర్స్ మీద ప్రొడక్షన్ నెంబర్. 1గా సంకాబత్తుల నాగేశ్వర రావు నిర్మించనున్న చిత్రం 'కరుణామయ'.. ప్రముఖ దర్శకులు వి.వి. వినాయక్, వి.ఎన్ ఆదిత్యల చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం బాబీ పిక్చర్స్ మీద ప్రొడక్షన్ నెంబర్. 1గా సంకాబత్తుల నాగేశ్వరరావు గారు నిర్మించనున్న చిత్రం 'కరుణామయ'. చైతన్య శక్తి, స్వాతి శ్రీ జంటగా రాబోతోన్న ఈ సినిమాకి హర్షవర్దన్ పారెళ్ళ దర్శకత్వం వహించనున్నారు. ఆరాధ్య హైందవి సమర్పణలో ఫ్యామిలీ ఎమోషన్స్‌తో తెరకెక్కనున్న ఈ మూవీని ఈ ఏడాది డిసెంబర్ 23న విడుదల చేయనున్నారు. ఈ మేరకు నిర్వహించిన పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకులు వి. వి. వినాయక్ వీ.ఎన్ ఆదిత్య ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వారి చేతుల మీదుగా ఈ మూవీని లాంఛనంగా ప్రారంభమైంది. నిర్మాతసంకాబత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ .. "క్రిస్మస్ సందర్భంగా మా సినిమాని ఈ ఏడాది డిసెంబర్ 23న రిలీజ్ చేయాలని అనుకుంటున్నాం. మాకు సహకరిస్తున్న ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మా కోసం వచ్చిన వి వి వినాయక్ గారికి, V N ఆదిత్య గారికి ధన్యవాదాలు' అని అన్నారు.దర్శకుడు హర్షవర్దన్ పారెళ్ళ మాట్లాడుతూ .. "కుటుంబ కథా చిత్రంగా మా 'కరుణామయ' తెరకెక్కబోతోంది. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన మా నిర్మాత నాగేశ్వరరావుకి థాంక్స్. తండ్రీ కొడుకు నేపథ్యంలో మంచి ఎమోషన్స్‌తో కూడిన కథ గా సినిమా ఉంటుంది.

# "కళ్యాణం కమనీయం జీవితం" టీజర్ లాంచ్

**వుదయం సినిమా:** వివిఫై మీడియా ఫిల్మ్ ఫ్యాక్టరీ పతాకంపై, ఖాన్ దురాని, సాహితి ఆవంచ హీరో హీరోయిన్స్ గా రవి లోకిరెడ్డి డైరెక్షన్ లో పైలా ప్రసాద్ రావు కిషోర్ గుండాల సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "కళ్యాణం కమనీయం జీవితం". అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుంటున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని రాజవంశీ రిలీజ్ చేస్తున్నారు. తాజాగా ఈ చిత్ర టీజర్ లాంఛ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దర్శకులు వీఎన్ ఆదిత్య, రాంప్రసాద్, నిర్మాత మల్లిడి సత్యన్నారాయణ రెడ్డి అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగాహీరోయిన్ సాహితి అవంచ మాట్లాడుతూ – "కళ్యాణం కమనీయం జీవితం" ఒక బ్యూటిఫుల్ ఫిలిం. అంతా ఫ్రెష్ టీమ్ ఈ మూవీకి వర్క్ చేశారు. ఆర్టిస్టులు కూడా చాలా మంది న్యూ యంగ్ టాలెంట్ నటించారు. మా సినిమా ప్లెజెంట్ గా ఉంటూనే చివరలో ఒక మంచి ట్విస్ట్ తో ఆకట్టుకుంటుంది. మా కొత్త టీమ్ చేసిన ఈ సినిమాను మీరు సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాం. అన్నారు.హీరో ఖాన్ దురాని మాట్లాడుతూ – మా ప్రొడ్యూసర్స్ గతంలో కొన్ని మంచి మూవీస్ చేశారు. నేను హీరోగా కొత్తవాడినైనా ఈ చిత్రంలో అవకాశం కల్పించారు. మా మూవీ టీజర్, సాంగ్స్ చూశారు కదా. మీ అందరికీ నచ్చాయని నమ్ముతున్నాం. సినిమాలో మొత్తం నాలుగు సాంగ్స్ ఉంటాయి. శ్రీ మురళి మా మూవీకి మంచి మ్యూజిక్ ఇచ్చారు.

# 'ఫీల్ మై లవ్' ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల

**వుదయం సినిమా:** శ్రీ లక్ష్మీ జ్యోతి క్రియేషన్స్ బ్యానర్ మీద ఏ.ఎన్. బాలాజీ నిర్మిస్తున్న ఫీల్ గుడ్ రొమాంటిక్ ఎమోషనల్ ఎంటర్టైనర్ చిత్రం 'ఫీల్ మై లవ్' . ఈ సినిమాలో ఆదిత్య భాస్కర్, ఐరా, అమ్ము అభిరామి,మధుసుదన్ రావు, రాజయ్యప్ప, నోబెల్ జేమ్స్, ప్రియాంక ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ మూవీకి హరి ప్రకాష్ ఎం రచన, దర్శకత్వం వహించారు. రొమాన్స్, కామెడీ, ఎమోషన్స్, యూత్‌కి నచ్చే కంటెంట్‌తో ఈ మూవీ రాబోతోంది. ఇప్పటికే రిలీజ్ చేసిన టైటిల్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంది..ఇక తాజాగా ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి రిలీజ్ చేశారు. సోషల్ మీడియా వేదికగా విజయ్ సేతుపతి 'ఫీల్ మై లవ్' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేస్తూ చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్ తెలిపారు.

అందమైన ప్రేమ కథతో అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పించే కథనంతో ఈ చిత్రం రాబోతోంది. చెన్నై, పుదుచ్చేరిలోని అద్భుతమైన లొకేషన్లలో సినిమాని చిత్రీకరించారు. మూనార్, కొడైకెనాల్‌లో 90 శాతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ప్రస్తుతం చివరి దశ పనులను పూర్తి చేసుకుంటోంది.



# 'హుషార్ పిట్టలు' నుంచి 'టోంగా.. టోంగా' పాట!




**వుదయం సినిమా:** అన్షు, వాసవి గణేషన్ జంటగా రూపొందుతోన్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రం 'హుషారు పిట్టలు'. పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి భిక్షు దర్శకుడు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు ఏషియన్ సురేష్ ఫిలింస్ సంస్థలు విడుదల చేస్తున్నాయి. ఆగస్టు 15న ఈ చిత్రాన్ని థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన ఈ చిత్రం టీజర్‌కు అనూహ్యమైన స్పందన వచ్చింది. కాగా తాజా ఈ చిత్రం నుంచి టోంగా టోంగా అనే ఓ హుషారు గీతాన్ని బుధవారం విడుదల చేశారు. చరణ్ అర్జున్ మట్లాడుతూ "తొలిసారిగా నేను మ్యూజిక్ అందించిన చిత్రంలో ఓ సాంగ్‌కు ఈవెంట్ పెట్టడం సంతోషంగా ఉంది.

Printed, Published & Owned by Sirikonda Maria, Printed at Sri Rama Avadutha Offset, 9-2-57, Mayuri Centre, Khammam - 507001 and Published from H. No. 10-6-77, Mamillagudem, Khammam - 507001, Telangana.
Editor : Sirikonda Maria, RNI No. APTEL/2013/53008. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676.